అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 3-10-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 272 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

స్వర్ణదేవాలయంలో రాహుల్

వాలంటీర్లతో కలిసి పాత్రలు శుభ్రంచేసిన నేత



అమృతసర్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని సందర్శించారు. ప్రార్థనల అనంతరం 'కరసేవ'లో పాల్గొన్నారు. పార్టీ సభ్యులు, గురుద్వారా వాలంటీర్లతో కలిసి పాత్రలు శుభ్రం చేశారు. 'ఇది రాహుల్ వ్యక్తిగత, ఆధ్యాత్మిక పర్యటన. ఆయన ...13లో



రెండో పీఆర్సీ కమిటీ నియామకం

- చైర్మెన్‌గా ఎన్ శివశంకర్
- సభ్యునిగా బి రామయ్య
- 6 నెలల్లో నివేదిక
- ఐఆర్ 5 శాతమే..
- ఎన్నికల వేళ ప్రభుత్వ నిర్ణయం
- ఉత్తర్వులు విడుదల
- ఉద్యోగుల్లో ఆనందం... ఆశాభంగం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ప్రభుత్వం తీపికబురు అందించింది. రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) కమిటీని ఏర్పాటు చేసింది. పీఆర్సీ కమిటీ చైర్మెన్‌గా ఐఏఎస్ మాజీ అధికారి ఎన్ శివశంకర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. సభ్యునిగా ఐఏఎస్ మాజీ అధికారి బి రామయ్య ఉన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు ఉద్యోగులకు పేస్కేల్ చెల్లింపు కోసం పే రివిజన్ కమిటీ (పీఆర్సీ)ని నియమించాలని నిర్ణయించారని తెలిపారు. ఆర్నెల్లలోనే పీఆర్సీ నివేదిక సమర్పించాలని ద్విసభ్య కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. పీఆర్సీ బాధ్యతలను నిర్వహించేందుకు నిధులు, సిబ్బందిని సమకూర్చాలని ఆర్థిక శాఖను కోరింది. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఐదు శాతం మధ్యంతర భృతి (ఐఆర్)ని ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రస్తుతం చెల్లిస్తున్న జీతాలు, వివిధ రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న జీతాలతో పోల్చి చూడాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆదాయం పెరుగుదల, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, ప్రస్తుతం అమలవుతున్న పథకాలు, వాటికయ్యే ఖర్చు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను పరిశీలించాలని కోరారు. అయితే పీఆర్సీ కమిటీని నియమించినందుకు ఉద్యోగులు సంతోషంగా ఉన్నారు. అదే సందర్భంలో ఐదు శాతమే ఐఆర్ ప్రకటించడం పట్ల తీవ్ర నిరాశతో ఉన్నారు. కొత్త వేతనాలు 2023, జులై ఒకటి నుంచి అమల్లోకి రావాలి. అయితే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఈనెల రెండో వారంలో వచ్చే అవకాశమున్నది. ఈ నేపథ్యంలో ...2లో

మోడీజీ మీది ఏ వారసత్వం?

మాది గాంధీ వారసత్వం.. మీది గాడ్సే వారసత్వం



- పనికిమాలిన పంచాయితీలతో లబ్ధికి యత్నం
- కోమటిరెడ్డీ.. దమ్ముంటే రా.. తేల్చుకుందాం..
- కాంగ్రెసోళ్లకు ఓటేస్తే ఆగమే..: నల్లగొండ, సూర్యాపేట సభల్లో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

"తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ పచ్చి అబద్ధాలు మాట్లాడి వెళ్లారు.. మాది పక్కా రాజకీయ వారసత్వమే.. మా మీద మాట్లాడే మోడీది ఏ వారసత్వం..? మాది జాతిపిత మహాత్మాగాంధీ వారసత్వం. మీది గాంధీని చంపిన గాడ్సే వారసత్వం. దిక్కుమాలిన పార్టీ మీది. మా మీద మాట్లాడే ముందు ఒకటికి రెండు సార్లు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడితే కాంగ్రెసోళ్లకైనా, బీజేపోళ్లకైనా మంచిది. చేతనైతే ఏం చేస్తారో చెప్పండి.. ఏం చేశారో చెప్పండి" అని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు.

నవతెలంగాణ-మిర్యాలగూడ/ సూర్యాపేట

బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదేండ్ల కాలంలో రెండుమార్లు రుణమాఫీ చేసింది నిజం కాదా.. మేమంటే ఎందుకో మోడీకి గిట్టదు మరి" అని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. సోమవారం నల్లగొండ, సూర్యాపేట జిల్లా కేంద్రాల్లో ఐటీ హబ్, పలు అభివృద్ధి కార్యక్రమాలను విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్యయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. దళితబంధు చెక్కులను, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభల్లో కేటీఆర్ ప్రసంగించారు. పనికిమాలిన పంచాయితీలు పెట్టి రాజకీయంగా లబ్ధిపొందాలని బీజేపీ చూస్తోందని, తెలంగాణలో అమలవుతున్న ...13లో

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చేందుకే

ప్రధాని పర్యటనపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్య

- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే
- తెలంగాణకు భరోసా ఇవ్వని ప్రధాని
- ఆయన పర్యటన ఖర్చుతో పాలమూరు జిల్లానే అభివృద్ధి చేయొచ్చు
- కేసీఆర్ కుటుంబం అవినీతిపై మౌనమెందుకు అంటూ విమర్శలు

ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనతో ప్రజలకు నిరాశే మిగిలిందని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చేందుకే మోడీ రాష్ట్ర పర్యటనకు వచ్చారని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని చెప్పారు. మోడీ దేశానికి ప్రధాన మంత్రా? గుజరాత్‌కా? అని ప్రశ్నించారు. విభజన సందర్భంగా రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీలపై ప్రధాని మోడీ భరోసా ఇవ్వలేదని విమర్శించారు.



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలనే ప్రధాని నెరవేర్చలేదని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నాయకులతో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించకుండా, ఏదో కొత్తగా ఇస్తున్నట్టు పసుపు బోర్డును ప్రకటించారని విమర్శించారు. యూపీఏ హయాంలో తీసుకున్న నిర్ణయాలను సైతం ప్రధాని అమలు చేయలేదని చెప్పారు. గత ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను ఆపడం ఎంతవరకు సబాబు అని నిలదీశారు. మోడీ చేసిన మోసానికి డీకే అరుణ, జి. కిషన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ పర్యటన ఖర్చుతో పాల మూరు జిల్లాను అభివృద్ధి చేయొచ్చున్నారు. మోడీ సభకు పరోక్షంగా సహకరించిన కేసీఆర్ కూడా దోషినే అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ...13లో

వైద్య రంగంలో ఇద్దరికి నోబెల్

కోవిడ్ టీకాల అభివృద్ధికి కృషి చేసినందుకు...

స్టాక్‌హోమ్ : వైద్య శాస్త్రంలో విశేష కృషి చేసిన ఇద్దరు శాస్త్రవేత్తలను నోబెల్ బహుమతి వరించింది. మానవ ఆరోగ్యానికి పెను ముప్పుగా పరిణమించిన కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొనేందుకు ఎంఆర్ఎన్ఏ టీకాలను అభివృద్ధి చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాక్సిన్ల తయారీకి దోహదపడిన పరిశోధనల్లో కీలక భాగస్వాములైన కాటలిన్ కరికో, డ్రూ వెయిస్‌మన్‌లకు ఈ సంవత్సరపు నోబెల్ పురస్కారం లభించింది. హంగరీకి చెందిన కరికో సాగన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా, పెన్సిల్వేనియా యూనివర్సిటీలో అనుబంధ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆమె 2022 వరకూ బయాన్‌టెక్ ఆర్ఎన్ఏ ఫార్మస్యూటికల్స్‌లో సీనియర్ ఉపాధ్యక్షురాలిగా కూడా పనిచేశారు. ఇక అమెరికాకు చెందిన వెయిస్‌మన్ పెన్సిల్వేనియా యూనివర్సిటీకి చెందిన పెరల్‌మాన్ వైద్య పాఠశాలలో టీకాల పరిశోధనా విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.



స్వీడన్‌లోని స్టాక్‌హోమ్‌లో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్ వైద్య విశ్వవిద్యాలయంలో నోబెల్ కమిటీ సోమవారం ఈ అవార్డులను ప్రకటించింది. విజేతలకు రూ. 8.3 కోట్ల నగదు పురస్కారం లభిస్తుంది. శాస్త్రవేత్తలు ఇద్దరూ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో పరిశోధనలు నిర్వహించారు. విజేతలకు ఈ నెల ...13లో



ప్రభుత్వ బ్యాంకుల్లో పనిభారం

- అరకొరగా నియామకాలు... శాఖల తగ్గింపు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పనిభారం పెరిగిపోతోంది. బ్యాంకుల్లో నియామకాలు అరకొరగా ఉంటున్నాయి. అదే సమయంలో బ్యాంక్ శాఖల సంఖ్య ...13లో

గాంధీజీ సేవలు అమూల్యం

నివాళులర్పించిన సీఎం కేసీఆర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశ స్వాతంత్ర్యానికి, తద్వారా జాతి నిర్మాణానికి మహాత్మాగాంధీ అందించిన సేవలు అమూల్యమైనవని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు అన్నారు. 'సత్యమేవ జయతే' అనే విశ్వాస ప్రేరణతో, దేశ ప్రజలకు ఆయన అందించిన ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యాచరణ, విజయాల స్ఫూర్తి, తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ, అనంతరం స్వరాష్ట్ర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉన్నాయని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా ఆయన గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ సేవల్ని స్మరించుకున్నారు. వ్యవసాయం, సాగునీటి రంగాల అభివృద్ధి, కులవృత్తుల బలోపేతంతో గ్రామీణ ఆర్థికాభివృద్ధితో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి తెలంగాణ పల్లెలు ప్రతి రూపాలుగా నిలిచాయని చెప్పారు. గాంధీజీ సిద్ధాంతాలు, కార్యాచరణను జీవన విధానంలో భాగం చేసుకుని స్వీయ నియంత్రణ, అనుసరణలతో ముందుకు సాగడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు

32 స్థానాల్లో పోటీ : జనసేన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 32 స్థానాల్లో పోటీ చేయనున్నట్టు జనసేన పార్టీ ప్రకటించింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. కూకట్‌పల్లి, ఎల్బీనగర్, నాగర్‌కర్నూల్, వైరా, ఖమ్మం, మునుగోడు, కుత్బుల్లాపూర్, శేరిలింగం పల్లి, పటాన్‌చెరు, సనత్‌నగర్, కొత్తగూడెం, ఉప్పల్, అశ్వారావుపేట, పాలకుర్తి, నర్సంపేట, స్టేషన్‌ఘన్‌పూర్, హుస్నాబాద్, రామగుండం, జగిత్యాల, నకిరేకల్, హుజూర్‌నగర్, మంథని, కోదాడ, సత్తుపల్లి, వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్, మల్కాజిగిరి, ఖానాపూర్, మేడ్చల్, పాలేరు, ...2లో

నా పక్కన నిలబడు... అందరూ చూస్తారు

- మహిళా జర్నలిస్టు పట్ల తమిళనాడు బీజేపీ నేత అనుచిత ప్రవర్తన.. పాత్రికేయుల ఆగ్రహం

కోయంబత్తూరు : బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై అనుచిత ప్రవర్తన వివాదానికి దారితీసింది. విలేకరుల సమావేశంలో ఓ ప్రశ్న అడిగిన మహిళా పాత్రికేయురాలిని కించపరిచేలా ఆయన మాట్లాడారు. దీనిపై పత్రికా సిబ్బంది మండిపడ్డారు. ఇంతకీ ఆ మహిళా జర్నలిస్టు



ఏమని అడిగారంటే...మీరు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కాకపోయి ఉంటే పార్టీలోనే ఉండేవారా? అని. దీనిపై ...13లో

మహాత్ముడికి గవర్నర్ ఘన నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఘన నివాళులర్పించారు. హైదరాబాద్ లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి, బాపు సమాధి వద్ద సోమవారం గవర్నర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్‌తో కలిసి పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. అంతకుముందు గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్‌ను ప్రభుత్వ సీఎస్ ...2లో


నేడు రాష్ట్రానికి సీఈసీ..

ఎన్నికల సన్నాహాలపై పరిశీలన

- మూడు రోజులు బిజీబిజీ
- తాజ్‌కృష్ణలో రాజకీయపార్టీల నేతలతో భేటీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) బృందం మంగళవారం రాష్ట్రానికి రానుంది. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో సీఈసీ రాజీవ్‌కుమార్ నేతృత్వంలో ఎన్నికల సన్నాహాలపై సమీక్ష చేయనున్నారు. మూడు రోజులు హైదరాబాద్‌లోనే ఉండనున్నారు. సీఈసీతోపాటు మరో ఇద్దరు కమిషన్లు, డిప్యూటీ కమిషనర్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్



(సీఈవో)తో కలిసి ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించనున్నారు. తొలిరోజు మంగళవారం హోటల్ తాజ్‌కృష్ణలో రాజకీయ పార్టీల నాయకులతో భేటి ...13లో

బీహార్‌లో ఓబీసీలు 63శాతం

ఎస్సీలు 19, అగ్ర కులాలు 15.52శాతం

- కులాల లెక్కలు విడుదల చేసిన నితీశ్ సర్కార్

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలకు ముందు బీహార్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎన్నో ఏండ్ల ప్రజల డిమాండ్‌ను నెరవేర్చింది. కులాల వారీగా లెక్కల్ని బయటకు తీసింది. ఇందుకు సంబంధించిన జనాభా లెక్కల సర్వే రిపోర్టును బీహార్ రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిషనర్ వివేక్ సింగ్ సోమవారం విడుదల చేశారు. ఇందులోని వివరాల ప్రకారం.. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వారిలో ఓబీసీలు మొదటి స్థానంలో ఉన్నారు. 13 కోట్ల జనాభా కలిగిన రాష్ట్రంలో ఓబీసీలు 63శాతంగా ఉన్నారు. ఎస్సీలు 19.7శాతం, ఎస్టీలు 1.68శాతంగా ఉన్నారు. అగ్ర కులాలు(సవర్ణలు) 15.52శాతంగా ఉన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలు 27.13శాతం ఉండగా, అత్యంత వెనుకబడిన వారు 36 శాతం ఉన్నారు. రాజకీయాలను శాసించే స్థాయిలో ఓబీసీలు ఉన్నారని ఆ సర్వే స్పష్టం చేస్తున్నది.

జనాభాలో భూమిహార్లు 2.86 శాతం ఉండగా, బ్రాహ్మణులు 3.66 శాతం, కుర్మీలు (నితీష్ కుమార్ సామాజిక వర్గం) 2.87 శాతం ఉన్నారు. ముసహర్‌లు 3 శాతం, యాదవులు(ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ సామాజిక వర్గం) 14.27 శాతం ఉన్నారు. ఈ సర్వేపై చట్టపరమైన అడ్డంకులు, బీజేపీ ...13లో





నేడు అన్నదాతల బ్లాక్ డే

- లఖీంపూర్ ఖేరీ ఘటనపై కార్మిక, రైతు సంఘాల నిరసన
- కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను తొలగించాలని డిమాండ్

న్యూఢిల్లీ : 2021 అక్టోబర్ 3న లఖీంపూర్ ఖేరీలో రైతుల హత్యాకాండకు కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తెనీ కుట్ర పన్నారని పలు రైతు, కార్మిక సంఘాలు ఆరోపించాయి. మిశ్రాను తక్షణమే కేంద్ర మంత్రిమండలి నుండి తొలగించి, విచారించాలని డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌తో మంగళ వారం దేశవ్యాప్తంగా 'బ్లాక్ డే' పాటిస్తామని ప్రకటించాయి. సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కేఎం), కేంద్ర కార్మిక సంఘాలు, సమాఖ్యల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ...13లో

హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	58,040	▼ 160
22 క్యారెట్లు	53,200	▼ 150
కిలో వెండి	75,500	▼ 500

చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 124
రిటైల్ (లైవ్)	రూ. 144
స్కిన్‌తో	రూ. 212
స్కిన్‌లెస్	రూ. 241

గాంధీకి రాష్ట్రపతి, ప్రధాని నివాళి



న్యూఢిల్లీ: మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ తదితర ప్రభృతులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఢిల్లీలో రాజ్‌ఘాట్‌లోని గాంధీజీ సమాధిని సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోడీ తదితరులు పుష్ప గుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాజ్‌ఘాట్‌లో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.

'గాంధీజీ సిద్ధాంతాలు కేవలం ఆలోచనల్లో నుంచి వచ్చినవి కావని, అవి అనుభవంలో రాటుదేలిన సత్యాలు అని రాష్ట్రపతి కొనియాడారు. జీవితానికి ఉపయోగపడని తత్వం ఏదైనా 'ధూళి లాంటిదేనని ఆమె అన్నారు. గాంధీజీ ఏం చెప్పేవారో అది ఆచరించి చూపేవారని ఆమె ట్వీట్ చేశారు.

గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని, ఆయన బోధనలు మన మార్గాన్ని ఎల్లప్పుడూ ప్రకాశింప జేస్తూనే ఉంటాయని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను అనుసరిస్తూ మన మధ్య ఐకమత్యాన్ని, సామరస్యాన్ని పెంపొందించుకుందామని ఆయన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

భారతదేశ రెండవ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి కూడా అక్టోబరు2నే కావడంతో విజయ్‌ఘాట్‌ను సందర్శించి, ఆయనకు కూడా ప్రధాని నివాళులర్పించారు. ఆయన ఇచ్చిన 'జై జవాన్, జై కిసాన్' పిలుపు నేటికీ ప్రతిధ్వనిస్తోందని ప్రధాని పేర్కొన్నారు.

గాంధీజీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నివాళులర్పించారు.

గాంధీ జయంతిని పురస్కరించుకుని సహమత్ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్, పత్రికా రిపోర్టుల ప్రదర్శన మనసుకు హత్తుకునేలా ఉందని ఆయన పేర్కొన్నారు. గాంధీజికి సంబంధించి శుభాముద్గల్ సంగీత కచేరి, కవితాగానం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని సామాజిక మాధ్యమాల్లో ఏచూరి పేర్కొన్నారు.

'సత్యం, అహింస, సామరస్యంతో భారత్‌ను ఐక్యం చేసే మార్గాన్ని మహాత్మాగాంధీ మనకు చూపించారు. బాపూజీ జయంతి సందర్భంగా ఆయనకు శతకోటి వందనాలు' అని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

32 స్థానాల్లో పోటీ : జనసేన

(మొదటిపేజీ తరువాయి)

ఇల్లందు, మధిర స్థానాల్లో పోటీ చేయనున్నట్టు పేర్కొన్నారు. ఒకవేళ చివరి క్షణంలో పొత్తులేమైనా ఉంటే ఈ స్థానాల్లో మార్పులు ఉండొచ్చని తెలిపారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడమే తమ పార్టీ లక్ష్యమని చెప్పారు. నకిరేకల్, హుజూర్‌నగర్, మంథని, కోదాడ, సత్తుపల్లి, వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్, మల్కాజిగిరి, ఖానాపూర్, మేడ్చల్, పాలేరు, ఇల్లందు, మధిర స్థానాల్లో పోటీ చేయనున్నట్టు పేర్కొన్నారు. ఒకవేళ చివరి క్షణంలో పొత్తులేమైనా ఉంటే ఈ స్థానాల్లో మార్పులు ఉండొచ్చని తెలిపారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడమే తమ పార్టీ లక్ష్యమని చెప్పారు.

కులం, మతం పేరుతో చీలుస్తున్నారు : ప్రధాని

భోపాల్: కులం, మతం పేరుతో ప్రతిపక్షాలు ప్రజలను చీలుస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో రాష్ట్రానికి సంబంధించి రూ.19,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు అభివృద్ధిని పక్కన పెట్టి, పేదవాళ్ల భావోద్వేగాలతో ఆడుకునేవారని అన్నారు. అప్పుడు కులం పేరుతో సమాజాన్ని చీల్చేవారని, నేడు కూడా అదే చేస్తున్నారని చెప్పారు. సోమవారం బీహార్ ప్రభుత్వం కుల గణనపై సర్వే నివేదికను విడుదల చేసిన తరుణంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలు కులం, మతం పేరుతో గందరగోళం సృష్టిస్తున్నాయని అన్నారు. దేశ ప్రగతిని ద్వేషించడమే వారి ఏకైక పని అని అన్నారు. మహిళలకు హక్కులు దక్కడం లేదని కాంగ్రెస్, ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తూ.. కులం సాకులు చెబుతూ ప్రచారం చేస్తున్నారని చెప్పారు.

భూవివాదంలో ఆరుగురి హత్య

- యూపీలో మరో ఘోరం

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాలో భూవివాదంలో ఆరుగురు హత్యకు గురయ్యారు. మృతుల్లో ఐదుగురు ఒకే కుటుంబానికి చెందినవారు. ఈ దారుణ సంఘటన డియోరియా జిల్లా ఫతేపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఫతేపూర్‌లోని ప్రేమ్ యాదవ్, సత్య ప్రకాష్ దూబే కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా భూవివాదం నడుస్తోంది. సోమవారం ఉదయం సత్య ప్రకాష్ దూబే ఇంటికి వెళ్లి ప్రేమ్ యాదవ్ గొడవపడ్డాడు. దూబే, అతని కుటుంబ సభ్యులు ప్రేమ్ యాదవ్‌పై పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేశారు. దీంతో యాదవ్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు దూబే ఇంటిపై, కుటుంబ సభ్యులపై దాడి చేశారు. దీంతో దూబే కుటుంబంలోని ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రుల్ని ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. చికిత్స పొందుతూ ఐదుగురు మరణించారు. మరొకరి పరిస్థితి తీవ్రంగా ఉంది. భూవివాదం కారణంగానే ఈ హత్యలు జరిగాయని జిల్లా ప్రత్యేక డిజిపి (శాంతిభద్రతలు) ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఇద్దరు నిందితుల్ని అరెస్టు చేసినట్టు తెలిపారు.

గూగుల్ మ్యాప్‌తో ప్రాణాలు పోగొట్టుకున్న ఇద్దరు వైద్యులు

తిరువనంతపురం : గూగుల్ మ్యాప్‌తో ఇద్దరు వైద్యులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. మ్యాప్ ఆధారంగా వెళ్తున్న కారు నదిలోకి వెళ్లడంతో ఇద్దరు వైద్యులు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటన కేరళలోని కొచ్చిలో ఆదివారం రాత్రి 12.30 గంటల సమయంలో జరిగింది. గూగుల్ మ్యాప్ ఆధారంగా వెళ్తున్న ఓ కారు పెరియార్ నదిలోకి వెళ్లింది. భారీ వర్షం కారణంగా కారులో ప్రయాణిస్తున్న వారికి రహదారి సరిగా కనిపించకపోవడం, లెఫ్ట్ టర్న్ తీసుకోవాలని గూగుల్ మ్యాప్ సూచించడంతో కారు నదిలో మునిగినట్టు పోలీసులు తెలిపారు. దీంతో కారులో ప్రయాణిస్తున్న డాక్టర్ అద్వైత్(29), అజ్మల్(29)లు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒక మహిళ కూడా ఉన్నట్టు సమాచారం. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. వీరంతా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్నారు.

హైకోర్టు తీర్పు ప్రకారం పండితులు, పీఈటీలకు పదోన్నతులివ్వాలి

- మంత్రి సబితకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీవోనెంబర్ 17,18,15 ప్రకారం అప్‌గ్రేడ్ అయిన పండితులు, పీఈటీ పోస్టులను ఈ పదోన్నతుల షెడ్యూల్‌లో చేర్చాలనీ, హైకోర్టు తీర్పు ప్రకారం పదోన్నతులు ఇవ్వాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి సోమవారం ఆయన లేఖ రాశారు. జీవోనెంబర్ 17,18లు 2017, ఫిబ్రవరిలో, జీవోనెంబర్ 15ను 2019, ఫిబ్రవరిలో ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ఇప్పటికే వాటి అమలుకు చాలా ఆలస్యమైందని పేర్కొన్నారు. ఇంకా ఆలస్యం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని తెలిపారు.

మహాత్ముడికి గవర్నర్ ఘన నివాళి

(మొదటిపేజీ తరువాయి)

సాదరంగా ఆహ్వానం పలికారు. హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ కేశవరావు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, శైలజ రామయ్యర్, శ్రీనివాస రాజు, అదనపు కలెక్టర్ మధుసూదన్, డీఆర్వో వెంకటాచారి, ప్రముఖులు, విద్యార్థులు మహాత్ముడికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

రెండో పీఆర్సీ కమిటీ నియామకం

(మొదటిపేజీ తరువాయి)

పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయడం, ఐఆర్‌ను ప్రకటించడం గమనార్హం.

మూడు డీఏలు పెండింగ్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. గతేడాది జులై నుంచి 3.64 శాతం, ఈ ఏడాది జనవరి నుంచి 3.64 శాతం, జులై నుంచి 3.64 శాతం కలిపి మొత్తం 10.92 శాతం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాల్సి ఉన్నది. వాటిని ఇప్పటి వరకు పెండింగ్‌లోనే ఉంచింది. మూడు డీఏలు పెండింగ్‌లో ఉంచడంపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే డీఏలను ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఉద్యోగ సంఘాల హర్షం

రెండో పీఆర్సీ కమిటీని నియమించడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు హర్షం ప్రకటించాయి. పీఆర్సీ నియామకం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీఎన్జీవో అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రెండు పీఆర్సీలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల ఆకాంక్షల మేరకు మంచి ఫిట్‌మెంట్‌తో నూతన పీఆర్సీ ఫలితాలు ఉద్యోగులందరికీ వస్తాయని తెలిపారు. ప్రభుత్వం ఆశించిన మేరకు ఉద్యోగులు కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. త్వరలో సీఎం కేసీఆర్‌ను కలిసి మెరుగైన ఐఆర్ ప్రకటించాలని కోరతామని వివరించారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్), కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) రద్దు, డీఏలను విడుదల చేయాలని తెలిపారు.

పీఆర్సీ కమిటీ ఏర్పాటును స్వాగతించిన టీఎస్‌యూటీఎఫ్

పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయడాన్ని టీఎస్‌యూటీఎఫ్ స్వాగతించింది. ఆర్నెల్లలో నివేదికను తెప్పించి అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యంతర భృతి (ఐఆర్) కేవలం ఐదు శాతమే ప్రకటించడం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఊహకందని అంశమనీ, దాని పట్ల తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేశారు. సంఘాలతో చర్చలు జరిపి కనీసం పది శాతం ఐఆర్ ఇస్తారని ఆశించిన ఉద్యోగులకు ఆశాభంగం కలిగిందని తెలిపారు. గత పీఆర్సీ బకాయిలు ఇంకా పూర్తిగా చెల్లించలేదని పేర్కొన్నారు. బకాయి ఉన్న మూడు డీఏలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఎన్నికల షెడ్యూల్‌కు ముందే చెల్లించాలని కోరారు.

18 శాతం ఐఆర్ ప్రకటించాలి : టీపీటీఎఫ్

పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయడం శుభపరిణామమని టీపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై అశోక్‌కుమార్, పి నాగిరెడ్డి తెలిపారు. ఐఆర్ ఐదు శాతం ప్రకటించడం అన్యాయమనీ, 18 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యంతర భృతి (ఐఆర్) 20 శాతం ప్రకటించాలని తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఐదు శాతం మధ్యంతర భృతి ప్రకటించడం అవమానపర్చడమేనని ఇంటర్ విద్యా జేఏసీ చైర్మెన్ పి మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. తక్షణమే ఆ జీవోను రద్దు చేసి ఐఆర్ 20 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ కమిటీ నియామకం పట్ల సంతోషం, ఐదు శాతం ఐఆర్ ప్రకటించడం పట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు గురయ్యారని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్, ప్రధాన కార్యదర్శి చీటి భూపతిరావు తెలిపారు. పీఆర్సీ కమిటీ ఏర్పాటు పట్ల టీజీజేఎల్‌ఏ-475 వర్కింగ్ ప్రెసిడెంట్ వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ హర్షం ప్రకటించారు. ఆర్నెల్లు కాకుండా అన్ని సంఘాలతో సంప్రదించి సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వానికి నివేదికను అందించాలని కోరారు. ఒక డీఏకు సరిపోని మధ్యంతర భృతి (ఐఆర్) ఇవ్వడమంటే ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లను అవమానించడమేనని టీఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి విమర్శించారు. 15 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మధ్యంతర భృతి (ఐఆర్) ఐదు శాతం సరిపోదనీ, పెన్షనర్లను తీవ్ర నిరాశకు గురిచేసిందని టాప్ర రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతుల నారాయణరెడ్డి, పాలకుర్తి కృష్ణమూర్తి తెలిపారు.

బీఆర్ఎస్‌కు సినిమా చూపిస్తాం : కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పాలమూరు ప్రజా గర్జన ట్రైలర్ మాత్రమేననీ, ముందుందు బీఆర్ఎస్ పార్టీకి అసలు సినిమా చూపిస్తామని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు ప్రజాగర్జన విజయవంతమైందన్నారు. దీంతో తమ కాళ్ల కింద భూమి కదిలిపోతున్నట్టు కేసీఆర్ ఫ్యామిలీ వణికిపోతున్నదని విమర్శించారు. ప్రధానిపై గౌరవం లేకుండా ఇష్టమొచ్చినట్టు కేటీఆర్ మాట్లాడితే బాగుండదన్నారు. కేసీఆర్ ఫ్యామిలీ అవినీతిలో కూరుకుపోయింద న్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్‌గా కేటీఆర్‌నే ఎందుకుండాలి? బీసీ, ఎస్సీ నాయకులు ఎందుకు ఉండొద్దు? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఫ్యామిలీలో ఐదుగురు క్యాబినెట్ మంత్రులు కొనసాగుతున్నారని విమర్శించారు.

కొలువుల కోసం కొట్లాడిన యువత జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. బీసీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత ఏమైందని నిలదీశారు. పోడుభూములకు పట్టాలేమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతున్నదనీ, దాన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నారని విమర్శించారు. రూ. 6 వేల కోట్ల నుంచి రూ. 40 వేల కోట్లకు ఆదాయాన్ని పెంచుకున్నరన్నారు. ఒక చేత్తో పింఛన్ ఇస్తూ..మరో చేత్తో పేదల నుంచి రూ.10 వేలు లాక్కుంటున్నారని ఆరోపించారు.

అన్ని పథకాలను విస్మరించి కమీషన్లకు అలవాటు పడ్డారని విమర్శించారు. వేల కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు ప్రధాని వస్తుంటే సీఎం కేసీఆర్ ఎందుకు హాజరు కావడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో కేంద్రం తొమ్మిదేండ్లలో రూ. 9 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. పసుపు బోర్డును, ట్రైబల్ యూనివర్సిటీని ప్రకటిస్తే బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.

మంత్రి పర్యటనలో స్కీం వర్కర్ల అరెస్ట్



వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తుండగా పోలీసుల అడ్డగింత

- గాంధీ విగ్రహాలకు వినతులు
- కొనసాగుతున్న అంగన్‌వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

నవతెలంగాణ- విలేకరులు

తమ సమస్యలపై మంత్రి కేటీఆర్‌కు మొర పెట్టుకునేందుకు వెళ్తున్న అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్నభోజన కార్మికులను, సీఐటీయూ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. సమ్మెలో భాగంగా సోమవారం కార్మికులు గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు ఇచ్చారు. నల్లగొండ జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో వినతిపత్రం ఇచ్చేందుకు కార్మికులు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. కార్మికులతోపాటు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీంను అరెస్టు చేశారు. మిర్యాగూడలో, మర్రిగూడ, మునుగోడు, దామరచర్ల మండల కేంద్రాల్లో అంగన్‌వాడీలు, ఆశాలు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. దేవరకొండలో సమ్మె కొనసాగింది. యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేటలో అంగన్‌వాడీలు గాంధీవిగ్రహానికి వినతి పత్రం అందజేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మెను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ ప్రారంభించారు.

ఖమ్మం జిల్లా చింతకాని, వైరా మండలాల్లో ఆశాలు, అంగన్‌వాడీలు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. బోనకల్‌లో ఆశాలు ర్యాలీగా గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి, భద్రాచలంలో సమ్మె శిబిరం నుంచి ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి వినతిపత్రం అందజేశారు.

కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లా కేంద్రాల్లో ఆశా కార్యకర్తలు గాంధీ జయంతి సందర్భంగా నివాళ్లర్పించి, ఆయన విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్‌లో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఆశాల యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో ర్యాలీ తీసి.. గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకోవాలి



- కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకల్లో టీ స్కైలాబ్ బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకోవాల్సిన అవసరం, అందుకు పోరాడాల్సిన పరిస్థితి దేశంలో నెలకున్నదని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర రాష్ట్ర కార్యాలయం వద్ద కేవీపీఎస్ 25వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సంఘం జెండాను ఆయన ఎగురవేశారు. జ్యోతిబాపూలే, అంబేద్కర్ చిత్రపటాలకు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రద్దు చేసి దాని స్థానంలో మనుస్మృతిని ప్రవేశపెట్టేందుకు ఆర్ఎస్ఎస్ ఆదేశాలతో బీజేపీ సర్కార్ ప్రయత్నిస్తున్న దన్నారు. తద్వారా కుల అసమానతలు, వివక్ష యథాతథంగా కొనసాగించేందుకు కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధనకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పని చేస్తున్నదని తెలిపారు. అనతికాలంలోనే కుల వివక్షకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్వహించిందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను సాధించుకున్నామ న్నారు. దళిత, గిరిజనుల జనాభా 30 శాతం ఉంటే.. కేవలం 4శాతం మాత్రమే నిధులు కేటాయిస్తున్న తరుణంలో 2004 నుంచి 2013 వరకు దశల వారి పోరాటాలు నిర్వ హించామని గుర్తు చేశారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు సమకూర్చేలా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించిందని తెలిపారు. దళితులకు స్మశాన వాటికల కోసం పోరాడి జీవో నెంబర్ 1235 ను సాధించిందన్నారు, దళితులకు 101 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని జీవో నెంబర్ 342ను సాధించుకున్నామని తెలిపారు. కులాంతర వివాహాల ప్రోత్సాహనికి జీవో నెంబర్ 12 ప్రకారం రూ. 2,50 లక్షల చెల్లించే విధంగా పోరాడమన్నారు. రాష్ట్రంలో జరిగిన కుల దుర హంకార హత్యలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించేది కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘమేనని చెప్పారు. కేంద్రంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై 300 రెట్లు దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రావలసిన నిధులు రాకుండా నీతి ఆయోగ్ ముసుగు ధరించిందన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి పలుకుట్రలు చేసిందన్నారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, కేవీపీఎస్ నగర అధ్యక్షులు ఎం దశరథ్, బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడమంచి రాంబాబు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ బాలపీరు వివిధ ప్రజాసంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు ప్రముఖ అంబేద్కర్ వాదీ డాక్టర్ స్వామి అల్వాల్, రిటైర్డ్ పంచాయతీ రాజ్ అధికారి ఇరిగి నర్సింగ రావు, రిటైర్డ్ ఇరిగేషన్ అధికారి ఎం డి రఫిక్, శ్రీరాములు, అశోక్ రెడ్డి, విజయ్, మిస్రీన్, గోవర్ధన్, ఆర్. వెంకటేష్, రమేష్, నారాయణ, బి పవన్ తదితరులు పాల్గొన్నారు

నా దీక్ష ప్రజల కోసమే...

చంద్రబాబు ప్రజల మనిషి

- నిరసన దీక్ష సభలో నారా భువనేశ్వరి
- సెంట్రల్ జైలులో చంద్రబాబు ఒక్క రోజు నిరసన దీక్ష

రాజమహేంద్రవరం : తన దీక్ష చంద్రబాబు కోసమో, తన కుటుంబం కోసమో కాదని, రాష్ట్ర ప్రజల కోసమని నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు అరెస్ట్‌పై 'సత్యమేవ జయతే' పేరుతో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని క్వారీ సెంటర్ వద్ద సోమవారం ఆమె ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఇదే సమయంలో సెంట్రల్ జైలులో చంద్రబాబు ఒక్కరోజు నిరశన దీక్షకు దిగారు. ఆయన ఆరోగ్య పరిస్థితుల రీత్యా వైద్య బృందాన్ని జైలు అధికారులు అందుబాటులో ఉంచినట్లు సమాచారం. తొలుత గాంధీ విగ్రహానికి, ఎన్‌టిఆర్ చిత్రపటానికి భువనేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దీక్షా శిబిరంలో ఆమె కూర్చొన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.10 గంటలకు వరకు దీక్ష కొనసాగించారు. సాయంత్రం 5.19 గంటలకు చిన్నారుల చేతుల మీదుగా నిమ్మరసం తీసుకుని దీక్ష విరమించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, జనసేన పార్టీ మహిళా నేతలు, టిడిపి మహిళా నేతలు భువనేశ్వరికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా తాను దీక్ష చేశానన్నారు. తన తండ్రి, తన భర్త అధికారాన్ని ఎప్పుడూ దుర్వినియోగం చేయలేదని పేర్కొన్నారు. అధికారంతో తమకు పనిలేదని, తమపని తాము చేసుకుంటూ వెళ్తామని అన్నారు. తమ కుటుంబానికి ఇలాంటి పరిస్థితి వస్తుందని ఎన్నడూ అనుకోలేదని పేర్కొన్నారు. తామందరినీ అరెస్టు చేసినా కార్యకర్తలు టిడిపిని నడిపిస్తారన్నారు. మహిళల మద్దతు చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని, చంద్రబాబు ఉంటే తమ బతుకులు బాగుంటాయనే నేడు మహిళలు బయటకు వచ్చారని పేర్కొన్నారు.

చంద్రబాబు అరెస్టుతో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శిస్తా

చంద్రబాబు అరెస్టు వల్ల 105 మంది మృతి చెందారని, ఆ కుటుంబాలను తాను స్వయంగా పరామర్శిస్తానని భువనేశ్వరి తెలిపారు. 'నిజం గెలవాలి' అనే స్లోగన్‌తో ప్రజలు కలిసి రావాలని కోరారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు వనజ మాట్లాడుతూ భువనేశ్వరి పోరాటం విజయం కావాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనడానికి చంద్రబాబు అరెస్టే సాక్ష్యమ న్నారు. మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నన్నపనేని రాజకుమారి, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షులు వంగలపూడి అనిత, మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు.

పట్టు సడలని సమ్మె పోరు

అంగన్వాడీల సమస్యలు పట్టని సర్కార్

- పోరాటంపై ఆంక్షలు.. బెదిరింపులు..
- చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలి:సీఐటీయూ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ పతినిధి

అంగన్వాడీ టీచర్లు, ఆయాలను పర్మినెంట్ చేయాలని, పెన్షన్, ఎస్ఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలనే తదితర డిమాండ్లతో చేపట్టిన సమ్మె పోరాటం పట్టు సడలకుండా సాగుతోంది. 22 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్లను మూసేసి తమ న్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం పోరాడుతున్నారు. అనేక రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం దృష్టికి సమస్యల్ని తీసుకెళ్లారు. తాళాలు పగులకొట్టి, నోటీసులిచ్చి, ఫోన్లు, మెసెజ్‌లతో బెదిరించినా జంకకుండా వేలాది మంది అంగన్వాడీలు మొక్కవోని ధైర్యం ప్రదర్శిస్తున్నారు. 42 ఏండ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్న టీచర్లు, ఆయాలు పర్మినెంట్‌కు నోచుకోలేదు. సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా గ్రాడ్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వని ప్రభుత్వ తీరుకు నిరసనగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారు.

రాష్ట్రంలో 149 ఐసీడీఎస్ ప్రాజెక్టులుండగా వీటి పరిధిలో 35700 చిన్న, పెద్ద అంగన్వాడీ సెంటర్లున్నాయి. వీటిల్లో 70వేల మంది టీచర్లు, ఆయాలు పనిచేస్తున్నారు. రాష్ట్రంలో 4,57,643 మంది గర్భిణులు, బాలింతలు, 17,02,345 మంది ఏడు నెలల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు అసంపూర్ణ ఆహారం, వైద్య సేవలు పొందుతున్నారు. సంగారెడ్డి జిల్లాలో 1504 సెంటర్లు, మెదక్‌లో 1076 సెంటర్లు, సిద్దిపేట జిల్లాలో 1600 సెంటర్లున్నాయి. వీటి పరిధిలో 36 వేల మంది గర్భిణులు, బాలింతలు, 2.43 లక్షల మంది పిల్లలు సంపూర్ణ ఆహారం పొందుతున్నారు. మాతృ, శిశు మరణాల్ని అరికట్టడంతో పాటు రక్తహీనతను నివారించి పోషక స్థాయిని పెంచేందుకు అంగన్వాడీలు సేవలందిస్తున్నారు. సెంటర్లు నిర్వహిస్తూనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు సంబంధించిన కార్యక్రమాలు చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో బీఎల్ఓలుగా. ఆరోగ్యపరమైన పల్స్‌పోలియో, ఇతర టీకాలు, కరోనా సేవల్ని కూడా అంగన్వాడీల ద్వారానే చేయిస్తున్నారు.

22 రోజులుగా సెంటర్ల మూత

న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సమ్మె విరమణ కావట్లేదు. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా 22 రోజులుగా అంగన్వాడీ సెంటర్లు మూతపడ్డాయి. మొదట్లో అధికారులు తాళాలు పగులగొట్టి సెంటర్లు నడపాలని చూసినా ఆయాలు, టీచర్లు సంఘటితంగా పోరాటంలోనే ఉండటంతో సెంటర్లన్నీ మూతపడ్డాయి. ప్రభుత్వం మొండిగా వ్యవహరించడంతో రాష్ట్రంలో లక్షలాది మంది బాలింతలు, గర్భిణులు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు సంపూర్ణ ఆహారం, గుడ్లు, బాలామృతం అందకుండా పోయింది. వైద్య పరంగా వారికి అందించాల్సిన సేవలు కూడా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ 'ఆరోగ్య లక్ష్మి పథకం' ద్వారా ప్రతి సెంటర్‌లో నమోదైన గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ఒక పూట సంపూర్ణ ఆహారంలో అన్నం, పప్పు, ఆకుకూరలు, ఉడకబెట్టిన కోడిగుడ్డు, పాలు అందుతాయి. పిల్లలకు భోజనంతో పాటు టేక్ హెూం రేషన్ కింద 16 కోడిగుడ్లు, 2.5 కిలోల బాలామృతం అందిస్తున్నారు. ప్రభుత్వం సమ్మెను పరిష్కరించకపోవడం వల్ల సెంటర్లు నడవక లక్షలాది మందికి ఆహారం, వైద్య సేవలు అందడంలేదు. సెప్టెంబర్‌లో నిర్వహించాల్సిన పోషణ మాసం కార్యక్రమం జరగలేదు.

వినూత్న రీతిలో పోరు

గత నెల 11న అంగన్వాడీలు చేపట్టిన సమ్మె పోరు 22 రోజులుగా వినూత్న రీతిలో కొనసాగుతోంది. తహసీల్దార్ల కార్యాలయాల ముందు టెంట్లు వేసుకుని సమ్మెకు దిగారు. ఆ శిబిరంలోనే నిరవధిక దీక్షలు చేశారు. ఒంటికాళ్లపై నిల్చోని నిరసన తెలిపారు. ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల్ని ముట్టడించారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ కలెక్టరేట్లను ముట్టడించారు. వంటావార్పు, బిక్షాటన, చెవిలోపూలు పెట్టుకోవడం, ఒంటికాలుపై నిలుచోవడం, పొర్లుదండాలు పెట్టడం, అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతులివ్వడం, మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకోవడం వంటి అనేక రూపాల్లో సమ్మె కొనసాగుతోంది. ఐసీడీఎస్ మంత్రి చేసిన తప్పుడు ప్రకటనను ఖండిస్తూ ఆమె దిష్టిబొమ్మల్ని దగ్ధం చేశారు. చర్చలకు పిలిచి పరిష్కరించకపోతే 9న చలో హైదరాబాద్ ముట్టడికి పిలుపు నిచ్చారు.

హామీల విస్మరణ: జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి, సంగారెడ్డి

అంగన్వాడీల సమ్మె పట్ల ప్రభుత్వం ద్వంద వైఖరి అనుసరిస్తున్నది. తాళాలు పగులగొట్టి బెదిరింపులకు పాల్పడింది. అయినా అంగన్వాడీలు జంకలేదు. 1947 పారిశ్రామిక వివాదాల చట్టాన్ని అనుసరించి చేస్తున్న అంగన్వాడీల సమ్మె చట్టబద్ధమైంది. చట్టబద్ధమైన సమ్మెలో పెట్టిన డిమాండ్లను పరిష్కరించకుండా సమ్మెను ఆటంకపర్చుతున్నారు. విచ్చిన్నానికి కుట్ర చేయడం చట్ట విరుద్ధం. ముందస్తు నోటీసులిచ్చి అంగన్వాడీలు సమ్మెలోకి వెళ్లారు. ఆగస్టు 18న ఐసీడీఎస్ మంత్రి సత్యవతి అంగన్వాడీ సంఘాలతో చర్చలు జరిపారు. నిర్దిష్టమైన హామీలిచ్చిన తర్వాత ప్రభుత్వం మోసం చేసింది. చర్చలకు పిలిచి డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె పోరు సాగుద్ది.

42 ఏండ్లుగా అంగన్వాడీల సేవ: మంగ, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు

42 ఏండ్లుగా అంగన్వాడీ సెంటర్లు నిర్వహిస్తూ సేవ చేస్తున్నం. మమ్మల్ని పర్మినెంట్ చేయాలని కోరుతున్నం. రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ సదుపాయం అనేవి న్యాయమైన డిమాండ్లు. వాటిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం దాటవేస్తుంది. వెంటనే చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. మొక్కుబడి చర్చలు కాకుండా నిర్దిష్టమైన పరిష్కారాలు చూపాలి. లేదంటే సమ్మె పోరాటాన్ని ఉధృతం చేస్తాం.

తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఏ కలకలం

- మావోయిస్టు అనుబంధ సంస్థల నాయకుల ఇండ్లపై దాడులు
- ఏకకాలంలో 62 ప్రాంతాల్లో సోదాలు
- సత్యసాయి జిల్లాలో క్రాంతి కార్మిక నాయకుడి అరెస్టు.. పిస్టల్ స్వాధీనం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఏ అధికారులు మావోయిస్టు అనుబంధ సంఘాలు ఉన్న 62 ప్రాంతాల్లో ఏకబిగిన దాడులు నిర్వహించారు. తెలంగాణలోని తొమ్మిది ప్రాంతాలతో పాటు ఏపీలోని 53 ప్రాంతాల్లో ఈ దాడులు కొనసాగాయి. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లాలో మావోయిస్టు అనుబంధ కార్మిక సంస్థ క్రాంతి కార్మిక సంఘం నాయకుడు చంద్ర నరసింహులును అరెస్టు చేసిన ఎన్ఐఏ అధికారులు అతని వద్ద నుంచి ఒక పిస్టల్, 14 రౌండ్ల బుల్లెట్లను ఇతర విప్లవ సాహిత్యాన్ని స్వాధీనపర్చుకున్నారు. 2020లో ముంచింగ్ పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద కుట్రను పన్నినట్టు అక్కడి పోలీసు స్టేషన్‌లో మావోయిస్టులపై కేసు నమోదైంది. ఈ కేసులో దర్యాప్తు జరుపుతున్న ఎన్ఐఏ అధికారులు ఈ కుట్రకు మావోయిస్టు పార్టీ అనుబంధ సంస్థలకు చెందిన పలువురు నాయకుల హస్తం ఉన్నదని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ మేరకు తెలంగాణ, ఏపీలలోని మావోయిస్టు అనుబంధ సంస్థలకు చెందిన కార్మిక, విద్యార్థి, మహిళా, లాయర్లు తదితర అనుబంధ సంఘాల కార్యాలయాలతో పాటు నాయకుల ఇండ్లలో సోదాలను నిర్వహించారు. తెలంగాణలోని హైదరాబాద్, మహబూబ్‌నగర్, హన్మకొండ, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో ఈ దాడులు జరిపారు. ఏపీలోని గుంటూరు, పల్నాడు, విజయవాడ, రాజమండ్రి, ప్రకాశం, బాపట్ల, ఏలూరు, తూర్పు గోదావరి, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ, విశాఖపట్నం, విజయనగరం, నెల్లూరు, తిరుపతి, కడప, సత్యసాయి, అనంతపూర్, కర్నూల్ జిల్లాల్లో ఈ సోదాలు జరిగాయి. సివిల్ లిబర్టీస్ కమిటీ (సీఎల్‌సీ), అమరుల బంధు మిత్రుల సంఘం (ఏబీఎంఎస్), చైతన్య మహిళా సంఘం (సీఎంఎస్), కుల నిర్మూలన పోరాట సమితి (కేఎన్‌పీఎస్), పాట్రియాటిక్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ (పీడీఎం), ప్రగతిశీల కార్మిక సమాఖ్య (పీకేఎస్), ప్రజా కళా మండలి (పీకేఎం), విరసం, హ్యూమన్‌రైట్స్ ఫోరమ్ (హెచ్‌ఆర్‌ఎఫ్), కమిటీ ఫర్ ది రిలీజ్ ఆఫ్ పొలిటికల్ ప్రిజనర్స్ (సీఆర్‌పీపీ), ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీపుల్స్ లాయర్స్ (ఐపీఎల్) సంస్థలు ఉన్నాయి.

సీఎంకు కృతజ్ఞతలు

- అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం
- జాతీయ కమిటీ సభ్యులు కె.లక్ష్మణ్

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేస్తూ ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు దన్యవాదాలు తెలియజేస్తున్నట్టు అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కమిటీ సభ్యులు కె.లక్ష్మణ్ తెలిపారు. గతకొన్ని నెలలుగా పీఆర్సీ కోసం ఉద్యోగులు అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు. ఐదు శాతం ఐఆర్ ప్రకటించడం పట్ల హర్షం ప్రకటించారు. కరోనా, ఇతర సమస్యలతో ఇబ్బందులు పడ్డ ఉద్యోగులకు, కొత్త పీఆర్సీ, ఐఆర్ ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. సీఎంతోపాటు మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. అలాగే పీఆర్సీ కోసం కృషిచేసిన టీఎన్‌జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌కు దన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎన్.శివశంకర్ చైర్మెన్‌గా ఏర్పాటైన పీఆర్సీ కమిటీ ఆరునెలల్లోగా మంచి ఫిట్‌మెంట్‌తో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలి

వికలాంగులకు ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలి

- అక్టోబర్ 9న ఛలో హైదరాబాద్
- పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికలాంగులందరికీ ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలనీ, పెన్షన్ రూ.10వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్టు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె వెంకట్ ,ఎం అడివయ్య తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న 39 సమస్యపై వికలాంగుల డెక్లరేషన్ ప్రకటించామన్నారు. అందులో ఉన్నటువంటి అంశాలను రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. మహాధర్నాకు అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు రూ.25,000 ప్రత్యేక అలవెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ నియామకాల్లో వికలాంగుల రోస్టర్‌ను పది లోపు తగ్గించేందుకు స్టేట్ సబర్డినెట్ సర్వీస్ రూల్స్‌ను సవరించాలన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఐదు శాతం వికలాంగుల కేటాయించాలనీ, జీవో నెంబర్ ఒకటిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ అసమర్థత మూలంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విమర్శించారు. గహలక్ష్మి పథకంలో పెండ్లిగాని వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు వారిపై జరుగుతున్న వేధింపుల అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్కోని రాజు , బి స్వామి, కే కాశప్ప ,రాష్ట్ర సహాయ కార్యదర్శి పి బాలేశ్వర్, సభ్యులు సురువంగ ప్రకాష్, రంగారెడ్డి, భుజంగారెడ్డి, లింగన్న, వీరబోయిన వెంకన్న, ప్రభు, స్వామి పాల్గొన్నారు.

మహాత్ముడి త్యాగం యువతకు స్ఫూర్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జాతిపిత మహాత్మాగాంధీ త్యాగాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు. మహాత్మాగాంధీ 154వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి 119వ జయంతి వేడుకలు బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 76 ఏండ్లు గడుస్తున్నా నిమ్న వర్గాలకు వాటి ఫలాలు నేటికీ దక్కకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఏండ్ల తరబడి దేశాన్ని పాలించినా, ప్రజల జీవితాల్లో వెలుగులు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనను గాలికొదిలేసి, కక్షపూరిత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు.

తలపై పలకతో కొట్టిన టీచర్.. విద్యార్థి మృతి

- హోంవర్క్ చేయలేదని..
- రామంతపూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘటన

నవ తెలంగాణ-ఉప్పల్

బలపం.. పెన్సిల్ పట్టుకుని నేర్పించాల్సిన టీచర్ చిన్నారిపై కర్కషంగా ప్రవర్తించారు. హోంవర్క్ చేయలేదని విద్యార్థి తలపై పలకతో కొట్టడంతో పసి హృదయం తట్టుకోలేక విలవిల్లాడి ప్రాణం విడిచాడు. ఈ దారుణ ఘటన హైదరాబాద్ ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతాపూర్‌లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగరాజు- రాధ దంపతులు రామంతాపూర్ వివేక నగర్‌లో నివసిస్తున్నారు. వారి కుమారుడు హేమంత్ స్థానికంగా ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో యూకేజీ చదువుతున్నాడు.

బదిలీల కోసం స్పౌజ్ టీచర్ల మౌనదీక్ష

- విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన
- అమ్మానాన్నలను కలపాలని చిన్నారుల విజ్ఞప్తి
- సీఎం కేసీఆర్ మాకు న్యాయం చేయాలి
- స్పౌజ్ ఫోరం అధ్యక్షులు వివేక్
- ఉపాధ్యాయులను అరెస్టు చేసిన పోలీసులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గాంధీ జయంతిని పురస్కరించుకుని ఒకే జిల్లాకు బదిలీలు చేయాలని కోరుతూ స్పౌజ్ టీచర్లు (ఉపాధ్యాయ దంపతులు) మౌన దీక్ష చేపట్టారు. 13 జిల్లాల నుంచి స్పౌజ్ టీచర్లు భారీగా తరలొచ్చారు. చిన్నారులు, కుటుంబా లతోపాటు హాజరయ్యారు. సోమవారం పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. 'మా అమ్మానాన్నలను కలపండి. ఒకే జిల్లాకు బదిలీ చేయండి'అంటూ చిన్నారులు ప్లకార్డులు ప్రదర్శించి విజ్ఞప్తి చేశారు. 'మమ్మల్ని మా కుటుంబాలతో కలపండి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ అమలు చేయండి'అంటూ మహిళా ఉపాధ్యాయులు ఆవేదనతో రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకున్నారు. అప్పటికే పోలీసులు భారీగా మోహరించారు. స్పౌజ్ టీచర్లు, వారి కుటుంబ సభ్యులు, పిల్లలు నిరసన వ్యక్తం చేశారు. ప్లకార్డులు ప్రదర్శించి 13 జిల్లాల్లో స్పౌజ్ బదిలీలు చేపట్టాలని నినాదాలు చేశారు. మానవతా దృక్పథంతో తమ సమస్యను పరిష్కరించాలని ఉపాధ్యాయ దంపతులు కోరారు. 22 నెలలుగా కుటుంబాలకు, పిల్లలకు దూరమై సుదూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నామనీ, మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళా ఉపాధ్యాయులు కన్నీటి పర్యంతమయ్యారు. వందల కిలోమీటర్లు ప్రయాణాలు చేయలేక కుటుంబాన్ని చూసుకోలేక వృద్ధులైన తల్లిదండ్రులు, అత్తామామలను చూసుకోలేక సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకుని తల్లిదండ్రులను కలపాలని చిన్నారులు వేడుకున్నారు. శాంతియుతంగా డీఎస్సీ కార్యాలయం ముందు మౌనదీక్ష చేపట్టిన ఉపాధ్యాయులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. అనేకమంది మహిళా ఉపాధ్యాయులను ఈడ్చుకుంటూ తీసుకెళ్లి పోలీసు వాహనాల్లో ఎక్కించారు. 13 జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలని స్పౌజ్ ఫోరం అధ్యక్షులు వివేక్, కోకన్వీనర్ నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత జనవరిలో కేవలం 615 స్కూల్ అసిస్టెంట్ స్పౌజ్ బదిలీలు మాత్రమే చేపట్టారని గుర్తు చేశారు. ఇంకా 1,500 మంది ఎస్జీటీలు, భాషా పండితులు, పీఈటీలు, స్కూల్ అసిస్టెంట్ స్పౌజ్ బదిలీలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మనసుతో వీలైనంత త్వరగా ఉపాధ్యాయ దంపతుల బదిలీలను చేపట్టాలనీ, ఒకే జిల్లాకు చేర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపు ఈ సమస్యకు పరిష్కారం మార్గం చూపకుంటే మరిన్ని నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు త్రివేణి, అర్చన, మమత, అజార్, సుల్తానా, సౌజన్య రాజేశ్వరి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు. 13 జిల్లాల ఉపాధ్యాయ దంపతుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన ఉపాధ్యాయుల అరెస్టును వారు ఖండించారు.

ఓటమి భయంతోనే జగన్ కుట్రలు

- వైసీపీ ప్రభుత్వానికి పుట్టగతులుండవు
- సత్యమేవజయతే దీక్షకు సంఘీభావం
- పనబాక లక్ష్మి, మురళీమోహన్, కాసాని హాజరు

నవతెలంగాణ-హైదరాబాద్

అహర్నిశలు రాష్ట్రం కోసం, దేశం కోసం, ప్రజా శ్రేయస్సు కొరకు పాటు పడుతున్న చంద్రబాబును అక్రమ కేసుల పేరుతో అరెస్ట్ చేయడం దుర్మార్గమని తెలుగుదేశం నేతలు విమర్శించారు. విజన్ 2047తో దేశాభివద్ధి కోసం కష్టపడే నాయకుడు చంద్రబాబు అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా గాంధీ జయంతి నేపథ్యంలో రాజమండ్రి జైలులో చంద్రబాబు, రాజమండ్రిలో నారా భువనేశ్వరి, ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ "సత్యమేవ జయతే" పేరుతో నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దీక్షలకు సంఘీభావంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపు మేరకు సోమవారం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షలో ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ చంద్రబాబు, నారా లోకేష్ ప్రజలలోకి వెళ్లి పాదయాత్ర, సభలు నిర్వహిస్తుంటే లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా రావడాన్ని తట్టుకోలేని సైకో జగన్ ఈ అక్రమ అరెస్టు చేశారని విమర్శించారు. ఆకాశంపై ఉమ్మి వేస్తే అది మనపైనే పడుతుందనే సంగతిని జగన్ గుర్తెరగాలని అభిప్రాయపడ్డారు. ఈ దీక్షకు మద్దతుగా మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, సినీ నటులు మురళీమోహన్ తదితరులు సంఘీబావం తెలిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వంకు, నారా, నందమూరి కుటుంబ సభ్యులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్ గౌడ్, బంటు వెంకటేశ్వర్లు, సామ భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నిజమైన వేళ..

- దేశంలో ఎక్కడైనా ఉచితంగా ఇండ్లు ఇస్తున్నారా?
- నిరూపిస్తే రాజీనామా చేస్తా : మంత్రి తలసాని

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇల్లు లేని పేద ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిదేనని సంక్షేమ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ కొల్లూరులో 6,067 మంది లబ్దిదారులకు మూడో విడత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం, నార్సింగ్‌లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల నుంచి పురుడు పోసుకుందే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అని తెలిపారు. అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అన్నారు. దేశంలో ఎక్కడైనా ఉచితంగా ఇండ్లు ఇస్తున్నారా.. నిరూపిస్తే వెంటనే తర పదవికి రాజీనామా చేస్తానని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. లక్ష ఇండ్లు నిర్మించామని.. అవసరమైతే మరో లక్ష ఇండ్లను నిర్మిస్తామని తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు.



పేదలు ఆత్మగౌరవంతో జీవించాలి.. : మేయర్

పేదలు గొప్పగా, ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం, నార్సింగ్‌లో ఇండ్ల పట్టాలను 356 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో లక్ష ఇండ్లు నిర్మించినట్టు చెప్పారు. గత ప్రభుత్వ కాలంలో నిర్మించిన గృహాలకు లబ్దిదారుల 10 శాతం నిధులు పెట్టుబడి పెట్టారన్నారు. తమ ప్రభుత్వం మాత్రం లబ్దిదారుల వాటా లేకుండా ఉచితంగా ఇండ్లను అందజేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో సుమారు 44 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసినట్టు తెలిపారు. నాలుగో విడతలో మరో 17,864 ఇండ్లు పంపిణీ చేస్తామన్నారు. ఈ ఇండ్లను లబ్దిదారులు ఎవరికైనా అమ్మినా.. ఎవరన్నా కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మల్టీజోన్-2లో పదోన్నతులు, బదిలీలను పున : ప్రారంభించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మల్టీజోన్-2 పరిధిలో నిలిచిపోయిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను పున్నప్రారంభించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అర్హతగల స్కూల్ అసిస్టెంట్లకు హెచ్ఎం పదోన్నతులు కల్పించిన తర్వాత స్కూల్ అసిస్టెంట్ల బదిలీలను నిర్వహించాలని కోరింది. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య అధ్యక్షతన వర్చువల్ పద్ధతిలో సోమవారం నిర్వహించారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ఒక ప్రకటన విడుదల చేశారు. మల్టీజోన్-1 పరిధిలో పదోన్నతులు చేపట్టారనీ, మల్టీజోన్-2 పరిధిలో నిలిచిపోవటం వల్ల అర్హత కలిగిన సీనియర్ ఉపాధ్యాయులు నిస్పృహ చెందుతున్నారని తెలిపారు. తక్షణమే మల్టీజోన్-2లో హెచ్ఎం పదోన్నతులను చేపట్టాలని డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు విద్యాశాఖలో పెను సంక్షోభాన్ని సృష్టించాయని పేర్కొన్నారు. 2010, ఆగస్టు 23 కంటే ముందుగా సర్వీసులో చేరిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చినందునే 2012 డీఎస్సీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులు టెట్ రాయాలన్న ఆలోచన కూడా చేయలేదని తెలిపారు. ఇప్పుడు హఠాత్తుగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికి టెట్ తప్పనిసరి చేయటం అన్యాయమని విమర్శించారు. పదోన్నతులకు మినహాయింపును కొనసాగించాలనీ, వీలుకాని పక్షంలో వచ్చే ఐదేండ్లలో టెట్ పాస్ కావాలనే షరతుతో ఇతర అర్హతలు కలిగిన ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు ఇవ్వాలని సూచించారు. అవసరమైతే ఆ మేరకు హైకోర్టు అనుమతి తీసుకోవాలని కోరారు. జీవోనెంబర్ 15, 110 ద్వారా స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేసిన 10,479 భాషాపండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులకు హైకోర్టు తీర్పు ప్రకారం ప్రస్తుత షెడ్యూల్‌లోనే పదోన్నతులు కల్పించాలని తెలిపారు. అప్‌గ్రేడ్ అయిన పోస్టుల్లో పదోన్నతి రాకుండా మిగిలిపోయిన భాషాపండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు సమాన సంఖ్యలో ఎస్జీటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా అప్‌గ్రేడ్ చేసి సవరించిన సర్వీసు నిబంధనల జీవో నెంబర్ రెండు, మూడు ప్రకారం భాషాపండితులకు, జీవోనెంబర్ తొమ్మిది, పది ప్రకారం పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

మల్టీజోన్-2లో ఎస్ఏలకు పదోన్నతులివ్వాలి

- టీఎస్‌జీహెచ్ఎంఏ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మల్టీజోన్-2 పరిధిలో వెంటనే కోర్టు కేసులు పరిష్కరించి స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు (జీహెచ్ఎం) పదోన్నతులు ఇచ్చేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం (టీఎస్‌జీహెచ్ఎంఏ) డిమాండ్ చేసింది. సోమవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. తాత్కాలిక ప్రయోజనాలతో ఎప్పటికప్పుడు జీవోలను విడుదల చేయడం ద్వారా విద్యావ్యవస్థ స్తంభించిపోయే పరిస్థితి, న్యాయపరమైన చిక్కులు ఏర్పడుతున్నాయని తెలిపారు. వాటిని అధిగమించడానికి శాశ్వతమైన సర్వీసు నిబంధనలను రూపొందించి అమలు చేయాలని కోరారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా వివిధ శాఖలను పునర్వ్యవస్థీకరించిన మాదిరిగా విద్యాశాఖను పునర్వ్యవస్థీకరించాలని సూచించారు. నూతనంగా పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులకు సీసీఏ నిబంధనలు, సర్వీసు నిబంధనలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు.

స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు కేటాయించాలి : ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద 2021, జనవరిలో తెచ్చిన 317 జీవో అమలు చేయడం వల్ల చాలా మంది ఉపాధ్యాయులు వారి స్థానికతను కోల్పోయి వివిధ జిల్లాలకు కేటాయించబడ్డారని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగానే భార్యాభర్తలైన ఉద్యోగులు ఒక్కొక్కరూ ఒక్కో జిల్లాకు వెళ్లారని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనివల్ల కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వచ్చిందని తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని నష్టపోయిన ఉపాధ్యాయులను వారి స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన స్పౌజ్ టీచర్లను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు.

ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా మ్యానిఫెస్టో

- కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్ శ్రీధర్‌బాబు

నవతెలంగాణ- ఆదిలాబాద్ రూరల్

క్షేత్ర స్థాయిలో ఆయా వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా మ్యానిఫెస్టో రూపొందించాలన్న అధిష్టానం సూచన మేరకు జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆయన అధ్యక్షతన సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మ్యానిఫెస్టో కమిటీ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా, కుల, కార్మిక సంఘాలు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యావంతులు, విశ్రాంత ఉద్యోగులు, మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తరగతుల వారు పాల్గొన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ ఆధ్వర్యంలో 6 గ్యారెంటీ హామీలతో పాటు యువత, రైతు డిక్లరేషన్లను ఇది వరకే ప్రకటించామన్నారు.

మహిళా ఐక్య ప్రతిఘటన తప్పదు

- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళా రిజర్వేషన్ అమలులో జాప్యం చేస్తే ప్రభావవంతమైన మహిళా ఐక్య ప్రతిఘటన తప్పదని బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని భారత జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి హెచ్చరించారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించాలని సమాఖ్య జాతీయ సమితి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పార్లమెంట్ ఉభయసభలు ఏకగ్రీవంగా ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని డీలిమిటేషన్, జనాభా గణన పేరుతో మోడీ ప్రభుత్వం జాప్యం చేయడం పలు అనుమానాలకు దారితీస్తున్నదన్నారు. తక్షణమే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఆమోదించిన చట్టాన్ని ఏడేండ్ల తర్వాత అమల్లోకి వచ్చే చట్టం ప్రపంచంలోనే ఎక్కడలేదని విమర్శించారు. తెలంగాణ శ్రామిక ఫోరం కన్వీనర్ పి. ప్రేమ్ పావని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కార్మికులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.సీఎం కేసీఆర్ తక్షణమే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ ఛాయాదేవి, సహాయ కార్యదర్శి ఫైమిద తదితరలు పాల్గొన్నారు.

సంపాదకీయం

మాయ మాటలు

ప్రధాని మోడీ ఆదివారం మహబూబ్‌నగర్ సభలో తెలంగాణకు మరోసారి పసుపుబోర్డును వాగ్దానం చేశారు! పసుపుబోర్డు రైతులకు ఎంతో ఉపయోగమని తెలియజేశారు. ఉపయోగం కాబట్టే పసుపుబోర్డును డిమాండ్ చేస్తూ 2019 పార్లమెంటు ఎన్నికల సమయంలో నిజామాబాద్ లోక్‌సభ స్థానానికి వందలాది మంది రైతులు నామినేషన్ వేశారు. అప్పుడు మాటిచ్చారు మరిచిపోయారు. ఇప్పుడు కొత్తగా సెలవిచ్చారు. ఎంతైనా మోడీగారు కదా... వారికే చెల్లింది. ములుగులో తొమ్మిది వందల కోట్ల రూపాయలతో కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయాన్ని నిర్మించబోతున్నట్టు కూడా ప్రకటించారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రకటించిన వరాలనే ఈ ఎన్నికల ముందు ప్రకటించారు. హామీల అమలులో వీరి చిత్తశుద్ధికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి...పసుపు బోర్డు తెస్తానని బాండ్ పేపర్‌తో నమ్మబలికి గెలిచిన బీజేపీ అభ్యర్థి అరవింద్ ఆ తర్వాత ఆ ఊసే ఎత్తలేదు. రైతులు ఎన్ని ఆందోళనలు చేసినా ఈ ఐదేండ్లలో పసుపు బోర్డు గురించి ఏ దశలోనూ ప్రధాని సైతం పార్లమెంటులో ప్రకటన చేయలేదు. తీరా ఐదేండ్ల తర్వాత ఇప్పుడు ఎన్నికల ముందు పసుపు బోర్డు ఏర్పాటు అనేది కొత్త అంశం అన్నట్టుగా రాగాలు తీయడం విడ్డూరం. పసుపుబోర్డు, గిరిజన విశ్వవిద్యాలయం గతంలోనే కేంద్రం ఆమోదించింది, కానీ ఇప్పటివరకు అమలు చేయకపోగా రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఆలస్యం అయిందని, లేకపోతే ఎప్పుడో నిర్మించేవారమని ప్రధాని చెప్పడం మరింత ఆశ్చర్యానికి గురి చేస్తోంది. వాస్తవానికి గిరిజన విశ్వవిద్యాలయం రాష్ట్ర విభజన చట్టంలోనే ఉంది. అయినా ఆచరణకు నోచుకోలేదు. ఇదంతా మరిచి కొత్తగా హామీ ఇవ్వడం ప్రజల్ని వంచించడమే.

> తాను చేసిన వాగ్దానాలు శుద్ధమైనవని, ప్రతిపక్షాలవి మాత్రం బూటకపు హామీలంటూ తనకు తానుగా కితాబులు ఇచ్చుకోవడం మరోసారి పీఠమెక్కడానికి మోడీ తెగ ప్రయాస పడుతున్నారు. అందులో భాగమే ఈ వాగ్దానాలు. ఎన్నికల సమయంలో ఓటర్లు రాజకీయ పార్టీల కదలికలు, హామీల పట్ల అప్రమత్తంతో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశభవిష్యత్తు నిర్ణయించే అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకూడదు.




వివిధ సందర్భాలలో మోడీ ఇచ్చిన హామీలెన్నో అటకెక్కాయని చెప్పడానికి బోలెడు ఉదాహరణలు ఉన్నాయి. 2019 ఎన్నికలకు ముందు విశాఖకు రైల్వేజోన్ ఇస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటివరకు అడుగుపడలేదు. ఏపీకి అద్భుతమైన రాజధానిని నిర్మించి ఇస్తామని అమరావతి శంకుస్థాపనకు హాజరయ్యారు. ఇప్పుడు దాని పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది. అంతెందుకు... తెలంగాణకు ప్రకటించిన కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కూడా దిక్కులేదు కదా..! పైగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మోడీకి మించిన వారు లేరంటూ భజన బృందాల ఊకదంపుడు. 'మోడీ హామీ ఇచ్చాడంటే అది నెరవేరినట్టే.. ఇందుకు నిదర్శనం ఏన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందింది కదా' అని గొప్పలు పోతున్నారు. ఆమోదం పొందినా అది ఇప్పట్లో అమలులోకి వచ్చేది కాదనేది అందరికీ తెలిసిందే.

అడ్డంకులను సృష్టించింది బీజేపీ ప్రభుత్వమే. ఎప్పుడో అమలులోకి వచ్చే మహిళా బిల్లును ఆమోదించడంలోని పరమార్థమేమిటో తెలియనిదేమి కాదు. అయితే తాను అధికారంలోకొస్తే నల్లధనం వెలికితీస్తామని, ప్రతి పౌరుడి ఖాతాలో రూ. పదిహేను లక్షలు వేస్తామని, ఏటా రెండు కోట్ల కొలువు ఇస్తామని... ఇలా చెప్పుకుంటే పోతే ఎన్ని హామీల మూటలో..! ఇచ్చే అనేక హామీలు నెరవేరలేదన్న వాస్తవం ఆయనకు తెలియంది కాదు. చాలా హామీలు నెరవేర్చేవి కావని కూడా ఆయనకు తెలుసు. తెలియాల్సింది ప్రజలకే. అయినప్పటికీ ఆయన అనేక హామీలు ఇస్తూ ఓట్లు దండుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. రైతుల కోసం తమ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పుకుంటున్న మోడీ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని చెప్పకపోవడంలో ఆంతర్యమేంటనేది ప్రశ్న. వాస్తవానికి మోడీ నిన్నటిరోజున మహబూబ్‌నగర్ వేదికగా పర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన ప్రారంబోత్సవాలు, శంకుస్థాపనలు చాలావరకు పాతవే. మోడీ వచ్చిన కొత్తలో పీఎం ప్రమాణ్, పీఎం ఉష, పీఎం ఆవాస్ యోజన వంటి ప్రధానమంత్రి పేరుతో ప్రకటించిన పథకాలు బోలెడు ఉన్నాయి. వీటిలో చాలా వరకూ ఇప్పుడు మనుగడలో లేవు. 'నమామి గంగ' వంటి పథకాలు పనులు తొమ్మిదేండ్లు గడిచినా ఎప్పటికి పూర్తవుతాయనేది చెప్పడం కష్టం. తాను చేసిన వాగ్దానాలు శుద్ధమైనవని, ప్రతిపక్షాలవి మాత్రం బూటకపు హామీలంటూ తనకు తానుగా కితాబులు ఇచ్చుకోవడం మరోసారి పీఠమెక్కడానికి మోడీ తెగ ప్రయాస పడుతున్నారు. అందులో భాగమే ఈ వాగ్దానాలు. ఎన్నికల సమయంలో ఓటర్లు రాజకీయ పార్టీల కదలికలు, హామీల పట్ల అప్రమత్తంతో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశభవిష్యత్తు నిర్ణయించే అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకూడదు.

కార్పొరేట్ల లాభాల కోసం అడవుల విధ్వంసం

ఈ మోడీ ప్రభుత్వం నిరంతరం కార్పొరేట్ల ప్రయోజనాలను నెరవేర్చడం కోసం పనిచేస్తూ వుంటుంది. ఇప్పుడు రియల్ ఎస్టేట్ రంగంలో, ఇతర రంగాల్లో ఉన్న కార్పొరేట్లు ప్రాజెక్టులు చేపట్టి లాభాలను పిండుకోవడం కోసం దేశంలోని విస్తారమైన అటవీ ప్రాంతాలను నాశనం చేయడానికి అనుమతిస్తోంది. అందుకోసం అటవీ సంరక్షణ చట్టానికి సవరణలు తెస్తోంది. తద్వారా ప్రభుత్వ సంరక్షణలో ఉండే కొన్ని అటవీ ప్రాంతాలను ఇకముందు అడవులుగా పరిగణించకుండా అటవీ సంరక్షణ చట్టం పరిధిలోంచి తొలగించనుంది.

1996లో సుప్రీం కోర్టు ఒక తీర్పు వెలువరించింది. దాని ప్రకారం అటవీ ప్రాంతంగా ఉన్న భూమిని, అది ఎవరి స్వాధీనంలో ఉన్నప్పటికీ, దానిని ప్రభుత్వ రికార్డుల్లో అటవీ ప్రాంతంగా నమోదు చేయకపోయినప్పటికీ, ప్రభుత్వం సంరక్షిం చాల్సిందే. ప్రభుత్వ రికార్డులు అటవీ ప్రాంతాలను నమోదు చేయడంలో ఘోరంగా వెనుకబడ్డాయి. అడవి అనే నిర్వచనమే చాలా అస్పష్టంగా ఉంది. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. అందువలన సుప్రీం కోర్టు ప్రతీ రాష్ట్రంలోనూ ఒక నిపుణుల కమిటీని నియమించాలని, రికార్డుల్లో లేని అన్ని అటవీ ప్రాంతాలనూ గుర్తించాలని, వాటన్నింటికీ అధికారికంగా అటవీ ప్రాంతాలుగా గుర్తింపునివ్వాలని, అప్పుడే వాటిని చట్ట ప్రకారం సంరక్షించడం సాధ్యపడుతుందని ఆ తీర్పులో ఆదేశించింది. ఈ తీర్పు వచ్చిన 18 సంవత్సరాల తర్వాత కూడా, అంటే 2014 నాటికి కూడా హర్యానా, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర వంటి పలు రాష్ట్రాల ప్రభుత్వాలు అటవీ ప్రాంతాలను గుర్తించడానికి కాని, వాటిని ప్రభుత్వ రికార్డులలో తగు విధంగా నమోదు చేయడానికి గాని ఏ విధమైన చర్యలూ తీసుకోలేదు. ఈ సంగతి ఒక పాత్రికేయుల బృందం చేసిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ లొసుగుని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటోంది. ఏకంగా చట్టానికే సవరణలు తెచ్చి రికార్డులకెక్కని అటవీ భూములకు ప్రభుత్వ సంరక్షణ లేకుండా చేస్తోంది.



ప్రభాత్ పట్నాయక్

ఇది సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమే. నిజానికి కేంద్రం ఇంతవరకూ సుప్రీంకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేసిన రాష్ట్రాలను హెచ్చరించి ఆ తీర్పు అమలు జరిగేలా చూసి వుండాలి. లేదా కేంద్ర ప్రభుత్వమే ఒక నిపుణుల కమిటీని నియమించి అన్ని రాష్ట్రాలలోనూ నమోదు కావలసిన అటవీ ప్రాంతాలను గుర్తించి అవి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయాలని ఆ యా రాష్ట్రాలను ఆదేశించి వుండాల్సింది. అలా చేయకపోగా, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వాన్ని సాకుగా తీసుకుని సుప్రీం కోర్టు తీర్పునే రద్దు చేసేలా చట్ట సవరణకు సిద్ధం కావడం మోడీ ప్రభుత్వ తెంపరితనానికి నిదర్శనం.సుప్రీంకోర్టు ఉత్తర్వుల కారణంగా తమ నిర్వహణలో ఉన్న తోటలను కూడా అడవులుగా గుర్తించే అవకాశం ఉందని ప్రయివేటు యజమానులు భయపడుతున్నారని, తమ భూములను తమకు నచ్చిన విధంగా వినియోగించుకునే హక్కు కోల్పోతామని వారు భావిస్తున్నారని, అందువలన ప్రయివేటు తోటల విస్తరణ ఆగిపోయిందని, దాని ఫలితంగా పచ్చదనం దెబ్బ తింటోందని, ప్రయివేటు యజమానుల భయాలను పోగొట్టి పచ్చదనాన్ని విస్తరించడానికే ఈ సవరణ తీసుకొస్తున్నామని కేంద్ర పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్ తమ చర్యను సమర్థించుకున్నారు.

> నల్ల వ్యవసాయ చట్టాలు ఈ లక్ష్యం కోసమే రూపొందాయి. తమ తమ స్వంత వినియోగం కోసం గాని, ఎఫ్‌సిఐ ద్వారా దేశ ఆహార అవసరాలను తీర్చడం కోసం గాని ప్రధానంగా పంటలు పండించే చిన్న రైతుల నుండి భూమి కార్పొరేట్ల పరం చేసి సంపన్న పెట్టుబడిదారీ దేశాల అవసరాలను తీర్చే వాణిజ్య పంటలు పండించడానికి ఆ చట్టాలు తోడ్పడతాయి. ఇప్పుడు అటవీ సంరక్షణ చట్టానికి చేస్తున్న సవరణ కూడా అటవీ భూముల వినియోగాన్ని మార్చి స్వదేశీ, విదేశీ సంపన్నుల అవసరాల కోసం మళ్లించడానికే ఉపయోగపడుతుంది.

ఇది అందరినీ తప్పుదోవ పట్టించే వాదన. మొదటి విషయం: అడవుల, తోటల విస్తీర్ణం పెరగకపోడానికి ఒక కారణాన్ని అది ముందుకు తెచ్చింది. తోటలు పెంచుతున్న, పెంచాలని అనుకుంటున్న ప్రైవేటు యజమానుల మనసుల్లో భయాలు ఏర్పడ్డాయన్నదే ఆ కారణం. అటువంటిది వాస్తవంగా ఉందో, లేదో, ఉంటే ఎక్కడెక్కడ, ఎవరెవరికి ఉందో చెప్పగల గణాంకాలు ప్రభుత్వం దగ్గర ఉండాలి. దానిమీద ఎటువంటి స్వతంత్ర అధ్యయనమూ లేదు, ఆధారాలూ లేవు. రెండవ విషయం: ఒకవేళ ప్రైవేటు యజమానులకు ఆ విధమైన భయాలు నిజంగా ఉన్నా, అడవులకు, తోటలకు మధ్య తేడాను స్పష్టంగా తెలియజెప్పే విధంగా నిర్వచించడమే దానికి పరిష్కారం ఔతుంది. అలా చేయడం పోయి ఏకంగా చట్టాన్నే మార్చేయవలసిన అగత్యం ఏముంది? ఇక్కడ ప్రభుత్వ ఉద్దేశ్యం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. అడవీ ప్రాంతాలను సంరక్షించడం కాదు దాని లక్ష్యం. విస్తారమైన అటవీ ప్రాంతాలను వ్యాపారానికి అనువుగా మార్చివేయడమే.

అలా గనుక జరిగితే పర్యావరణానికి కలిగే నష్టం అపారంగా ఉంటుంది. ఇప్పటిదాకా, దేశంలో అటవీ భూముల విస్తీర్ణం వాస్తవంగా ఎంత ఉందో ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు. అందులో ఎంతమేరకు ఇప్పుడు వ్యాపారానికి అనువుగా మార్చబోతున్నారో అంచనా వేయడం సాధ్యం కావడం లేదు. ఐతే ఈ రంగంలోని నిపుణులు మాత్రం గణనీయమైన అటవీ ప్రాంతాన్ని కోల్పోనున్నామని హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు హర్యానా రాష్ట్ర పరిధిలోకి వచ్చే ఆరావళీ పర్వత శ్రేణికి చెందిన అటవీ ప్రాంతం అధికారికంగా అడవిగా నమోదు కాలేదు. ఆ ప్రాంతం దేశ రాజధానికి దగ్గర్లో ఉంది. అందుచేత ఆ ప్రాంతంమీద చాలామంది రియల్టర్ల కన్ను పడింది. ఇప్పుడు ఆ ప్రాంతాన్ని వ్యాపారాలకు వినియోగించడం జరిగితే దేశ రాజధాని ప్రాంతంలో అత్యంత ఆవశ్యమైన పచ్చదనం కాస్తా కనుమరుగౌతుంది. పర్యావరణానికి కలిగే అపార నష్టంతోపాటు ఆ అడవుల మీద ఆధారపడి తమ జీవనాన్ని కొనసాగిస్తున్న ప్రజల గతి ఏమౌతుంది? అడవుల్లో చిన్న తరహా అటవీ ఉత్పత్తులను సేకరించి తమ జీవనాన్ని వెళ్ళదీస్తున్నవారు చాలామంది ఉన్నారు. ఆ అడవులు ధ్వంసం అయితే వారి జీవనోపాధి ఏమౌతుంది? వారికి ప్రభుత్వం ఏ ప్రత్యామ్నాయాన్నీ చూపించకుండా అడవులను ధ్వంసం చేయడానికి అనుమతిస్తే అది వారందరి జీవితాలనూ నాశనం చేయడమే ఔతుంది. ఉమ్మడి సంపదను కొందరు కొల్లగొట్టి పోగేసుకునే "ఆదిమ సంచయం" ఫలితంగా అనేకుల జీవితాలు విధ్వంసం అవుతాయని మార్క్స్ చెప్పాడు. ఇప్పుడు అదే జరుగుతోంది. పలు దళిత, గిరిజన సంఘాలు మోడీ ప్రభుత్వం ప్రతిపాదించిన చట్ట సవరణను బలంగా వ్యతిరేకించడంలో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు.

అటవీ భూములను ప్రయివేటీకరించే ఈ ప్రయత్నం ఒక పెద్ద సవాలును ముందుకు తెచ్చింది. అది కేవలం అడవీ భూములకు సంబంధించినదే కాదు, మొత్తం భూమికి సంబంధించినది. మన దేశంలో భూమి కొరత చాలా ఉంది. అంతే కాదు, ఆ కొరతను భర్తీ చేయడం కూడా అసాధ్యం. అటువంటప్పుడు ఆ పరిమితమైన భూమిని ఏ విధంగా వినియోగిస్తున్నారు అనేది ఉపాధి, ఆహార భద్రత, తదితర సామాజిక లక్ష్యాలపై ప్రభావం చూపుతుంది. ఆ లక్ష్యాలను సాధించడంలో భూమి వినియోగం కీలకం ఔతుంది. అందుచేత అటువంటి కీలకమైన భూమి వినియోగాన్ని ప్రయివేటు వ్యక్తుల ఇష్టాలకు వదిలిపెట్టకూడదు. భూమిని మొత్తంగా సమాజపరం చేయలేకపోవచ్చు. కాని భూ వినియోగాన్ని మాత్రం సామాజికంగా నియంత్రించాల్సిందే. వరిసాగులో ఉన్న భూములను ఇతరత్రా వినియోగించడాన్ని నియంత్రిస్తూ కేరళ రాష్ట్రంలో చేసిన చట్టం వెనుక ఉన్న తర్కం ఇదే. దీనర్థం ఏమిటి? ఒకరివద్ద నుండి మరొకరు కొంత భూమిని కొంటున్నప్పుడు ఆ లావాదేవీని అనుమతించాలంటే ఒక షరతు విధించాలి. ఆ భూమి చేతులు మారాక దాని వినియోగం మారితే (పంట పొలంగా ఉన్నది కాస్తా ఇళ్ళ నిర్మాణానికో, ఫ్యాక్టరీ కట్టడానికో ఉపయోగిస్తే) అలా మారిన వినియోగం సమాజానికి ఆమోదయోగ్యంగా ఉండాలి అన్నదే ఆ షరతు. ఈ సూత్రాన్ని అనుసరించే 1996 లోసుప్రీం కోర్టు అటవీ భూములను వేరే విధంగా వినియోగించడాన్ని నిరోధిస్తూ తీర్పు చెప్పింది. పర్యావరణ రక్షణ దృష్ట్యా, స్వేచ్ఛా మార్కెట్ (కార్పొరేట్లను) కార్యకలాపాలను నియంత్రించడం అవసరమేనని అందరూ ఒప్పుకుంటారు. కాని మొత్తం సమాజం ప్రయోజనాలను కాపాడాలంటే ప్రయివేట్ కార్పొరేట్ల ప్రయోజనాలను నియంత్రించాల్సిందే అన్న సాధారణ సూత్రంలో ఇదొక అంతర్భాగమేనని అందరూ గమనించాలి. ప్రస్తుతం మన దేశంలో భూ వినియోగం విషయంలో ప్రయివేట్ కార్పొరేట్ల ప్రయోజనాలు సామాజిక ప్రయోజ నాలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయి. ఇప్పుడు రియల్ ఎస్టేట్ మార్కెట్ అవసరాల కోసం, గోల్ఫ్ కోర్సుల కోసం చాలా ఎక్కువమంది పేదలు నివసిస్తున్న భూములను ఖాళీ చేయిస్తున్నారు. స్వల్ప సంఖ్యలో ఉండేవారికోసం అధిక సంఖ్యాకుల ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారు.



ఇప్పుడు దేశంలో భూ వినియోగాన్ని సామాజిక ప్రయోజనాల దృష్ట్యా నియంత్రించడానికి ఏ విధమైన పద్ధతులను ప్రవేశ పెట్టాలన్న ప్రశ్న మనల్ని వెనక్కి లాగేయకూడదు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి మార్కెట్ లో అమ్మకానికి వచ్చే ఏ భూమినైనా మొదట ఆ కార్పొరేషన్‌కే అమ్మజూపాలి అన్న నిబంధన విధించాలి. అప్పుడు ఆ కార్పొరేషన్ ఆ భూమిని కొని దానిని తిరిగి మరొకరికి అమ్మేటప్పుడు ఆ కొనుగోలుదారులు దాన్ని సామాజికంగా ఆమోదయోగ్యంగా ఉండే విధంగా వినియోగించే షరతును అమలు చేయగలుగుతుంది. లేదా, నేరుగానే ఇద్దరు వ్యక్తుల మధ్య భూ లావాదేవీ జరిగినప్పుడు దానిని కొనేవారు సామాజికంగా ఆమోదయోగ్యమైన రీతిలోనే వినియోగించాలన్న షరతును విధించవచ్చు. ఆ షరతును ఉల్లంఘిస్తే భారీ జరిమానా విధించవచ్చు. అయితే ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఇందుకు పూర్తి వ్యతిరేక దిశలో అడుగులు వేస్తోంది. మార్కెట్ అవసరాలకు (కార్పొరేట్ల అవసరాలకు) అనుగుణంగా భూ వినియోగాన్ని మార్చే పనిలో ఉంది. పెట్టుబడి ఆదిమ సంచయంతో ఇటువంటి మార్పులే జరుగుతాయి. భూమితో సహా అన్ని సంపదలూ సమిష్టిగా అనుభవిస్తున్నవిగాని, చిన్న చిన్న యజమానులు అనుభవిస్తున్నవి గాని కొద్దిమంది కార్పొరేట్ల చేతుల్లో చిక్కడమే కాకుడా, ఆ సంపదల వినియోగం తీరు కూడా మారిపోతుంది. చిన్న చిన్న రైతుల చేతుల్లో ఉండే భూమి కాస్తా కొద్దిమంది కార్పొరేట్ల పాలైతే అప్పుడు అక్కడ చిన్న తరహా ఉత్పత్తి విధానం పోయి, భారీ స్థాయి సరుకుల ఉత్పత్తి మొదలౌతుంది.

నల్ల వ్యవసాయ చట్టాలు ఈ లక్ష్యం కోసమే రూపొందాయి. తమ తమ స్వంత వినియోగం కోసం గాని, ఎఫ్‌సిఐ ద్వారా దేశ ఆహార అవసరాలను తీర్చడం కోసం గాని ప్రధానంగా పంటలు పండించే చిన్న రైతుల నుండి భూమి కార్పొరేట్ల పరం చేసి సంపన్న పెట్టుబడిదారీ దేశాల అవసరాలను తీర్చే వాణిజ్య పంటలు పండించడానికి ఆ చట్టాలు తోడ్పడతాయి. ఇప్పుడు అటవీ సంరక్షణ చట్టానికి చేస్తున్న సవరణ కూడా అటవీ భూముల వినియోగాన్ని మార్చి స్వదేశీ, విదేశీ సంపన్నుల అవసరాల కోసం మళ్లించడానికే ఉపయోగపడుతుంది. ఆ అడవుల మీద ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులను అడవికి దూరం చేస్తుంది.

(స్వేచ్ఛానుసరణ)

మత్తు ముంగిట దేశ భవిష్యత్తు!



ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశంగా దేశం విరాజిల్లుతోంది. వివిధ రంగాల్లో అభివృద్ధి మన యువత మీదనే ఆధారపడి ఉంటుంది అనేది వాస్తవం. నూతన పరిశోధనలకు, ఆవిష్కరణలకు నేటి యువత కృషి చేయవలసి ఉంటుంది. ఆ విధంగా యువత పురోగతి సాధించాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ విద్య వైద్యం అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ప్రతీ ఒక్కరూ సమాన అవకాశాలు అందిపుచ్చుకుని ముందుకు సాగాలి. ఇటువంటి మహా సంకల్పం సాధించడానికి ప్రభుత్వాలు తమ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాడంతో పాటు, కుటుంబ సభ్యులు ముఖ్యంగా తల్లిదండ్రులు పాత్ర కీలకం అని గ్రహించాలి. "మొక్కై వంగనది, మానై ఒంగునా...." అని పెద్దలు చెబుతారు. అనగా చిన్ననాటి నుంచి పిల్లలకు చదువు, సంస్కారం, మంచి అలవాట్లు, ప్రవర్తన నేర్పాలి.

అప్పుడు మాత్రమే కుటుంబాలకు, దేశానికి మంచి తరాలను అందించగలం. అయితే, ఇటీవల కాలంలో దేశంలో యువతలో చాలా మంది అనేక చెడు వ్యసనాలకు బానిలుగా మారుతూ అటు కుటుంబానికి, ఇటు దేశానికి అభివృద్ధి నిరోధకులుగా, సమాజానికి చీడ పురుగులుగా పరిణిమిస్తూ వివిధ సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతుండటం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హత్యలు, మానభంగాలు, ప్రేమ వేధింపులు కాదంటే యాసిడ్ దాడులు, మత్తులకు బానిసలు, సామాజిక మాధ్య మాల్లో విహరించడం, వివాహేతర సంబంధాలు, సైబర్ నేరాలు ఇలా అనేక విధాలుగా మునిగి తేలుతూ ఉంటున్నారు.

ముఖ్యంగా యువత మద్యం, డ్రగ్స్ మత్తులో మునిగిపోతున్నారు. మన దేశంలోకి డ్రగ్స్ ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలు నుంచి ఎక్కువ మోతాదులో చేరుతున్నాయి. పాక్, మయన్మార్ సరిహద్దు ప్రాంతాలు నుంచి ఈ డ్రగ్స్ కుప్పలు తెప్పలుగా దేశం నలుమూలల వచ్చి చేరుతూ యువతను అన్ని విధాలా నాశనం చేస్తున్నాయి. మయన్మార్‌లోని పర్వత ప్రాంతాల్లో పండిస్తున్న గంజాయి ముఖ్యంగా నల్లమందు (ఓపియం) అసోం, నాగాలాండ్, మణిపూర్, మిజోరం మీదుగా దేశంలో ప్రవేసిస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. 2018లో జరిపిన ఒక సర్వేలో దేశంలో 23.2కోట్ల మంది డ్రగ్స్‌కు బానిస అయ్యారని, వీరిలో 10-17 సంవత్సరం వయస్సు గలవారు సుమారు 1.5 కోట్ల మంది ఉన్నారు అని తెలిపింది. ఐక్యరాజ్యసమితి యు.ఎన్.ఓ.డి.సి. కూడా భారత్ యువతలోని మత్తులకు బానిసలు అవటం పట్ల తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేసింది. 2022 ఫిబ్రవరిలో నాటికి ఒక్క అసోం రాష్ట్రంలోనే 2,878 కేసులు నమోదు చేసి, 4,691 మందిని అరెస్టు చేశారంటే ఎంత దారుణంగా ఈ దందా కొనసాగుతోందో అర్థం చేసుకోవచ్చు. ఇక 2023, ఫిబ్రవరి 20వ తేదీ నాటికి 1273.65 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా మత్తు దందాలకు "గోల్డెన్ ట్రయాంగల్"గా పేరు పొందిన ఈ సరిహద్దు ప్రాంతాలు దేశ యువతకు "డెత్ ట్రయాంగల్"గా మారుతోంది.

ఇక మనదేశంలో హైస్కూల్ స్థాయి నుంచి కళాశాల విద్యార్థులు వరకూ, పల్లెటూరు నుంచి పట్టణం వరకు ఈ డ్రగ్స్ మహమ్మారి కరోనా వైరస్ కంటే వేగంగా, విస్తృతంగా వ్యాప్తి చెందుతూ దేశ యువతను కబళిస్తున్న వేళ.... అందరూ అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. డ్రగ్ పెడ్లర్స్‌పై ఉక్కుపాదం మోపాలి. సరిహద్దుల్లో నిఘా పెంచాలి. అనుమానిత విదేశీయులుపై డేగకన్నుతో పరిశీలించాలి. పబ్స్, బార్, వివిధ పార్టీల ప్రదేశాలపై నిఘా పెంచాలి. ఇటీవల కాలంలో సెల్, రకరకాల వెబ్ సైట్లు యాప్‌లు అందుబాటులోకి రావడంతో అన్ని ప్రదేశాలకు, అందరికీ ఈ డ్రగ్స్ రక రకాల మార్గాల ద్వారా సులభంగా చేరిపోతున్నాయి. అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి. పారదర్శకంగా పని చేయాలి. అప్పుడు మాత్రమే ఈ మత్తు పీడను నివారించగలం.

- రావుశ్రీ

25 వసంతాల సామాజికోద్యమ ప్రస్థానం 'కేవీపీఎస్'

వేల సంవత్సరాలుగా దళితులు ఓవైపు సామాజిక అణిచివేత, మరోవైపు ఆర్థిక దోపిడీకి గురవుతున్నారు. అట్టడుగు పొరల్లో జీవిస్తున్న వారి జీవితాల్లో నేటికీ ఆశించిన మార్పు రాలేదు. సమాజాభివద్ధికి తమ శ్రమను ధారపోస్తున్న వారికి ప్రకతి వనరుల్లో సహజ సమాన న్యాయాన్ని పొందలేకపోతున్నారు అవమానంతో పాటు ఆకలి, దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. ఈ కాలంలోనూ కులవివక్ష, అంటరానితనం పల్లెల్లో ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా నిరాటంకంగా కొనసాగుతోంది. భూమి, నీరు, గాలి, వెలుగు సమస్త ప్రజలకు సమాన హక్కుగా ఉండనంతకాలం ఈ అసమానతలు నీడలా వెంటాడుతూనే ఉంటాయి. కులవివక్ష దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు, సాంఘిక బహిష్కరణలు, కుల దురహంకార హత్యలు రాష్ట్రంలో ఏదో మూల ప్రతిరోజు దర్శనమిస్తున్నాయి. విద్యా, వైద్యం, ఉపాధి దళితులకు అందని ద్రాక్షలా మారాయి. సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాల వల్ల రిజర్వేషన్లు కోల్పోవడంతో ఉన్న కొద్దిపాటి అవకాశాలు చేజారుచున్నాయి. దళితులందరిని సంఘటితం చేయడం, విశాల ఐక్యత, పోరాడి సాధించడం అనే మౌలిక చారిత్రక అవసరంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఆవిర్భావించింది. కేవీపీఎస్ ఏర్పడే నాటికి దళితులు అనేక చీలికలు పేలికలై ఉపకులాల వారీగా సంఘాలు ఏర్పరచుకొని ఉన్నారు. ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ అనుకూల, వ్యతిరేక విషయాల చుట్టూ తిప్పుతూ కొన్ని పరిమిత లక్ష్యాల కోసం కృషి చేస్తున్నాయి. కానీ కేవీపీఎస్ మాత్రం ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన వంటి శాశ్వత లక్ష్యాలను నిర్దేశించుకుని 25 సంవత్సరాలుగా పోరాడుతూనేవుంది.

కుల వివక్షపై సమగ్ర అధ్యయనం చేయడానికి రాష్ట్రంలో సుమారు 11వేల గ్రామాల్లో వేలాదిమంది కార్యకర్తలతో సర్వే జరిగింది. ఈ క్రమంలో 'హోటల్‌లో అందరం కలిసి తింటాము. సినిమా టాకీస్‌లో, ఆర్టీసీ బస్సులో అందరం కలిసి కూర్చుంటున్నాము. ఇంకా కులవివక్ష, అంటరానితనం ఎక్కడుంది? కులాల మధ్య కొత్త పంచాయితీ పెట్టడానికి కేవీపీఎస్ ఏర్పడిందా?'అని వాదించినవారున్నారు. ఇప్పుడు దాని అవసరం ఏంటని? కూడా కొందరు చర్చోపచర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో జరిగిన సర్వేల్లో చాలా హృదయ విదారకర సంఘటనలు వెలుగు చూశాయి. దళితులను ఊరు ఉమ్మడి బావిలో నీళ్ల తోడుకోనివ్వరు. హోటల్‌ల రెండుగ్లాసుల పద్ధతి అవలంబించడం, క్షవరం చేయకపోవడం, బట్టలుతకపోవడం, రచ్చబండలపై కూర్చొనివ్వకపోవడం ఇవి వేళ్లానుకున్న కులవివక్షకు రూపాలు. ఇంకా అగ్రకులాల వీధుల్లోకి రానియ్యరు. దొరలు ఎదురొస్తే తలవంచి నమస్కరించాలి. పండగలు, ఉత్సవాల్లోనూ వివక్షే ఉండేది. దసరా పండుగ రోజు జమ్మి ఆకు ముందు తీసుకుంటే భౌతిక దాడులు చేస్తారు. బోనాలు చివరికి చెల్లించాలి. బోనం బయటనే చెల్లించుకోవాలి. గుడిలోకి రానివ్వరు. ఎస్సీ డ్వాక్రా గ్రూపు మహిళలు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండితే పెత్తందారుల పిల్లలు తినరు. ఎస్సీలకు చివరికి కాష్టం దగ్గర వివక్ష ఉండేది. శ్మశాన స్థలం ఉండదు ఇతర కులాల వారిని పెట్టే చోట ఎస్సీల శవాలను పూడ్చుకొనివ్వరు. ఇటువంటి కులవివక్ష అంటరానితనంపై కేవీపీఎస్ దశలవారీ పోరాటాలు చేసింది ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. కులవివక్ష రూపాలపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో ప్రత్యేక కమిషన్ వేయాలని పోరాడింది. నాడు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద వేలాదిమందితో భారీ ధర్నా నిర్వహించింది పోలీసులు లాఠీచార్జి, భాష్పవాయువుతో తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించారు. అసెంబ్లీలో నాటి సీపీఐ(ఎం) పక్ష నేత, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పాటూరి రామయ్య ఒత్తిడి చేయడం, బయట జరిగిన ప్రజా ఆందోళనకు ప్రభుత్వం దిగొచ్చి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ రాష్ట్రమంతటా తిరిగి 62 కుల వివక్ష రూపాలను గుర్తించి ప్రభుత్వానికి 105 సిఫారసులు చేసింది. 17 రకాల జీవోలు సాధించబడి కమిషన్‌కు చైర్మెన్ సభ్యులను నియమించాలని, నిధులు కేటాయించాలని అనేక ఉద్యమాలు చేసి విజయం సాధించింది.

అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా అందరినీ ఐక్యం చేయడంతో పాటు పూలే, అంబేద్కర్ జయంతులు వర్ధంతుల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సామాజిక చైతన్య యాత్రలు, అంబేద్కర్ పూలే జన జాతరలు, సామాజిక ఆర్థిక సమస్యలపై సెమినార్లు, చర్చాఘోష్టులు, రౌండ్‌టేబుల్ సమావేశాలు, సదస్సులు నిర్వహిస్తూ దళితుల్లో చైతన్యానికి కేవీపీఎస్ నిరంతరం శ్రమించింది. అంబేద్కర్ మహారాష్ట్రలోని మహర్ పట్టణంలో చౌదారి చెరువు మంచినీళ్ల పోరాట స్ఫూర్తితో, నాసిక్ కాలారం దేవాలయ ప్రవేశం కోసం సాగిన పోరాటాల వలె నాటి కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీల నాయకత్వంలో 2007లో రంగారెడ్డి జిల్లాలో సామాజిక చైతన్య సైకిల్ యాత్ర సాగింది. 20 మండలాలు 152 గ్రామాలు, 1200 కిలోమీటర్లు, మొత్తంగా14 రోజులు పాటు జరిగింది 69 గ్రామాల్లో అనేక రూపాల్లో కొనసాగుతున్న కులవివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటనలు జరిగాయి. హోటల్‌లో ఉన్న రెండు గ్లాసుల్ని ధ్వంసం చేసి ఒకే గ్లాసు పెట్టడం, ఊరుమ్మడి బావిలో నీళ్ల తోడుకోవడం, దేవాలయాల ప్రవేశాలు, క్షవరం చేయించడం వంటి అనేక ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించింది. 2008లో భావసారుప్యత కలిగిన సంఘాలన్నింటినీ ఐక్యం చేసి రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించింది. సుమారు 78 సంఘాలు ప్రత్యక్షంగా, రాష్ట్రవ్యాప్తంగా వివిధ మండలాల్లో 813సంఘాలు రాష్ట్ర జాతాల్లో పాల్గొన్నాయి రాష్ట్రవ్యాప్తంగా 836 గ్రామాలు 50 వేల కిలోమీటర్లు ఈ జాతాలు పర్యటించాయి. 4420 కేంద్రాల్లో వివక్ష రూపాల పై ప్రతిఘటనలు జరిగాయి. ఖమ్మం జిల్లాలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు తమ్మినేని వీరభద్రం నేతత్వంలో సాగిన సైకిల్ యాత్ర 76 రోజులపాటు 2500 కిలోమీటర్లు 46 మండలాలు 521 గ్రామాల్లో సాగింది.

దళితులు చనిపోతే తమ శవాలను పూడ్చుకునే ఆరడుగుల స్థలం కూడా లేక నానా ఇబ్బందులు పడ్డారు. గ్రామాల్లోని ప్రతి దళితవాడకు శ్మశాన స్థలం ప్రభుత్వమే కేటాయించాలని కోరుతూ దశలవారీ పోరాటాలు నిర్వహించింది. మండల ధర్నాలు, కలెక్టరేట్ల ఎదుట ఆందోళనలు నిర్వహించింది. అగ్రకులాల శవాలను పూడ్చుకునే శ్మశాన స్థలాల్లో ఎస్సీల శవాలను సమాధి చేయనివ్వరు. కొన్ని గ్రామాలలో దళితులకు శ్మశాన స్థలాలు పెత్తందారులైన రియల్టర్లు కబ్జా చేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో మూడు నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో దళితుల శవాలను తీసుకెళ్లి చెరువు కట్టలు, రైల్వే ట్రాకుల పక్కన సమాధులు చేయాల్సిన దుస్థితి. ఇది చాలా దుర్మార్గం. అందుకే ప్రతి దళితవాడకు రెండెకరాల శ్మశాన స్థలం కేటాయించాలని, ఇప్పటికే ఉన్న శ్మశాన స్థలాలకు రక్షణ కల్పించి, ఆక్రమించిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్షించాలని కోరుతూ 2008 సెప్టెంబర్ 1న శవపేటికలతో చలో అసెంబ్లీ నిర్వహించింది. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో పోలీసుల అడ్డుకోగా అక్కడే బైటాయించడంతో ఈ విషయంపై అసెంబ్లీలో చర్చిస్తామని చెప్పిన స్పీకర్, ఫ్లోర్ లీడర్ మాట తప్పారు. తిరిగి దీనిని కొనసాగింపుగా 2008 డిసెంబర్ 22న జిల్లా కలెక్టరేట్లను శవపేటికలతో ముట్టడించారు. జిల్లా కలెక్టరేట్ల ఎదుట శవాలతో కూడిన బొమ్మలను తగలబెట్టడం జరిగింది. దశలవారీ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి ప్రభుత్వ భూమి ఉన్న అన్ని గ్రామాలలో తక్షణమే రెండెకరాల శ్మశాన స్థలం కేటాయిస్తామని, ప్రభుత్వభూమి లేని చోట కొనుగోలు చేసి శ్మశాన స్థలాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. దీనికోసం జీవో నెంబర్ 1235 విడుదల చేసింది. కానీ ఆ జీవో అమలు కాకపోవడంతో జీవో అమలు కోసం కూడా అనేక పోరాటాలు సాగాయి. ఇవేకాదు కేవీపీఎస్ 25 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎక్కడ దాడులు, హత్యలు, అత్యాచారాలు జరిగినా బాధితుల పక్షాన బాధ్యతగా పనిచేసింది కేవీపీఎస్. ఈ సందర్భంగా ఉద్యమ ప్రస్థాన వేడుకలు నేడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నది. రాబోయే రోజుల్లో రాజ్యాంగం రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, సామాజిక న్యాయం వంటి లక్ష్యాల కోసం కేవీపీఎస్ పోరాడుతుంది. సామాజిక ఉద్యమాల్లో సమరశీలంగా పనిచేస్తూ ప్రత్యామ్నాయ విధానాలు, దళితుల సమగ్రాభివృద్ధి, సాధికారత సాధన కోసం ముందుకు సాగుతుంది. కులవివక్ష లేని సమాజం కోసం కేవీపీఎస్ చేస్తున్న కృషిలో ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరుతున్నాము.

> దళితులు చనిపోతే తమ శవాలను పూడ్చుకునే ఆరడుగుల స్థలం కూడా లేక నానా ఇబ్బందులు పడ్డారు. గ్రామాల్లోని ప్రతి దళితవాడకు స్మశాన స్థలం ప్రభుత్వమే కేటాయించాలని కోరుతూ దశలవారి పోరాటాలు నిర్వహించింది. మండల ధర్నాలు, కలెక్టరేట్లతో పాటు ఆందోళనలు నిర్వహించింది. అగ్రకులాల శవాలను పూడ్చుకునే శ్మశాన స్థలాల్లో ఎస్సీల శవాలను సమాధి చేయ నివ్వరు. కొన్ని గ్రామాలలో దళితులకు స్మశాన స్థలాలు పెత్తందారులైన రియల్టర్లు కబ్జా చేస్తున్నారు.

(అక్టోబర్ 01-07 వరకు కేవీపీఎస్ ఆవిర్భావ వారోత్సవాలు)

- స్కైలాబ్‌బాబు, సెల్:9177549646

అథ్లెటిక్స్‌లో అదరహో





- లాంగ్‌జంప్‌లో సోజన్‌కు సిల్వర్
- స్టీపుల్‌ఛేజ్‌లో సిల్వర్, కాంస్యం కైవసం
- మరో ఏడు పతకాలు భారత్ సొంతం

హాంగ్జౌ ఆసియా క్రీడలు 2023

నవతెలంగాణ-హాంగ్జౌ

ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో టీమ్ ఇండియా దుమ్మురేపుతోంది. వరుసగా మూడో రోజు అథ్లెటిక్స్‌లో పతకాలు వెల్లువెత్తాయి. మహిళల లాంగ్‌జంప్‌లో ఆన్సీ సోజన్ ఎడపిల్లి రజత ప్రదర్శనతో మెరిసింది. సోమవారం జరిగిన పతక పోటీలో మన లాంగ్ జంపర్ 6.63 మీటర్ల జంప్‌తో కెరీర్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. ఫైనల్లో వరుసగా 6.13, 6.49, 6.56, 6.30, 6.63 మీటర్లు జంప్ చేసింది. ఐదో ప్రయత్నంలో వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శనతో ఓవరాల్‌గా రెండో స్థానంలో నిలిచింది. సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది. చైనా అథ్లెట్ షికి 6.73 మీటర్ల జంప్‌తో బంగారు పతకం దక్కించుకుంది. భారత యువ అథ్లెట్, జూనియర్ వరల్డ్ చాంపియన్‌షిప్స్ మెడలిస్ట్ శాలిని సింగ్ పతక వేటలో నిరాశపరిచింది. ఆరు ప్రయత్నాల్లో ఉత్తమంగా 6.48 మీటర్ల జంప్ చేసి ఓవరాల్‌గా ఐదో స్థానంలో నిలిచింది. పతకానికి రెండు అడుగుల దూరంలో నిలిచిపోయింది. మహిళల 3000మీటర్ల స్టీపుల్‌ఛేజ్‌లో మన అమ్మాయిలు డబుల్ ధమాకా అందించారు. ఈ రేసులో పారుల్ చౌదరి, ప్రీతి పతకాలు సాధించారు. 9 నిమిషాల 27.63 సెకండ్లలో రేసును పూర్తి చేసిన పారుల్ చౌదరి సిల్వర్ మెడల్ కైవసం చేసుకోగా.. 9 నిమిషాల 43.32 సెకండ్లలో రేసు ముగించిన ప్రీతి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం దక్కించుకుంది. బహ్రెయిన్‌కు చెందిన అథ్లెట్ యావి విన్‌ఫ్రెడ్ 9.18.28 సెకండ్ల టైమింగ్‌తో ఆసియా క్రీడల రికార్డు నెలకొల్పి బంగారు పతకం సాధించింది. 4(400) మిక్స్‌డ్ రిలే రేసులో మన అథ్లెట్లు కదం తొక్కారు. మిక్స్‌డ్ జట్టు ఈవెంట్‌లో భారత్ నుంచి రామ్‌రాజ్ విత్య, వెంకటేశన్ సుభా (మహిళలు), రమేశ్ రాజేశ్, మహ్మద్ అజ్మల్ (పురుషులు) ట్రాక్‌పై పతక పరుగు తీశారు. 3 నిమిషాల 14.34 సెకండ్లలో రిలే రేసు ముగించిన మనోళ్లు రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. బహ్రెయిన్ గోల్డ్, కజకిస్థాన్ బ్రాంజ్ మెడల్స్ దక్కించుకున్నాయి. ఇక రిలే రేసులో తొలుత అజ్మల్ 43.14 సెకండ్లలో పూర్తి చేయగా.. విత్య రామ్‌రాజ్ 54.19 సెకండ్ల సమయం తీసుకుంది. రమేశ్ రాజేశ్ 45.77 సెకండ్లు, సుభా వెంకటేశన్ 51.24 సెకండ్లలో తమ రేసు ముగించారు.





రోలర్ స్కేటింగ్‌లో తడాఖా :

రోలర్ స్కేటింగ్‌లో భారత్‌కు రెండు పతకాలు లభించాయి. మహిళల స్పీడ్ స్కేటింగ్ 3000మీటర్ల రిలే రేసులో అమ్మాయిలు అదరగొట్టారు. 4 నిమిషాల 34.861 సెకండ్లలో రేసు పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచారు. కాంస్య పతకం సాధించి మెప్పించారు. చైనీస్ తైపీ స్వర్ణం సాధించగా, దక్షిణ కొరియా సిల్వర్ మెడల్ దక్కించుకుంది. మహిళల జట్టులో బాతుల సంజన, జగదీశ్వరన్ కార్తీక, సాధు హీరాల్, ఆరతి కస్తూరి రాజ్‌లు సమిష్టిగా రాణించారు. పురుషుల 3000మీటర్ల స్పీడ్ స్కేటింగ్‌లోనూ భారత్‌కు బ్రాంజ్ మెడల్ లభించింది. ఫైనల్లో 4 నిమిషాల 10.128 సెకండ్లలో రేసు పూర్తి చేసిన టీమ్ ఇండియా మూడో స్థానంలో నిలిచింది. 4.05.692తో చైనీస్ తైపీ స్వర్ణం, 4.05.702తో దక్షిణ కొరియా రజతం దక్కించుకున్నాయి. అర్యన్‌పాల్ సింగ్, ఆనంద్‌కుమార్, సిద్దార్థ్ రాహుల్, రాజేంద్ర విక్రమ్‌లు భారత్‌కు ఈ విభాగంలో పతకం అందించారు.

టేబుల్ టెన్నిస్‌లో కాంస్యం :

టేబుల్ టెన్నిస్‌లో భారీ అంచనాలు పెట్టుకున్న భారత్‌కు నిరాశే ఎదురైంది. తెలుగు తేజం ఆకుల శ్రీజ అంచనాలను అందుకోలేదు. వ్యక్తిగత సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో ఆకుల శ్రీజ పతకానికి దూరమైంది. మహిళల డబుల్స్‌లో సీనియర్ ప్యాడర్లు సుతీర్థ ముఖర్జీ, అహిక ముఖర్జీ జోడీ పతకం సాధించింది. సోమవారం జరిగిన సెమీఫైనల్లో నార్త్ కొరియా అమ్మాయిలు మనోళ్లపై విజయం సాధించారు. ఏడు గేముల సెమీస్ సమరంలో సుతీర్థ, అహిక గట్టి పోటీ ఇచ్చినా కాంస్యమే దక్కింది. 11-7, 8-11, 11-7, 8-11, 9-11, 11-5, 1-11తో హోరాహోరీగా సాగిన సెమీస్‌లో మనోళ్లకు నిరాశ తప్పలేదు. సెమీస్ ఓటమితో సుతీర్థ, అహిక కాంస్య పతకంతో సరిపెట్టుకున్నారు. ఫైనల్లో ఉత్తర కొరియాపై గెలుపొందిన దక్షిణ కొరియా గోల్డ్ మెడల్ సొంతం చేసుకుంది.

ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు సత్తా చాటుతున్నారు. ఆదివారం ఏకంగా 15 పతకాలు సొంతం చేసుకున్న భారత్.. సోమవారం మరో ఏడు పతకాలు ఖాతాలో వేసుకుంది. అథ్లెటిక్స్‌లో మన అథ్లెట్లు పతక వేటలో హోరెత్తిస్తుండగా.. స్కేటింగ్‌లో రెండు మెడల్స్ లభించాయి. 13 పసిడి, 24 రజత, 23 కాంస్యాలు సహా 60 మెడల్స్‌తో పతకాల పట్టికలో భారత్ నాల్గో స్థానంలో కొనసాగుతుంది.

డచ్‌తో రోహిత్‌సేన వార్మప్ నేడు



తిరువనంతపురం : ఐసీసీ 2023 ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా నేడు డచ్ జట్టును ఢీకొట్టనుంది. గువహటిలో ఇంగ్లాండ్‌తో వార్మప్ మ్యాచ్ వర్షార్పణం కాగా.. రోహిత్‌సేన నేడు కేరళ రాజధానిలో మ్యాచ్ ప్రాక్టీస్ ఆశిస్తోంది. పసికూన నెదర్లాండ్స్‌పై రెండు సార్లు ప్రపంచ కప్ విజేత టీమ్ ఇండియా నిరూపించునేది ఏదీ లేదు. కానీ కొందరు కీలక ఆటగాళ్లకు ఈ వార్మప్ మ్యాచ్ ప్రాక్టీస్‌గా పనికొస్తుంది. ఆసీస్‌తో వన్డే సిరీస్ అనంతరం రోహిత్‌సేన మళ్లీ మైదానంలో అడుగుపెట్టలేదు. అక్టోబర్ 8న చెన్నైలో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌తో ప్రపంచకప్ వేట షురూ చేయనున్న భారత్.. వర్షం ప్రభావం చూపనున్న వార్మప్ మ్యాచ్‌లో రిస్క్ తీసుకునేందుకు ఏమాత్రం సిద్ధంగా లేదు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగంలో ప్రధాన ఆటగాళ్ల కంటే ప్రత్యామ్నాయ క్రికెటర్లకు నేడు వార్మప్‌లో ప్రాధాన్యత ఇచ్చేందుకు జట్టు మేనేజ్‌మెంట్ సిద్ధమవుతోంది. మరోవైపు అర్హత టోర్నీలో అద్భుతంగా రాణించిన నెదర్లాండ్స్.. మెగా ఈవెంట్‌లో ఉనికి చాటుకోవాలని తపన పడుతోంది. బలమైన భారత్‌తో వార్మప్ మ్యాచ్‌లో మెరిసి విలువైన ఆత్మవిశ్వాసం సాధించాలని డచ్ ఆటగాళ్లు ఉవ్విళ్లూరుతున్నారు. భారత్, నెదర్లాండ్స్ వార్మప్ మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు ఆరంభం కానుంది.

నేపాల్‌తో భారత్ ఢీ నేడు

హాంగ్జౌ ఆసియా క్రీడల క్రికెట్



హాంగ్జౌ : ఆసియా క్రీడల్లో టీమ్ ఇండియా నేడు ఎంట్రీ ఇవ్వనుంది. నేరుగా క్వార్టర్‌ఫైనల్స్ నుంచి వేట షురూ చేయనున్న టీమ్ ఇండియాకు యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ సారథ్యం వహిస్తున్నాడు. గ్రూప్ దశ మ్యాచ్‌లో నేపాల్ ఇటీవల పలు ప్రపంచ రికార్డులు బద్దలు కొట్టిన సంగతి తెలిసిందే. పొట్టి ఫార్మాట్‌లో ఆకట్టుకునే ప్రదర్శనతో రెచ్చిపోతున్న నేపాల్ నేడు అగ్రజట్టు భారత్‌ను ఎదుర్కొనుంది. ఇటీవల ఆసియా కప్‌లో భారత్‌తో తలపడిన నేపాల్.. అదే ఉత్సాహంతో నేడు బరిలోకి దిగుతోంది. పసిడి ఫేవరేట్‌గా హాంగ్జౌకు వచ్చిన టీమ్ ఇండియాకు తెలుగు తేజం తిలక్ వర్మ, యశస్వి జైస్వాల్, అర్షదీప్ సింగ్, రవి బిష్ణోయ్‌లు కీలకం కానున్నారు. పేరుకు ద్వితీయశ్రేణి జట్టే అయినా.. గైక్వాడ్ సేన దూకుడును నిలువరించటం నేపాల్‌కు కష్ట సాధ్యమే. ఆసియా క్రీడల్లో భారత్, నేపాల్ క్వార్టర్‌ఫైనల్ నేడు ఉదయం 6.30 గంటలకు ఆరంభం అవుతుంది.

ఉప్పల్‌లో పాక్, ఆసీస్ పోరు



హైదరాబాద్ : పాకిస్థాన్, ఆస్ట్రేలియాలు ప్రపంచకప్ ప్రణాళికలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు నేడు వార్మప్ మ్యాచ్‌ను వేదిక చేసుకోనున్నాయి. ఉప్పల్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వార్మప్‌లో పాక్ ఓటమి పాలైంది. పరుగుల పిచ్‌పై పాక్ బౌలర్లు విఫలమయ్యారు. ఆసీస్‌తో మ్యాచ్‌లో ఆ పొరపాట్లను సరిదిద్దుకునేందుకు బాబర్ సేన సిద్ధమవుతోంది. కంగారూ బ్యాటర్లను నిలువరించేందుకు నేడు షాహీన్ అఫ్రిది బంతి అందుకునే అవకాశం కనిపిస్తుంది. రెండు రోజుల పాటు నెట్స్‌లో తీవ్రంగా చెమటోడ్చిన పాకిస్థాన్ క్రికెటర్లు ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఆసీస్ క్రికెటర్లకు ఉప్పల్ పిచ్ కొత్త కాదు. డెవిడ్ వార్నర్‌కు ఇది సొంత మైదానం వంటిది. వార్మప్ మ్యాచే అయినా అగ్ర జట్లు పాక్, ఆసీస్ తలపడుతుండటంతో అభిమానులు సైతం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నేడు మధ్యాహ్నం 2 గంటలకు పాకిస్థాన్, ఆస్ట్రేలియా వార్మప్ మ్యాచ్ మొదలవుతుంది.

డబుల్స్ చాంప్ నర్సింహారెడ్డి జోడీ

ఓపెన్ టెన్నిస్ టోర్నీ



హైదరాబాద్ : 14వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ చాంపియన్స్‌గా నంద్యాల నర్సింహారెడ్డి, నీల్‌కాంత్ జోడీ నిలిచింది. మెన్స్ 50 ప్లస్ డబుల్స్ విభాగం ఫైనల్లో ఎంపీఎస్ఎల్ రాజు, దినకర్ జోడీని 10-6తో ఓడించిన నంద్యాల జోడీ టైటిల్ సొంతం చేసుకుంది. మెన్స్ 50 ప్లస్ సింగిల్స్ ఫైనల్లో లగడపాటి శ్రీధర్‌పై 10-6తో గెలుపొందిన ఎంపీఎస్ఎల్ రాజు విజేతగా నిలిచాడు. మెన్స్ 30 ప్లస్ సింగిల్స్‌లో విశాల్‌పై 10-5తో కన్నన్, 40 ప్లస్ సింగిల్స్‌లో విజేంద్ర గిరిపై 10-8తో గజానంద్, 60 ప్లస్ సింగిల్స్‌లో ఎస్.ఎస్ రాత్‌పై 10-0తో శ్రీనివాస్ రెడ్డి, 70 ప్లస్ సింగిల్స్‌లో రామారావుపై 10-4తో సేతు విజయం సాధించి టైటిల్ కైవసం చేసుకున్నారు. మెన్స్ 30 ప్లస్ డబుల్స్‌లో కన్నన్ సేతు, విజయ్ ఆనంద్‌లు 10-8తో నిఖిల్ రావు, శ్రీరామ్‌పై.. 40 ప్లస్ డబుల్స్‌లో గజానంద్, విజేంద్ర గిరి 10-9(7-1)తో బోస్ కిరణ్, అఫ్రోజ్‌లపై, 60 ప్లస్ డబుల్స్‌లో మెహర్ ప్రకాశ్, శ్రీనివాస్ రెడ్డిలు 10-3తో ఆనంద్ స్వరూప్, జోజి రెడ్డిలపై, 70 ప్లస్ డబుల్స్‌లో అంకయ్య, గణపతి 10-9(7-5)తో ఏఆర్ రావు, సేతులపై గెలుపొందారు. మాదాపూర్ ఏసీపీ పి. శ్రీనివాస్, సినీ నటులు ఎల్.జ్యోతి, నిరుపమ, చైతన్య విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ముగిసిన ఐఎస్ఎస్ఓ జిమ్నాస్టిక్స్ పోటీలు



హైదరాబాద్ : ఇంటర్నేషనల్ స్కూల్స్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ (ఐఎస్ఎస్ఓ) నేషనల్ గేమ్స్ ఆదివారం ముగిశాయి. ది గాడియం స్కూల్‌లో జరిగిన జిమ్నాస్టిక్స్ పోటీల్లో యువ జిమ్నాస్ట్‌లు ఆకట్టుకునే ప్రదర్శన చేశారు. ఏరోబాటిక్ జిమ్నాస్టిక్స్ ఓపెన్ విభాగంలో ఏంజిల్ ఫెర్నాండేజ్, తనిష్క, సిద్ధి షా త్రయం.. మిక్స్‌డ్ పెయిర్‌లో హర్షల్, తనిష్క జోడీ.. ఉమెన్స్ పెయిర్‌లో సమిత శర్మ, ఆష్న జైన్‌లు పసిడి పతకాలు సాధించారు. ఆర్టిస్టిక్స్ జిమ్నాస్టిక్స్‌లో అండర్-11 ఆల్‌రౌండ్, ఫ్లోర్, వాల్ట్ విభాగాల్లో రొడ్కో, విహాన్, మునీశ్‌లు మెడల్స్ సాధించారు.

ఉత్సాహంగా రన్ ఫర్ పీస్

భారీ సంఖ్యలో పాల్గొన్న రన్నర్లు



హైదరాబాద్ : త్రుక్ష ఫుడ్స్ 'రన్ ఫర్ పీస్' మూడో ఎడిషన్ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గచ్చిబౌలిలోని బొటానికల్ గార్డెన్స్‌లో సోమవారం జరిగిన ఈ రన్ ఫర్ పీస్ పరుగులో 2,500 మందికి పైగా ఔత్సాహిక రన్నర్లు పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, బోటానికల్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా భరత్ రెడ్డిలు జెండా ఊపి 3కె, 5కె, 10కె రన్‌ను ప్రారంభించారు. 'రహదారులు, స్టేడియాల్లో కాకుండా ప్రకృతి ఒడిలో ఈ రన్‌ను నిర్వహించటం అభినందనీయం. మానసిక ఉల్లాసం, శారీరక ఉత్సాహం క్రీడలతోనే సాధ్యం. వయసుతో సంబంధం లేకుండా ఈ రన్‌లో పోటీపడటం బాగుంది. బొటానికల్ గార్డెన్స్‌లో జిమ్ ఏర్పాటుకు రూ. 15 లక్షలు అందజేస్తున్నాను' అని ఎంపీ సంతోష్ కుమార్ ప్రకటించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎఫ్‌డీసీ వీసీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ ఏపీ రెడ్డి, కార్యదర్శి బాలకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం

1100 థియేటర్లలో 800



శివలెంక కృష్ణప్రసాద్

లెజెండరీ క్రికెటర్, శ్రీలంకన్ ఆఫ్ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ జీవితం ఆధారంగా తెరకెక్కించిన బయోపిక్ '800'. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహించారు. ముత్తయ్య పాత్రలో 'స్లమ్‌డాగ్ మిలియనీర్' ఫేమ్ మధుర్ మిట్టల్, ఆయన భార్య మదిమలర్ పాత్రలో హీరోయిన్ మహిమా నంబియార్ నటించారు. శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ సమర్పణలో ఈ సినిమా ఈనెల 6న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఆయన విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో శివలెంక కృష్ణ ప్రసాద్ సంభాషించారు.

- దర్శకుడు శ్రీపతి నాకు బాగా పరిచయం. తాను తెరకెక్కించిన ఈ బయోపిక్‌లో చాలా కమర్షియల్ హంగులు ఉన్నాయి. ఒక మనిషి జీవితం ఇలా ఉంటుందా?, ఇన్ని అవరోధాలు ఎదుర్కొని ఆయన ఈ స్థాయికి చేరుకున్నారా? అని ప్రేక్షకులు ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయేలా, తెరపై సన్నివేశాలు అలా చూస్తూ ఉండేలా సినిమా ఉంటుంది.

- ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ, వీవీఎస్ లక్ష్మణ్, అనిల్ కుంబ్లే వంటి దిగ్గజ క్రికెటర్లను కలవడం ఒక పెద్ద అనుభూతి. ప్రతి ఒక్కరూ చాలా డౌన్ టు ఎర్త్. ఈ జర్నీని మంచి మెమొరబుల్‌గా ఫీల్ అవుతున్నారు.

- ఇండియాలో సుమారు 1100 థియేటర్లలో దీన్ని విడుదల చేస్తున్నాం. ఎక్కువగా మల్టీప్లెక్స్ స్క్రీన్‌ల మీద దృష్టి పెట్టాం. తర్వాత మెల్లగా థియేటర్లు పెంచుతూ వెళ్తాం. లైకా ప్రొడక్షన్స్ సంస్థ ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ చేస్తోంది. మన తెలుగు రాష్ట్రాలలో నైజాం సునీల్ నారంగ్, విశాఖ, ఉత్తరాంధ్ర దిల్ రాజు, ఈస్ట్ గోదావరి గీతా ఫిలింస్, వెస్ట్ గోదావరి ఎల్.వి.ఆర్, కృష్ణాజిల్లా అన్నపూర్ణ స్టూడియోస్, నెల్లూరు అంజలి పిక్చర్స్ భాస్కర్ రెడ్డి, సీడెడ్ ఎస్ సినిమాస్, గుంటూరు పద్మాకర్ సినిమాస్.... ఇలా పేరున్నవారు డిస్ట్రిబ్యూట్ చేయడానికి ముందుకు వచ్చారు.

- 'యశోద'ను నార్త్ ఇండియాలో డిస్ట్రిబ్యూట్ చేసిన యుఎఫ్ఓ సంస్థ ఈ చిత్రాన్ని కూడా డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. శ్రీలంకలో కూడా విడుదల చేస్తున్నాం. ముత్తయ్య మురళీధరన్ సొంతూరు అది! అక్కడ రిలీజ్ వరకు ఆయనే చూస్తున్నారు. ఈ సినిమాను తమిళంలో తీశారు. తెలుగుతో పాటు హిందీలో విడుదల చేస్తే బాగుంటుందని చెప్పాను.

'800' దర్శకుడు శ్రీపతి చేయబోయే తదుపరి సినిమా నేనే నిర్మిస్తున్నా. 'యశోద' దర్శకులతో ఒక సినిమా ఉంది. ఆల్రెడీ స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశాం. దర్శకుడు పవన్ సాధినేనితో చర్చలు జరుగుతున్నాయి. అతను ఒక మంచి పాయింట్ చెప్పాడు. తెలుగులో 'వదలడు' పేరుతో విడుదలైన సిద్ధార్థ సినిమా దర్శకుడు సాయి శేఖర్ సైతం ఓ కథ చెప్పాడు. నాలుగైదు కథలు రెడీ అవుతున్నాయి.



రామ్ - లక్ష్మణ్

ఊహకు అతీతంగా ఉండే యాక్షన్

రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ కాంబినేషన్‌లో తెరకెక్కిన పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు'. ఈ సినిమా ఈనెల 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో దీనికి యాక్షన్ కొరియోగ్రఫీ చేసిన ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో ఈ చిత్ర విశేషాలను షేర్ చేసుకున్నారు.

'మేం కూడా స్టువర్ట్ పురం ప్రాంతంలోనే పుట్టి, పెరగడంతో 'టైగర్ నాగేశ్వరరావు' గురించి ఊహకు అందని విషయాలు విన్నాం. రన్నింగ్ ట్రైన్ ఎక్కేవారని, దొంగతనం చేస్తానని చెప్పి మరీ చేసేవారని, చెట్లపై కూడా పరిగెత్తేవారని.. ఇలా చాలా ఆసక్తికరమైన విషయాలు విన్నాం. సవాల్ చేసి దొంగతనం చేయడం అంత ఈజీ కాదు. రియల్ హీరోయిజం అంటే అదే. ఆయనకి టైగర్ అనే బిరుదు పోలీసులే ఇవ్వడం వండర్. ఇందులో యాక్షన్‌ని చాలా రియలిస్టిక్‌గా కంపోజ్ చేశాం. రవితేజ బాడీ లాంగ్వేజ్ 'టైగర్ నాగేశ్వరరావు' పాత్రకు పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యింది. ఆయనకు ఈ సినిమా ఒక మైలు రాయి అవుతుందనే నమ్మకం ఉంది. దర్శకుడు వంశీ ఈ సినిమా కోసం మూడేళ్ళ పాటు డీప్‌గా పరిశోధన చేశాడు. అద్భుతమైన కథని తయారు చేసి చాలా గొప్పగా ప్రజెంట్ చేశారు. ఈ సినిమాతో వంశీకి చాలా మంచి పేరువస్తుంది. నిర్మాత అభిషేక్ అగర్వాల్ ఇందులో ఫైట్స్ చూసి చాలా ఆనందపడ్డారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఇలాంటి సినిమాకి పనిచేయటం మా ఫైటర్స్‌కి కూడా ఒక సవాల్‌తో కూడుకున్న కంపోజిషన్' అని తెలిపారు.

అరుదైన సినిమా



నవీన్ చంద్ర, స్వాతిరెడ్డి ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం 'మంత్ ఆఫ్ మధు'. శ్రీకాంత్ నాగోతి ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహించగా, యశ్వంత్ ములుకుట్ల క్రిషివ్ ప్రొడక్షన్స్, హ్యాండ్‌పిక్డ్ స్టోరీస్ బ్యానర్‌పై నిర్మించారు. సుమంత్ దామ సహ నిర్మాతగా, రఘువర్మ పేరూరి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఎం.ఎం కీరవాణి, హీరో సిద్ధు జొన్నలగడ్డ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ ప్రీరిలీజ్ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, 'ఇది చాలా స్పెషల్ మూవీ. ఇలాంటి పాత్రలు, సినిమాలు అరుదుగా వస్తుంటాయి. దర్శకుడు శ్రీకాంత్‌తో వర్క్ చేయడం ఇది రెండోసారి. నేను ఈ పాత్ర చేస్తానని బలంగా నమ్మాడు' అని తెలిపారు.

'ఈ సినిమాలో ప్రతి పాత్ర ఒక కంప్లీట్ సర్కిల్‌తో ఉంటూ గౌరవంతో ఉంటుంది. ఈ సినిమా చూసిన తర్వాత అందరూ పాత్రలనే గుర్తుపెట్టుకుంటారు. డైలాగులు గుర్తుంటాయి' అని స్వాతి రెడ్డి చెప్పారు.

దర్శకుడు శ్రీకాంత్ నాగోతి మాట్లాడుతూ,'ఈ సినిమాని ప్యాషన్‌తో తీశాం. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. నిర్మాత యశ్వంత్ మాట్లాడుతూ,సినిమా ఫలితంపై మేమంతా చాలా నమ్మకంతో ఉన్నాం' అని తెలిపారు. శ్రేయా మాట్లాడుతూ,'లీడ్ క్యారెక్టర్‌లో ఇది నా మొదటి సినిమా. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ప్రేమిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.


రొటీన్ కథ కాదు..



నేహ శెట్టి

కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటించిన చిత్రం 'రూల్స్ రంజన్'. రత్నం కృష్ణ దర్శకుడు. నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి నిర్మించిన ఈ చిత్రానికి రింకు కుక్రెజ సహ నిర్మాత. ఈనెల 6న ఈ సినిమా రిలీజ్ కానున్న సందర్భంగా నాయిక నేహాశెట్టి మీడియాతో మాట్లాడుతూ, "డీజే టిల్లు' సక్సెస్ తర్వాత ఈ సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు రావడం హ్యాపీగా ఉంది. ఇందులో నేను సన పాత్ర చేశాను. అయితే 'డీజే టిల్లు'లో రాధికలాగా ఇది స్వార్థపూరిత పాత్ర కాదు. తిరుపతికి చెందిన అమ్మాయి. చాలా సాహసవంతురాలు. ప్రపంచాన్ని అన్వేషించాలని కోరుకుంటుంది. చాలా గ్లామర్‌గా ఉంటుంది. భిన్నంగా ఉండే ఈ కథలో సంఘర్షణ, కామెడీ ఉంది. కానీ రొటీన్ అబ్బాయి-అమ్మాయిల కథ కాదు. ఇదొక ఆకర్షణీయమైన లవ్ థీమ్‌తో ఉంటుంది. కిరణ్ అబ్బవరం మంచి కోస్టార్. దర్శకుడు రత్నం కృష్ణకు మంచి క్లారిటీ ఉంది. సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని మంచి హిట్ చేస్తారని ఆశిస్తున్నాను' అని చెప్పారు.

రంగంలోకి దిగిన జితేందర్ రెడ్డి



రాకేష్ వర్రే

'బాహుబలి', 'ఎవ్వరికీ చెప్పొద్దు' సినిమాలతో ప్రేక్షకులకి సుపరిచితులు అయిన రాకేష్ వర్రే 'జితేందర్ రెడ్డి'గా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్‌లో జితేందర్ రెడ్డి పాత్రలో రాకేష్ వర్రే ఎంతో డైనమిక్‌గా, ఒక యంగ్ పోలీస్‌లా కనిపిస్తున్నారు. హీరోగా ఒక సినిమా చేసి హిట్ అందుకున్న తరువాత కూడా ఇంత గ్యాప్ తీసుకుని ఈ సినిమానే రాకేష్ ఎందుకు ఎంచుకున్నారు?, అసలు ఈ కథలో, ఆ పాత్రలో ఉన్న ప్రత్యేకత ఏమిటి? అనేది తెలియాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే. అలాగే మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే, ఈ జితేందర్ రెడ్డి క్యారెక్టర్‌కి సరైన నటుడు కోసం దర్శకుడు విరించి వర్మ దాదాపు 6 నెలల పాటు అనేక మందిని రిజెక్ట్ చేసి, చివరికి రాకేష్ వర్రే మాత్రమే ఈ పాత్రకి సరిపోతారని నమ్మి తీసుకోవడం విశేషం.

దసరా కానుక..



శివ రాజ్‌కుమార్

శివ రాజ్‌కుమార్ హీరోగా పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రం 'ఘోస్ట్'. శ్రీని దీనికి దర్శకుడు. సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సందేశ్ నాగరాజ్ నిర్మించిన ఈ చిత్రం ఈనెల 19న దసరా కానుకగా కన్నడ, తెలుగు, తమిళ, హిందీ, మలయాళం భాషల్లో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈనెల 1న చిత్ర బృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తెలుగు ట్రైలర్‌ను సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేయటం విశేషం. అద్భుతమైన యాక్షన్ ఫీస్ట్‌తో ఈ సినిమా ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందని ట్రైలర్ చెప్పకనే చెప్పింది. శివరాజ్ కుమార్ స్క్రీన్ ప్రెజెన్స్‌కి దర్శకుడు శ్రీని తనదైన విజన్‌తో హీరోయిజాన్ని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్ళడం హైలెట్‌గా నిలిచింది.

బిజినెస్

ఔషధ రంగంలోకి నిమ్మగడ్డ ప్రసాద్ రీఎంట్రీ

- ఐక్వెస్ట్ చేతికి వియాట్రిస్ భారత ఎపిఐ వ్యాపారం
- హైదరాబాద్‌లోని మూడు ప్లాంట్లు, ఆర్అండ్‌డి స్వాధీనం..!



హైదరాబాద్ : ప్రముఖ వ్యాపారవేత్త నిమ్మగడ్డ ప్రసాద్ తిరిగి ఔషధ రంగంలోకి ప్రవేశిస్తున్నారు. ముఖ్య సలహాదారుడుగా ఆయన వ్యవహరి స్తున్న ఐక్వెస్ట్ ఎంటర్‌ప్రైజెస్ తాజాగా అంతర్జాతీయ ఔషధ రంగంలో ఉన్న అమెరికా దిగ్గజం వియాట్రిస్‌కు చెందిన భారత ఎపిఐ కార్యకలాపాలను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డీల్ ద్వారా నిమ్మగడ్డ ప్రసాద్ 17 ఏళ్ల విరామం తర్వాత తిరిగి ఫార్మా పరిశ్రమలో అడుగు పెడు తున్నట్లయ్యింది. ప్రపంచ పోటీ బిడ్‌ను అనుసరించి ప్రాధాన్య పెట్టుబడి దారుగా నిలిచినట్లు ఐక్వెస్ట్ సోమవారం ప్రకటించింది. ఈ డీల్ పూర్తియితే వైజాగ్‌లోని మూడు, హైదరాబాద్‌లో మూడు భారీ స్థాయి ఎపిఐ తయారీ ప్లాంట్లతో పాటు ఇక్కడి పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఐక్వెస్ట్ చేతికి రాను న్నాయి. అలాగే థర్డ్ పార్టీ ఎపిఐ పార్టీ విక్రయాలు కూడా సంస్థ పరం కానున్నాయి. ఈ కొనుగోలు ఒప్పందం విలువ రూ.1000 కోట్లుగా ఉందని సమాచారం. "ఫార్మాస్యూటికల్ రంగంలో మా అతిపెద్ద పెట్టుబడి గురించి సంతోషిస్తున్నాం. ప్రపంచ ఔషధ పరిశ్రమలో భారత్ గణనీయమైన దృష్టిని ఆకర్షిస్తున్న సరైన సమయంలో మేము ఈ పెట్టుబడి చేస్తున్నాం. రెండు దశాబ్దాల ప్రయాణంలో భాగమైన మనలో కొందరు ఫార్మాలోకి సంతోషకరంగా తిరిగి రంగ ప్రవేశం చేస్తున్నారు' అని ఐక్వెస్ట్ ఎంటర్‌ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిమ్మగడ్డ ప్రసాద్ కుమార్తె గునుపాటి స్వాతి రెడ్డి తెలిపారు. ఐక్వెస్ట్ ఎంటర్‌ప్రైజెస్ ఫార్మాస్యూటికల్, హెల్త్‌కేర్ రంగంలో నిరూపితమైన ట్రాక్ రికార్డ్‌తో బహుళ రంగ పెట్టుబడి సంస్థగా ఉందన్నారు. ఎఐజి హాస్పిటల్స్, కేర్ హాస్పిటల్స్, సెలాన్ లాబొరేటరీస్ తదితర సంస్థల్లో ఐక్వెస్ట్ ద్వారా నిమ్మగడ్డ ప్రసాద్ గతంలో పెట్టుబడులు పెట్టి ఈ కంపెనీల అభివృద్ధితో పాటు వాటాదారులకు మెరుగైన విలువైన సృష్టించిన అనుభవం ఉంది. ఖాయిలాపడ్డ మ్యాట్రిక్స్ ల్యాబ్స్‌ను 2000 సంవత్సరంలో నిమ్మగడ్డ ప్రసాద్ కొనుగోలు చేశారు. ఆరేళ్ల వ్యవధిలోనే బిలియన్ డాలర్ సంస్థగా మ్యాట్రిక్స్‌ను నిలబెట్టారు. మ్యాట్రిక్స్ ల్యాబ్స్‌ను 2006లో మైలాన్ కొనుగోలు చేసింది. 2020లో మైలాన్ మరొక సంస్థతో విలీనమై వియాట్రిస్‌గా పేరు మార్చుకున్న సంగతి తెలిసిందే.

భారీ విస్తరణలో మలబార్ గోల్డ్

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారీ విస్తరణపై దృష్టి కేంద్రీకరించినట్లు మలబార్ గోల్డ్ అండ్ డైమాండ్స్ వెల్లడించింది. వచ్చే మార్చి ముగింపు నాటికి భారత్‌లో కొత్తగా 32, విదేశాల్లో 12 షోరూంలను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. 2025 మార్చి ముగింపు నాటికి రూ.1,000 కోట్ల పెట్టుబడులతో 4,000 ఉద్యోగాలను సృష్టించాలని నిర్దేశించుకున్నామని మలబార్ గ్రూపు ఛైర్మన్ ఎంపి అహ్మద్ తెలిపారు. సంస్థ 30 ఏళ్ల ప్రస్థాన వేడుకలు జరుపుకుంటున సందర్భంగా ముంబయిలో మలబార్ నేషనల్ హబ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలబారు చరిత్రలో ఇదొక గొప్ప మైలురాయి అని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తమకు 190మేర రిటైల్ షోరూంలు ఉన్నాయన్నారు.

ఎస్‌బిఐ 'క్లీన్‌నెస్ డ్రైవ్'



హైదరాబాద్ : దేశవ్యాప్తంగా ఒక గంటపాటు నిర్వహించే క్లీన్‌నెస్ డ్రైవ్ "ఏక్ తారీక్, ఏక్ ఘంటా"లో ఎస్‌బిఐ ఉద్యోగులు భాగస్వామ్యం అయ్యారు. ఆదివారం తెలంగాణలోని ప్రతీ జిల్లాలో కనీసం 5 కేంద్రాల్లో పరిశుభ్రత క్యాంపెయిన్ చేపట్టేలా చూసింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని165కి పైగా ప్రాంతాల్లో స్వచ్ఛత డ్రైవ్‌ను నిర్వహించినట్లు ఆ సంస్థ పేర్కొంది. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ నేతృత్వంలోని ఎస్‌బిఐ స్థానిక ప్రధాన కార్యాలయం, ఎస్‌బిఐ, ఎల్‌హెచ్ఒ, మెయిన్ బ్రాంచ్, ఎన్ఆర్ఐ బ్రాంచ్ హైదరాబాద్‌లోని ఉద్యోగులతో కలిసి "ఎస్‌హెచ్ఎస్ 2023" ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఇఎన్‌టి హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్ సమీపంలో ప్రజలు, ఖాతాదారుల కోసం పెట్ బాటిల్ రీసైక్లింగ్ యంత్రాన్ని ప్రారంభించారు. స్వచ్ఛంద సేవకులైన ఉద్యోగులందరికీ గాంధీజీ చెప్పిన పరిశుభ్రత బాధ్యతలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌బిసి కన్వీనర్, జనరల్ మేనేజర్ నెట్‌వర్క్ 2 దేబాశిష్ మిత్ర, జనరల్ మేనేజర్ నెట్‌వర్క్ 1 మంజు శర్మ, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, బ్యాంక్ ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

ఈ నెల 4-6న ఆర్‌బిఐ ఎంపిసి భేటీ



ముంబయి : అక్టోబర్ 4-6 తేదిల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి విధాన సమీక్ష జరగనుంది. ఈ దఫా ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీలోనూ వడ్డీ రేట్ల తగ్గుదల ఉండకపోవచ్చని నిపుణులు, పరిశోధన ఏజెన్సీలు అంచనా వేస్తున్నాయి. 2022 మే నెల నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి మధ్య కాలంలో ఆర్‌బిఐ వివిధ దశల్లో రెపోరేటును 2.5 శాతం పెంచింది. దీంతో రెపో రేటు 6.5 శాతానికి చేరింది. ఆ తర్వాత వరుసగా రెపో రేట్లలో యథా తథ స్థితిని కొనసాగిస్తూ వస్తోంది. దీంతో రిటైల్, గృహ, వాహన రుణాలు ప్రియమయ్యాయి. రుణ గ్రహీతలపై భారం పడింది. కాగా.. వచ్చే సమీక్షా లోనూ ఖాతాదారులకు ఉపశమనం లభించకపోవచ్చని విశ్లేషణలు వెలు పడుతున్నాయి. బుధవారం నుంచి శుక్రవారం వరకు జరిగే ఎంపిసి భేటీలో ప్రస్తుత ఆర్థిక స్థితిని, ఇతర పరిణామాలను సమీక్షించనుంది. చివరి రోజు సమీక్షా నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించనున్నారు.

సీఎంఎఫ్ నుంచి తొలి ఉత్పత్తులు



న్యూఢిల్లీ : నథింగ్‌కు చెందిన సబ్‌బ్రాండ్ సీఎంఎఫ్ తన తొలి ఉత్పత్తులను విడుదల చేసినట్లు తెలిపింది. వీటిలో బడ్స్ ప్రో, వాచ్ ప్రో, పవర్ 65డబ్ల్యు జీఎఎన్‌లు ఉన్నాయని పేర్కొంది. వీటి ధరలను వరుసగా రూ.3,499, రూ.4,499,రూ.2,999గా నిర్ణయించింది. ఈ ఉత్ప త్తులను ఆన్‌లైన్,

కవితతోనే మహిళా రిజర్వేషన్

- బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్

నవతెలంగాణ-హైదరాబాద్

మహిళా జర్వేషన్ బిల్లు సాధించడంలో ఎమ్మెల్సీ, భారత జాగతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత పాత్ర చాలా గొప్పదని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ దూసరి అన్నారు. ఆయన ప్రవాసుల తరపు న కవితకు ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వే షన్ బిల్లు కోసం కవిత అనేక ఆందోళన కార్యక్రమా లను చేపట్టారని గుర్తు చేశారు. వివిధ రాజకీయ పార్టీల మద్దతును కూడగట్టారని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఏ గ్యారెంటీ వారంటీ లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అభిప్రాయపడ్డారు. 60 సంవత్సరాలు ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ విమర్శించారు. కాంగ్రెస్‌ని మరో సారి నమ్మితే ఇటు రాష్ట్రాన్ని అటు దేశాన్ని అమ్మేస్తుందన్నారు.

వేతనాల్లోనూ వివక్షే..!

కులం, మతమూ ప్రాతిపదికే

- అల్పాదాయ పనుల్లో మహిళలకు ఇంకా తక్కువ



న్యూఢిల్లీ : వివక్షను అంతం చేయడంపై ప్రభుత్వాలు చెబుతున్న మాటలకు వాస్తవ పరిస్థితికి పొంతన ఉండటం లేదు. సమాన పనికి సమాన వేతనమన్న సూత్రం అనేక చోట్ల అపహాస్యానికి గురవుతున్నది. వేతనాల్లో లింగ వివక్షతో పాటు సామాజిక వివక్ష యథేచ్ఛగా కొనసాగు తున్నది. ఒకే పనిచేసే ఉన్నత కులస్తులకు, అదే పని చేసే దళిత కులాలకు మధ్య వేతనాల్లో వ్యత్యాసం ఉంటుండగా, అక్కడ కూడా పురుషుల కన్నా స్త్రీలకు తక్కువ వేతనం లభిస్తోంది. తక్కువ ఆదాయం వచ్చే పనుల్లో ఈ వివక్ష చాలా ఎక్కువగా ఉంటోంది. అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఎంప్లాయ్‌మెంట్ విభాగం దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఈ విషయం నిర్ధారణైంది. కులం ఆధారంగా, మతం ఆధారంగా ఈ వివక్ష కొనసాగుతుంది. అధిక జీతాలు పొందే ఉద్యోగాల్లో తప్ప మిగిలిన అన్ని రకాల ఉద్యోగ, ఉపాధి పనుల్లోనూ మహిళలకు పురుషుల కన్నా తక్కువ వేతనాలు అందుతున్నాయి. బాగా చదువుకుని ఉన్నతస్థాయి ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు వేతనాల గురించి సంబంధిత యాజమాన్యాలతో బేరమాడే శక్తి ఎక్కువగా ఉందని, అందువల్లే ఉన్నతస్థాయిలో వివక్ష కనిపించడం లేదని ప్రేమ్‌జీ యూనివర్సిటీ చేసిన అధ్యయనాన్ని విశ్లేషించిన జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీలోని సెంటర్ ఫర్ న్యూ ఎకనమిక్స్ స్టడీస్‌లోని ఇన్ఫో స్పియర్ టీమ్ పేర్కొంది. ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం అధ్యయన నివేదిక, జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ విశ్లేషణలు 'సామాజిక గుర్తింపు భారతదేశంలో ఇంకా కీలక పాత్ర పోషిస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంలోనే కాదు. వేతనాల్లోనూ దీని ప్రభావం కనిపిస్తోంది. కొన్ని రకాల పనుల్లో కొన్ని సామాజిక వర్గాలే కనిపిస్తున్నాయి. ఆ పనుల్లో కూడా స్త్రీ, పురుష వివక్ష కనిపిస్తోంది.' అని పేర్కొన్నాయి. స్వయం ఉపాధి రంగంలో అవే పనులు చేసే పురుషుల కన్నా స్త్రీలకు 40 శాతం తక్కువ సంపాదన ఉందని ఈ సర్వేలో తేలింది. క్యాజువల్ వేజ్ ఉద్యోగాల్లో 64 శాతం, సాధారణ వేతన పనుల్లో 76శాతం ఈ వ్యత్యాసం కనిపిస్తోందని ఈ సర్వేలో తేలింది. అంటే రోజువారి వేతనాల ప్రాతిపదిక పొందే ఉపాధి పనుల్లో వివక్ష అధికంగా ఉంది. ప్రతి కులంలోనూ పురుషుల కన్నా మహిళలకు తక్కువ వేతనం లభిస్తోంది.

స్వయం ఉపాధి రంగంలో ...

సొంతంగా ఏదోఒక పనిచేసుకుని పొట్టపోసుకునే వారి సంపాదనలోనూ అంతరాలు ఉన్నాయి. ఒకే రకమైన పని చేస్తున్నా ఎస్‌సీ, ఎస్‌టీలకు 8,271 రూపాయలు నెలకు లభిస్తుండగా, ఇతరులు 11,539 రూపాయలు సంపాదిస్తున్నారు. హిందువులకు సగటున 10,663 రూపాయలు లభిస్తుండగా, ముస్లింలకు 10,395 రూపాయలు మాత్రమే మిగతా 2లో లభిస్తున్నది. ఈ విభాగంలో పురుషులతో పోలిస్తే మహిళల సంపాదన చాలా తక్కువగా ఉంది. పురుషులు సగటున 12,099 రూపాయలు సంపాదిస్తుం డగా, మహిళలకు కేవలం 4,809 రూపాయలు మాత్రమే దక్కుతున్నట్లు ఈ అధ్యయనం తేల్చింది. చిన్న వ్యాపారులు చేసుకునే మహిళలు అధిక వివక్షకు గురికావాల్సివస్తోంది. వీరికి రుణాలు లభించడం కూడా కష్టమవుతుంది. కుల, మతాలకు అతీతంగా మహిళల పట్ల ఈ వివక్ష కొసాగుతోంది.

సాధారణ వేతనాల్లో ఇలా...

రెగ్యులర్ వేజ్ (సాధారణ వేతనాల) విభాగంలో ఎస్‌సీ, ఎస్‌టీలకు నెలకు 13,735 రూపాయలు వేతనం లభిస్తుం డగా, ఇతరులకు 18,005 రూపాయలు వేతనం లభిస్తోంది. ఈ విభాగంలో హిందువులకు 17,197 రూపాయలు నెలకు సగటున లభిస్తుండగా, ముస్లింలకు 13,550 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి. మొత్తం మీద పురుషులకు 17,910 రూపాయలు సగటు వేతనం లభిస్తుండగా, స్త్రీలకు 13,666 రూపాయలు దక్కుతున్నాయి.

క్యాజువల్ వేతనాల్లో ...

క్యాజువల్ వేతనాల విభాగంలో ఎస్‌సీ, ఎస్‌టీలకు రోజుకు సగటున 309 రూపాయల వేతనం లభిస్తుండగా, ఇతరులకు 344 రూపాయలు లభిస్తుంది. మొత్తంమీద పురుషులకు 358 రూపాయలు వేతనం వస్తుండగా. స్త్రీలకు 230 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి.ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ మహిళలు పురుషుల కన్నా కొంత వెనుకబాటుకు గురై ఉన్నారని ఈ అధ్యయనం పేర్కొంది. తరతరాలుగా సమాజంలో పేర్కొ న్న భావజాలం దీనికి కారణమని నిర్ధారించింది. మూడవ, నాల్గవ దశకంలో ముస్లింల సంపాదన హిందువుల సంపాదనలో 94 శాతంగా ఉండేదని ప్రస్తుతం అది 74 శాతానికి పడిపోయిందని నివేదిక తెలిపింది. కొన్ని పనుల్లో ముస్లింలు హిందువుల కన్నా ఎక్కువ ఆదాయం సంపాది స్తున్నప్పటికీ వెనుకబాటుతనం మాత్రం ముస్లింలలోనే అధికంగా ఉందని నివేదిక పేర్కొంది. హిందు, ముస్లిం కార్మికుల మధ్య పెరుగుతున్న ఈ అంతరం ఆందోళన కరంగా ఉందని నివేదిక పేర్కొంది.

ఉడాయ్ సీఈఓ పదవీ కాలం పొడిగింపు..



న్యూఢిల్లీ : యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఉడాయ్) సీఈఓ అమిత్ అగర్వాల్ పదవీకాలాన్ని కేంద్రం పొడిగించింది. క్యాబినెట్ నియామకాల కమిటీ అమిత్ అగర్వాల్ పదవీకాలం పెంపునకు ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులను విడుదల చేసింది. వచ్చే ఏడాది నవంబర్ 2 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన సీఈఓగా కొనసాగుతారని తెలిపింది. ఆయన పదవీకాలం ఈ ఏడాది నవంబర్ 2తో ముగియనున్న సంగతి తెలిసిందే.

అమిత్ అగర్వాల్ 1993 బ్యాచ్‌కు చెందిన అధికారి. ఐటీ, ఈ-గవర్నెన్స్ రంగంలో నిపుణుడిగా ప్రసిద్ధి చెందిన అగర్వాల్ కాన్పూర్ ఐఐటీ నుంచి పట్టభద్రుడయ్యాడు. గతంలో ఆయన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శి, సంయుక్త కార్యదర్శిగా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనూ కీలకశాఖల్లో సేవలందించారు. టెక్నాలజీ, ఫైనాన్స్, ఇన్నోవేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్ రంగాల్లోనూ పని చేశారు.

ఉడాయ్ అనేది ఆధార్ చట్టం ప్రకారం 2016లో స్థాపించబడిన చట్టబద్ధమైన సంస్థ. ఇది 2009నుండి ప్రణాళికా సంఘం కింద అటాచ్డ్ కార్యాలయంగా పనిచేస్తోంది. భారత పౌరులకు 12 అంకెల గుర్తింపు సంఖ్యను ఇవ్వడం, నెంబర్‌లను ప్రాసెస్ చేయడం, నిర్వహించడం, ఇతర భాగస్వామి సంస్థలతో అనుసంధానిస్తుంటుంది.

యూపీ పోలీసులది పక్షపాత చర్య

- మైనారిటీలను దురాక్రమణదారులుగా చిత్రీకరిస్తున్నారు
- కుషినగర్ మత ఘర్షణలపై స్థానిక ముస్లింల ఆరోపణలు

లక్నో:యూపీలోని కుషినగర్‌లో ఇటీవల చోటు చేసుకున్న మత ఘర్షణలపై అక్కడి పోలీసులు వ్యవహరించిన తీరు పట్ల స్థానికు ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. పోలీసులు ఒకవైపు మాత్రమే ఉంటున్నారని అన్నారు. మెజారిటీ వర్గం ప్రజల పట్ల పక్షపాతాన్ని చూపిస్తూ, మైనారిటీ వర్గం వారిని దురాక్రమణదారులుగా చిత్రీకరిస్తున్నారని వెల్లడించారు. "యూపీ పోలీసులు దర్యాప్తు పేరుతో సెలెక్టివ్‌గా ముస్లింలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. నా సోదరుడు సైఫ్ ఇంటికి వస్తున్న సమయంలో కసియా బస్టాండ్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. మిలాద్ ఊరేగింపును చూడటానికి వెళ్లి అతను ఇంటికి వస్తున్నాడు. హింసతో ఆయనకు సంబంధం లేదు. అయినప్పటికీ, పోలీసులు ఆయనను అరెస్టు చేశారు" అని సైఫ్ సోదరుడు సన్నీ ఖాన్ తెలిపాడు. గతనెల 28న ఈద్ మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు కుషినగర్‌లోని కసియాలో మెజారిటీ వర్గం ప్రజలుండే గోల బజార్ నుంచి వెళ్తున్న సందర్భంగా రెండు వర్గాల మధ్య ఈ మత ఘర్షణ చోటు చేసుకున్నది. అయితే, హింసలో రాళ్లదాడి ఆరోపణలపై అరెస్టయిన 31 మంది ముస్లింలే కావటం గమనార్హం. వీరిలో 15 మంది మైనర్లు ఉన్నారు. అయితే, వీరందరి పైనా పోలీసులు ఐపీసీలోని పలు కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. "ఇది ఇబ్బందులకు గురి చేయటమేనని స్పష్టమవుతున్నది. మేమంతా శాంతియుతంగా, సామరస్యంగా ఉన్నాం. కానీ, ఒక వర్గం పైనే చర్యలు తీసుకున్నారు. ఈ అల్లర్లకు సమాన బాధ్యత వహించాల్సిన ఇతర వర్గం ప్రజలను మాత్రం విడిచిపెట్టారు" అని సబీర్ అనే స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

అదానీ చేతిలో బీజేపీ స్టీరింగ్

ఐటీ సెక్టార్‌గా మారనున్న మలక్‌పేట్

- బెంగళూరు కంటే హైదరాబాద్‌లోనే ఎక్కువ ఐటీ ఉద్యోగాలు : ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్
- మలక్‌పేటలో ఐటీ పార్కుకు శంకుస్థాపన



నవతెలంగాణ-సంతోష్‌నగర్

"బీఆర్ఎస్ స్టీరింగ్ ఎప్పుడూ కేసీఆర్ చేతుల్లోనే ఉంటుంది.. ఎంఐఎం స్టీరింగ్ అసదుద్దీన్ చేతుల్లోనే ఉంటుంది.. బీజేపీ స్టీరింగ్ మాత్రం అదానీ చేతుల్లో ఉంది" అని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని మలక్‌పేటలో ఐటీ పార్కుకు సోమవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీ టవర్ ఏర్పాటుతో మలక్‌పేట్ రూపు రేఖలు మారబోతున్నాయని, ఐటీ సెక్టార్‌గా మారబోతోందని హైదరాబాద్ అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. చిన్నప్పుడు మలక్‌పేట్ అంటే టీవీ టవర్ అనే వాళ్లని, రాబోయే రోజుల్లో మలక్‌పేట అంటే ఐటీ టవర్ అంటారన్నారు. 44.20 ఎకరాల్లో ఐటీ టవర్‌ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. మొదటి విడతగా 10.35 ఎకరాల్లో రూ.1,032 కోట్లతో 21 అంతస్తులతో 20 లక్షల చదరపు అడుగుల్లో ఐటెక్ న్యూక్లియస్ ఐటీ టవర్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. 36 నెలల్లోనే ఐటీ టవర్ నిర్మాణాన్ని పూర్తిచేస్తామని చెప్పారు. మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి పెద్ద కంపెనీలను తీసుకొస్తామని తెలిపారు. రెండేండ్లుగా బెంగళూరు కంటే హైదరాబాద్‌లోనే ఎక్కువగా ఐటీ ఉద్యోగాల కల్పన జరుగుతోందన్నారు. మూసీ ఆధునికీకరణ పనులు త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ.. ఐటీ టవర్ ఏర్పాటుతో హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, కార్పొరేటర్లు ఎండీ సైఫదిన్ షఫీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇమ్రాన్, మహమ్మద్ అలీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత నాయక్, మలక్‌పేట్ జాగృతి అధ్యక్షులు తిరునగరి రాధ తరులు పాల్గొన్నారు.

14 మినిట్స్‌లో 'వందేభారత్' శుభ్రం

- టాస్క్ నిర్వహించిన ద.మ.రైల్వే

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన స్వచ్ఛ భారత్ పిలుపులో భాగంగా "14 నిమిషాల అద్భుతం" పేరుతో దక్షిణ మధ్య రైల్వే స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించింది. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో విశాఖపట్నం - సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ టాస్క్‌ను విజయవంతంగా నిర్వహించారు. జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా 14 నిముషాల్లో వందేభారత్ రైలులోని అన్ని బోగీలను అక్కడి స్వచ్ఛ యుద్ధవీర్ పేరుతో పిలిచే కార్మికులు శుభ్రం చేశారు. 14 నిముషాలకు కౌంట్‌డౌన్ టైం పెట్టుకొని, యుద్ధప్రాతిపదకన స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించిన యుద్ధవీర్‌లను జీఎం అభినందించారు. దీనివల్ల రైలు ప్లాట్‌ఫాంపై వేచి ఉండే సమయం తగ్గి, ప్రయాణికులు రైలు ఎక్కేందుకు ఎక్కువ సమయం లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ ఛాలెంజ్‌ను ఇకపై నిరంతరం వందేభారత్ రైళ్లలో చేపడతామన్నారు.

ఢిల్లీలో లోకేష్ నిరాహారదీక్ష



న్యూఢిల్లీ : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం నాడిక్కడ టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ నివాసంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సత్యమేవ జయతే దీక్ష చేపట్టారు. దీక్షలో టీడీపీ ఎంపీలు గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్ర కుమార్, కేశినేని నాని, కె. రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ దీక్షకు వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణ రాజుతోపాటు ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ఢిల్లీ యూనివర్సిటీ తెలుగు విద్యార్థులు, ఢిల్లీలోని తెలుగువారు మద్దతు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును వారంతా ఖండించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన సత్యాగ్రహ దీక్షను చిన్నారులు లోకేష్‌కు నిమ్మరసం ఇచ్చి సత్యాగ్రహ దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు మంచి పనులు చేస్తే సైకో జగన్ జైలుకి పంపించారని విమర్శించారు. "మహాత్మాగాంధీ లాంటి వారు నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడి జైలుకు వెళ్లారు. ఇతర రాష్ట్రాల్లో అమలయిన స్కిల్ డెవలప్‌మెంట్ ఏపీలో అమలు చేస్తే చంద్రబాబు నాయుడును సైకో జగన్‌రెడ్డి జైల్‌కు పంపారు. చంద్రబాబు యుద్ధ ప్రాతిపదికన పని చేస్తే ఏపీకి పెట్టుబడులు వచ్చాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చంద్రబాబును జైలుకు పంపాలని పని చేస్తోంది. ఏమి లేని కేసులో చంద్రబాబుపై దొంగ కేసులు పెట్టి జైలుకు పంపారు. ఏపీ ప్రజలు ఆలోచించాలి ప్రజలు, దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి చంద్రబాబు. ఇప్పటి నుంచి జగన్ పేరు మార్చాను.. ఆయన సైకో కాదు..పిచ్చి జగన్. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేశారు. పిటీ వారెంట్ కూడా సిద్ధంగా పెట్టుకున్నారు. నాపై జగన్‌రెడ్డి మూడు కేసులు సిద్ధం చేశారు. కొందరు వైసీపీ మంత్రులు నన్ను జైలుకు పంపిస్తాం అంటున్నారు. వీలైతే అమ్మ భువనేశ్వరిని జైలుకు పంపిస్తా అంటున్నారు. మేము తగ్గేదేలే.... మా పోరాటం ఆగదు. ఇప్పటికీ నాపై మూడు కేసులు ఉన్నాయి. రోడ్డు లేని ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు. నా శాఖకు సంబంధ లేని నిర్ణయాలు. కోర్టులు మమ్మల్ని కాపాడుతాయి. పిచ్చోడు జగన్ చేసే నిర్ణయాలు ఇవి. అందుకే జగన్ పేరు పిచ్చి జగన్. రేపు సుప్రీంకోర్టులో చంద్రబాబు కేసులో క్వాష్ పిటీషన్ వస్తుంది. కోర్టు నిర్ణయాలను బట్టి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తాం" అని నారా లోకేష్ పేర్కొన్నారు.

సీబీఐ, ఎన్ఐఏ అరెస్టులపై కుకీ గ్రూపుల ఆగ్రహం

- చురాచాంద్‌పూర్‌లో నిరవధిక బంద్ ప్రారంభం

న్యూఢిల్లీ : మణిపూర్‌లో కేంద్ర దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఎన్ఐఏ అరెస్టుల పర్వం అక్కడి కుకీ గ్రూపులో ఆగ్రహాన్ని తెప్పిస్తున్నది. జులై నెలలో అదృశ్యమైన ఇద్దరు విద్యార్థుల మృతి విషయంలో సంబంధం ఉన్నదన్న ఆరోపణలపై కుకీ తెగకు చెందిన నలుగురిని సీబీఐ అరెస్టు చేయటాన్ని కుకీ ప్రజలు తప్పుబడుతున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యకు స్పందనగా కుకీ వర్గం చురాచాంద్‌పూర్ జిల్లాలో నిరవధిక షట్‌డౌన్‌కు పిలుపునిచ్చింది. సీబీఐతో పాటు ఎన్ఐఏ కూడా ఒక కుకీ వ్యక్తిని అరెస్టు చేసింది. ఈ విషయాన్ని మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ కూడా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. చురాచాంద్‌పూర్ జిల్లాను షట్‌డౌన్ చేయాలని సంకల్పించినట్టు కుకీ సంస్థ ఇండిజీనియస్ ట్రైబల్ లీడర్స్ ఫోరం (ఐటీఎల్ఎఫ్) ప్రకటించింది. ఎన్ఐఏ, సీబీఐలు అరెస్టు చేసిన వ్యక్తులను 48 గంటల్లో విడుదల చేయాలని ఐటీఎల్ఎఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

పబ్లిక్ సర్వీసు కంటెంట్‌పై కాపీరైట్ వాదనలు చేయం

- ప్రసార భారతి అధికారులు

న్యూఢిల్లీ : పార్లమెంటరీ ప్రసారాలతో పాటు పబ్లిక్ సర్వీస్ కంటెంట్‌పై కాపీరైట్ వాదనలు చేయబోమని ప్రసార భారతి స్పష్టం చేసింది. పార్లమెంటరీ ప్రొసీడింగ్స్ విషయంలో యూట్యూబర్లకు కాపీరైట్ ఉల్లంఘన నోటీసులు పంపిందన్న ఆరోపణలపై ప్రసార భారతి ఈ మేరకు స్పందించి ప్రకటనను విడుదల చేసింది. పార్లమెంటరీ ప్రసారాలు కాపీరైట్‌కు సంబంధించినవి కావనీ, ఇవి సులభంగా పొందగలిగేలా ఉండాలని రాజ్యసభ టీవీ ఎడిటర్, మాజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గుర్‌దీప్ సింగ్ సప్పల్ వాదించారు. యూట్యూబర్లకు ప్రసార భారతి నోటీసులు పంపటం సరికాదని అన్నారు. అయితే, తామెప్పుడూ కాపీరైట్ నోటీసులు జారీ చేయలేదని ప్రసార భారతి అధికారులు నొక్కి చెప్పారు. ప్రజా సేవ సంబంధిత కంటెంట్‌కు కాపీరైట్‌తో సంబంధం ఉండదని వివరించారు. అయితే, ప్లాట్‌ఫామ్ అల్గారిథమ్ కారణంగా కొన్నిసార్లు కాపీరైట్ ఉల్లంఘన కేసులు స్వయంచాలకంగా ఉత్పన్నం అవుతాయని తెలిపారు. కాగా, ఈ విషయంలో ఒక అధికారిక ప్రకటన ఇప్పటి వరకూ వెలువడకపోవటం గమనార్హం.

తెలంగాణ భవన్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

న్యూఢిల్లీ : తెలంగాణ భవన్ లోని అంబేద్కర్ ఆడిటోరియంలో భారత జాతి పిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కె ఎం. సాహ్ని హాజరయ్యారు. తొలిత జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం అందరూ బాపూజీ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కెఎం. సాహ్ని మాట్లాడుతూ "దేశ స్వాతంత్ర్యానికి, తద్వారా జాతి నిర్మాణానికి గాంధీజీ అమూల్యమైన సేవలు, త్యాగాలు చేసారన్నారు. 'సత్యమేవ జయతే' అనే విశ్వాసం ప్రేరణగా, దేశ ప్రజలకు గాంధీజీ అందించిన ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యాచరణ, విజయాల స్ఫూర్తి, తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ, అనంతర స్వరాష్ట్ర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి వున్నదని ఆయన తెలిపారు. రెసిడెంట్ కమీషనర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ "మహాత్మా గాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, సత్యం, అహింస అనే ఆయుధాలతో గాంధీ జీవితంలో అనేక విజయాలు సాధించారని అన్నారు. మహాత్మా గాంధీ జీవితం నుంచి మనమంతా ప్రేరణ పొందాలని, వారి ఆశయాలను పాటించాలని అన్నారు. గాంధీజీ జీవనాన్ని పరిశీలిస్తే మనం ఎలా ఉండాలో, ఉండకూడదు తెలుస్తుందని తెలిపారు. శాంతి యుతంగా అనేక ఉద్యమాలు చేశారని, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, సహాయ నిరాకరణ ఉద్యమం వంటి నినాదాలతో దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొని విజయం సాధించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ సంజయ్ జాజు, ఇతర భవన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
మంగళవారం | అక్టోబర్ 03, 2023 | www.navatelangana.com

దేశం గర్వించదగ్గ నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి



నవతెలంగాణ -ఎల్బీనగర్

జై జవాన్ జై కిసాన్ అంటూ నిస్వార్థంగా నిరాడంబరంగా ప్రజాసేవలో తరించిన ఆదర్శ ప్రాయుడు భారత దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అని ఎల్బీ నగర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి ప్రభాకర్ అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఎల్. బి నగర్ నియోజకవర్గం వార్డు కార్యాలయం వద్ద ఆయన ఆధ్వర్యంలో లాల్ బహదూర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పార్టీ లింగోజిగూడ డివిజన్ అధ్యక్షులు మల్లారపు శ్రీనివాస్,చైతన్యపురి డివిజన్ మాజీ అధ్యక్షులు శేశిధర్ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళ్లెం నర్సింహా రెడ్డి, శ్యామల్ రెడ్డి, విట్టల్ రెడ్డి కోటి, అక్రమ్, గిరి, చర్ల రమేష్ మహిళా నాయకులు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత



నవతెలంగాణ-వనస్థలిపురం

గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం మద్యం షాపులు బంద్ ప్రకటించడంతో అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒక మహిళ వద్ద ఉన్న మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇంజాపూర్ తుల్జా భవాని నగర్‌లో కురార్ శిల్ప (40) తన కిరణా షాప్ లో మద్యం అమ్ముతుందన్న విషయం పోలీసులకు తెలియడంతో షాప్‌లో తనిఖీలు నిర్వహించారు. 20 బీర్లు, 4 రాయల్ స్టాగ్ విస్కీ, 9 ఆఫీసర్ ఛాయిస్ విస్కీ బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితురాలిపై కేసు నమోదు చేశారు.

దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- మంత్రి కల్వకుంట్ల తారక రామారావు
- సిల్ట్ కార్టింగ్ వాహనాలు అందజేసిన మంత్రి
- ఒక్కో వాహనంపై సుమారు రూ. 90 వేలకు పైగా ఆదాయం
- రూ. 3 వేల విలువైన భద్రతా పరికరాలు అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

పలు దళిత కుటుంబాలకు లబ్ది చేకూర్చడంతో పాటు నగర ప్రజలకు మరింత మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడానికి మురుగు వ్యర్థాల రవాణా (సిల్ట్ కార్టింగ్) వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. హుస్సేన్ సాగర్ తీరంలోని డా.బీఆర్. అంబేద్కర్ విగ్రహం పక్కన సోమవారం జరిగిన సిల్ట్ కార్టింగ్ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు వాటిని అందించారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడు బాపూజీ, రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్ముడు చూపిన బాటలో కుల, మతాలకు అతీతంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. మన రాష్ట్రంలో ఎలాంటి ఘర్షణలు లేకుండా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. 76ఏండ్ల స్వాతంత్ర్య చరిత్రలో దళితుల అభ్యున్నతికి పాటుపడిన ఒకే ఒక్క నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. దళితబంధు విప్లవాత్మకమైందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే జలమండలి పరిధిలో పనిచేసేందుకు 162 సిల్ట్ కార్ట్ వాహనాల్ని దళితులకు అందించామన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన లబ్దిదారులను ఆయా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారులు ఎంపిక చేశారని తెలిపారు. దీని వల్ల దాదాపు 500 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని తెలిపారు. ప్రతి వాహనానికీ వాటర్ బోర్డే పని కల్పిస్తుందని, డ్రైవర్, నిర్వహణ, సిబ్బంది ఖర్చులను సైతం జలమండలే చెల్లిస్తుందని వివరించారు.

అనంతరం జలమండలి ఎండీ దానకిశోర్ మాట్లాడుతూ జలమండలి కోసం 162 సిల్ట్ కార్టింగ్ వాహనాలు కావాలని మంత్రి కేటీఆర్ వద్ద ప్రతిపాదించినప్పుడు వాటిని దళితబంధు పథకం కింద అందించాలని సూచించినట్లు తెలిపారు. దళితబంధు పథకంతో సీఎం కేసీఆర్ దళిత పక్షపాతి అని నిరూపించుకున్నారని కొనియాడారు. జలమండలి పరిధిలో ఉన్న 162 సెక్షన్లలో సెక్షన్‌కు ఒకటి చొప్పున వీటిని కేటాయించనున్నారు. ఈ వాహనాల ద్వారా ఎంపిక చేసిన లబ్దిదారులే డ్రైవర్, సిబ్బంది అయితే వారికి నిర్వహణ ఖర్చులు పోను నెలకు రూ. 97వేల ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. వారు సురక్షితంగా పనిచేసేందుకు రూ. 3 వేల విలువ గల భద్రతా పరికరాల్ని అందిస్తామని తెలిపారు. ఇప్పటికే వీరికి రెండు రోజులు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ వాహనాల ద్వారా హైదరాబాద్ నగర ప్రజలకు పారిశుద్ధ్య సేవలు మరింత మెరుగ్గా

ఇసుక లారీల అడ్డా తరలింపునకు సహకరించాలి



- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం

ఈ నెల ఐదు నుంచి ఆటోనగర్‌లో ఇసుక లారీల అడ్డని తరలించడానికి అధికారులు, అడ్డా యాజమాన్యం అందరూ సహకరించారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆటోనగర్ ఇసుక లారీల అడ్డా వద్ద ఆటోనగర్ ఇసుక లారీల పార్కింగ్ సమీక్ష సమావేశాన్ని తెలంగాణ లారీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నందా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. పలు విభాగాలకు చెందిన అధికారులతో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఖచ్చితంగా లారీల అడ్డా వేరొక చోటుకు బదిలీ అవుతుందని చెప్పారు. ఈ లారీల అడ్డా వల్ల చుట్టూ పక్కల 21 కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మానవతా దృక్పథంతో లారీల అడ్డా తొలగింపునకు సహకరించాలని, పక్కనే తాత్కాలికంగా టీఎస్ఐఐసీ వారి నిబంధనలకు కట్టుబడి వారి సౌకర్యవంతమైన స్థలానికి లారీల అడ్డా మారుస్తారన్నారు. ప్రాథమికంగా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడ్డా అక్కడ కూడా వారికి తగు సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఔటర్ రింగ్ రోడ్ అవతల ఇసుక లారీలకు శాశ్వత స్థలం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. దానికి ఇసుక లారీల అసోసియేషన్ సంఘం సభ్యులు కూడా అంగీకారం తెలిపారు. రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని రాజకీయాలు చేసినా అపోహలు నమ్మవద్దు అని, అభివద్ధి ఆపలేరు అన్నారు. ఇప్పటి వరకు చెప్పిన పెద్ద పెద్ద సమస్యలను పరిష్కారించానని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, డీసీపీలు సాయి శ్రీ, శ్రీనివాస్, ఆర్టీవో రఘునందన్, వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి,ట్రాఫిక్, లాండ్ ఆర్డర్ వనస్థలిపురం సీఐలు జలంధర్ రెడ్డి, చౌహన్, మాజీ కార్పొరేటర్ తిరుమల్ రెడ్డి,హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,నక్క రవీందర్ ,యాదగిరి,రాంరెడ్డి,జగదీష్,శ్రావణ్,లక్ష్మణ్ రెడ్డి, శ్రీనివాస్,సుదర్శన్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్,సత్తిరెడ్డి,కష్టారెడ్డి, అధికారులు కాలనీవాసులు పాల్గొన్నారు.

గాంధీలా అహింసా మార్గంలో నడవాలి



నవతెలంగాణ-హయత్‌నగర్

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా అహింసా మార్గంలో నడవాలని ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ అంజి రెడ్డి అన్నారు. సోమవారం ఎల్బీనగర్ స్టేషన్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వై ఎస్ ఆర్ టీ పీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మామిడి రామ్ చందర్,క్రైమ్ ఇన్‌స్పెక్టర్ వీరస్వామి,ఎస్ ఐ లు దయాకర్ రెడ్డి, లింగా రెడ్డి,మధు పాల్గొన్నారు.

సంతోష్‌నగర్ : చంపాపేట డివిజన్ బీఆర్ఎస్ యువనాయకుల ఆధ్వర్యంలో చంపాపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, చంపాపేట డివిజన్



మాజీ కార్పొరేటర్ సామ రమణా రెడ్డి, ఎస్ ఐ అశోక్ పాల్గొని మహత్మ గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు రామలక్ష్మణ్ , దర్వేష్ ఖాన్ , ఖాదర్ , హుస్సేన్ యాదవ్ , గుమ్మడవెల్లి సాయి కిరణ్ , హబీబ్ , మణి గౌడ్ , ఆఫ్రిద్ తదితరులున్నారు.

మహాత్మాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మర



ణీయమని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతా రెడ్డి అన్నారు. సోమవారం గాంధీ జయంతి పురస్కరించుకుని సైదాబాద్ డివిజన్ పరిధిలోని రెడ్డిబస్తీలోని గాంధీ విగ్రహానికి ఆమె బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యపురి : ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. సోమవారం ఆర్కే పురం లోని పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గొడుగు శ్రీనివాస్, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, మంత్రి రవీందర్



రావు, కొండ్ర శ్రీనివాస్, రమేష్ గుప్త, జాహేద్, జగన్, శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిళ రెడ్డి, అనురాధ శర్మ, వల్లూరి రమేష్, పబ్బు శ్రీనివాస్, పొద్దుటూరు శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ : బాపూజీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోడుప్పల్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసు ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద, బాపూజీ విగ్రహానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త పూలమాలలు వేసి నివాళు



లర్పించారు. అనంతరం మాత అభయ ఫౌండేషన్‌లో అనాథ పిల్లలకు దుప్పట్లను పంపిణీ చేశారు.

నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడలో గల జి.ఎస్.ఐ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ జనరల్ సిహెచ్ వెంకటేశ్వరరావు, జీఎస్ ఐ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.





గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సమాజంలో ప్రతీ ఒక్కరు గాంధీజీ ఆశయ సాధన కోసం కషి చేయాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి వేడుకలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడంగ్ పేట్ చౌరస్తాలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకొని శాంతి, అహింస మార్గాలతో స్వాతంత్ర్య సాధించిన స్పూర్తితో రాజకీయాల్లో సైతం ముందుకు వెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే మహాత్మా గాంధీ కన్నా కలలు సాకారం అవుతాయని అన్నారు. అనంతరం గాంధీ భవన్‌లో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, ఎర్ర జైహింద్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుబాన్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు పాల్గొన్నారు.



సీపీఐ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

నవతెలంగాణ-నాగోల్

పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో నాగోల్ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అలాగే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కందుల సుధాకర్ ఎల్బీ నగర్ నియోజకవర్గం కౌన్సిల్ సభ్యుడు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సీపీఐ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి కష్ణ పాల్గొని మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ పథకం పక్కదారి పట్టిందని విమర్శించారు. 2016లో ఆన్‌లైన్‌లో డబుల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తు చేసుకున్నటువంటి పేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు ఇండ్లు సక్రమంగా కేటాయింపు చేయడం లేదని, దరఖాస్తు దారులందరికీ పూర్తిగా వెరిఫికేషన్ చేయలేదని, అందరి వెరిఫికేషన్ చేసిన తర్వాతనే కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని,డబుల్ బెడ్ రూంలు నిర్మించిన చోట స్థానికులకు 50 శాతం కేటాయించాలని, ఆన్‌లైన్ దరఖాస్తు దారులందరికీ వెరిఫికేషన్ చేసిన తర్వాత ఇండ్ల కేటాయింపు చేయకపోతే, పేద కుటుంబాలకు ప్రభుత్వ భూమిలో 60 గజాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులన్నిటినీ ప్రజలకు చెందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మధు, శోభ,ఉడతల మల్లేశా, బీ సురేష్, దుండిగళ్ల లక్ష్మి, భూతం రాదా,సురేష్, సోమయ్య,రామకష్ణ,లాల్ పటేల్,వెంకట్ రెడ్డి,బాలయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



బాపుఘాట్ వద్ద ఆశాల నిరసన

నవతెలంగాణ - ధూల్‌పేట్

ఆశ వర్కర్స్ కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయు కార్వాన్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో లంగర్ హౌస్ బాపు ఘాట్ మాత్మ గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు హైదరాబాద్ కమిటీ అధ్యక్షురాలు ఎం. మీనా, నగర్ నాయకులు జి. విఠల్, కార్వాన్ జోన్ కార్యదర్శి కళ్యాణ్, పి.ఎస్.ఎమ్ నాయకులు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

- సీఐటీయు సౌత్ జిల్లా అధ్యక్షురాలు ఎం మీనా
- పలు చోట్ల గాంధీ చిత్ర పటానికి వినతి

నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని సీఐటీయు సౌత్ జిల్లా అధ్యక్షురాలు ఎం మీన అన్నారు. 8వ రోజు సమ్మెలో భాగంగా చార్మినార్ వద్ద గాంధీ చిత్ర పటానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకు పారితోషికం



18వేలు పెంచి ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలన్నారు. వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. ఆశాలు ప్రారంభం నుంచి నేటి వరకు ప్రభుత్వ నిర్వహిస్తున్న అన్ని ప్రోగ్రాములకు, సర్వేలకు, రికార్డు రాయడం వంటి అనేక పనులను నిర్వర్తిస్తూ వచ్చారన్నారు. అనేక విధాలాగా ట్రైనింగ్లు, సర్వేలు, రిజిస్ట్రేషన్ చేయడం, ఆన్లైన్ పనులు చేస్తున్నారు అన్నారు. బీపీ, షుగర్, జ్వరం వంటి వాటికి మందులను సైతం అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న మందులను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు సూచనలను కల్పిస్తూ, గర్భిణీలకు, బాలింతలు, చిన్న పిల్లలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని విధాలా పనులు చేయించుకుంటున్న ప్రభుత్వం పారితేజం పెంచడంలో నిర్లక్ష్యంగా వహించడం దారుణం అన్నారు. వారికి వెంటనే జీతాలు పెంచి, పనుల భారాలను తగ్గించాలన్నారు. అధికారుల బెదిరింపులను ఆపాలని, పారితోషికం లేని పనులను వారితో చేయించకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి నాగేశ్వర్, మహేష్ దుర్గే, అబ్దుల్ సత్తార్, బాలు నాయక్, సఫియా, శ్రీదేవి, సంగీత, నికోదే, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవలందించే ఆశలపై ప్రభుత్వం నిర్లక్షం చేయడం దారుణమని సీఐటీయు సౌత్ జిల్లా కార్యదర్శి మీసాల శ్రావణ్ కుమార్, నాయకులు ఎం బాలు నాయక్ లు అన్నారు. తెలంగాణ ఆశ యూనియన్ సీఐటీయు గ్రేటర్ హైదరాబాద్ సౌత్ కమిటీ మలక్‌పేట్



నియోజకవర్గాల ఆధ్వర్యంలో సైదాబాద్ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆశ యూనియన్ నాయకులతో చర్చలు జరిపి పరిష్కరించాలన్నారు. లేని పక్షాన తమ పోరాటాన్ని జిల్లావ్యాప్తంగా ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో ఆశ యూనియన్ నాయకులు శ్రీదేవి, భాగ్య,శైలజ, కవిత, రిజ్వానా, నఫీస్, వజీహ, రేణుక, ఉమ్రాణి, ముక్రం ఉనీసా, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని సీఐటీయూ గోషామహాల్ జోన్ నాయకులు కే.జంగయ్య, పి.నాగేశ్వర్ లు డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా సమ్మెలో భాగంగా పురాణా పూల్ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడం



సరికాదన్నారు. యు.పి.హెచ్.సి.ల ఆశాలు రాజేశ్వరి, అందాలు, లక్ష్మిబాయి, శ్రీలత, రజినీ, చైతన్య శాంత తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ : ఆశ వర్కర్లు గాంధీజీ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి తమ సమస్యలను పరిష్కరించాలని మీర్‌పేట్‌లో వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ నాయకులు ,ఆశ వర్కర్లు మాట్లాడుతూ ఆశ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని 8 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మొద్దు నిద్రలో ఉందని తెలిపారు. 200 సంవత్సరాలు భారతదేశాన్ని పరిపాలించి దేశంలో ఉన్న సంపద కొల్ల కొట్టిన బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర



పోరాటానికి గాంధీజీ నాయకత్వం ద్వారా దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీజీ పాత్ర కీలకమని చెప్పారు. సమ్మె చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించకుండా రాజకీయాలు చేయడం, కార్మికులను బెదిరించడం, సమ్మెను విచ్చిన్నం చేయడం కాకుండా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు యాదయ్య ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దళితుల హక్కులు, సంక్షేమానికి నిరంతరం పోరాటలు

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మస్కు ప్రకాశ్ కారత్



నవతెలంగాణ-తుర్కయంజాల్

రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసే సంఘం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మస్కు ప్రకాశ్ కారత్ అన్నారు. సోమవారం కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేవీపీస్ కమిటీ ఆధ్వర్యంలో తుర్కయంజల్ మున్సిపాలిటీ రాగన్నగూడ లోని కేవీపీఎస్ జిల్లా కార్యాలయం వద్ద సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దళిత జాతి సంక్షేమం కోసం పాలకులు కృషి చేయాలన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో దళితులకు అనేక వాగ్దానాలు చేసి విస్మరించారని దళితుల కోసం ఇచ్చిన ప్రతి హామీ పేపర్ ప్రకటనకే పరిమితమైందని విమర్శించారు. దళితుల ఓట్లను తన రాజకీయ ఎదుగుదలకు వాడుకొని దళితులను వంచించడం సిగ్గుచేటు అన్నారు. పేదల సమస్యలు పట్టని పాలకులకు స్పష్టమైన అభివద్ధి హామీ ఇచ్చేవరకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు జిల్లాలో ఉన్న దళితులందరికీ దళిత బంధు ఇచ్చి దళితుల ఆదుకోవాలని జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వం 17700 ఎకరా పేదల భూముల్ని తీసుకొని హెచ్ఎండీఏ పేరుతో రియల్ ఎస్టేట్ చేస్తున్నదని అన్నారు. ఇది సరైంది కాదన్నారు. ఆనాడు ప్రభుత్వాలు దున్నుకొని బతకమని భూములు ఇస్తే నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం కంపెనీల పేరుతో ఆ భూములన్నీ గుంజుకుంటున్నదని, దీనిని మానుకోవాలని హెచ్చరించారు. లేదంటే పేద ప్రజలు తిరగబడతారని వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారన్నారు. రాబోయే రోజుల్లో కేవీపీఎస్ నిర్వహించే ప్రతి పోరాటానికి దళిత సమాజం పెద్ద ఎత్తున కదిలి రావాలని కోరారు. 8రోజుల పాటు జరిగే ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. కేవీపీఎస్ తుర్కయాంజల్ మున్సిపల్ కార్యదర్శి ఇల్లూరి భాస్కర్ పీఎస్ఎమ్ జిల్లా కార్యదర్శి గణే ష్, నాయకులు ఎం.జె వినోద్ కుమార్, శంకరయ్య, కె, శారదా, ఎమ్ సత్యనారాయణ, దావీదు, కె. కుమార్, రాజు, బి. మలాద్రి, ఎ. గణేష్, దనేశ్వర్ ,తదితరులు పాల్గొన్నారు.

టార్గెట్ సైక్లింగ్ పోటీలను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ-నాగోల్

టార్గెట్ సైక్లింగ్ పోటీలను టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. నాగోల్ లోని బండ్లగూడ టీసీసీ నాగరాజు కొత్తపల్లి, "టార్గెట్ సైక్లింగ్ ఛాంపియన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా జరుగుతున్న టీసీసీ తెలంగాణ సైక్లింగ్ సంబరాలు కార్యక్రమంలో భాగంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త బాల బాలికల పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. వారితోపాటు కాసేపు సరదాగా సైకిలింగ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టార్గెట్ సైక్లింగ్ ఛాంపియన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 33 జిల్లాల్లో టార్గెట్ సైక్లింగ్ ఛాంపియన్స్-2023 బాల బాలికలకు పోటీలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రతీ పల్లె పల్లెలో అవగాహన రావాలని ఈ సైక్లింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందరూ స్పోర్ట్స్ లో కూడా పాల్గొన్నాలని,చదువులో కూడా మంచి ర్యాంకులతో ముందుకు రావాలని అన్నారు. ఫౌండర్ నాగరాజు కొత్తపల్లి, "టార్గెట్ సైక్లింగ్ ఛాంపియన్స్ ఫౌండేషన్" వ్యవస్థాపకుడిగా, సైక్లింగ్ పట్ల ఆసక్తి ఉన్న వ్యక్తి అన్నారు. జాతీయ స్థాయిలో సైక్లింగ్ ఈవెంట్‌లలో పోటీపడేలా యువ వర్ధమాన సైక్లిస్టులను ప్రోత్సహించడం వారిని ప్రోత్సహించడంతోపాటు, తెలంగాణలో ముఖ్యంగా గ్రామీణ జిల్లాల్లో సైక్లింగ్ పట్ల అవగాహన కల్పించడం ఆయన లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమం తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలను కవర్ చేయాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేతకి గాంధీ సేవ పురస్కార్ అవార్డు

నవతెలంగాణ-చైతన్యపురి



అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి నరేందర్ రెడ్డి గాంధీ సేవ పురస్కార్-2023 అవార్డును సోమవారం అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ 34 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని కృషి చేస్తున్నందుకు గాను, సంచల నాత్మక ఫలితాలను సాధిస్తున్నందుకుగాను గాంధీ క్లబ్ ఇంటర్నేషనల్ 2023 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక గాంధీ సేవ పురస్కారాన్ని అందుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగిం చిందన్నారు. అందించిన సహకారానికి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు పొందడం ద్వారా సామాజిక బాధ్యత రెట్టింపు అయిందని తెలిపారు.

ఆరోగ్య సిబ్బంది సేవలు అభినందనీయం : కార్పొరేటర్



నవతెలంగాణ-ఉప్పల్

ఆరోగ్య సిబ్బంది సేవలు అభినందనీయమని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. చిల్కానగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో ఆయుష్మాన్ భవ గ్రామ/వార్డు సభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత, మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ సూపర్‌వైజర్ ప్రకాష్, వైద్య సిబ్బంది సిగ్మతుల్లా, ప్రమీల, లక్ష్మి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, బీఆర్‌ఎస్ నాయకులు బనాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్,బాణాల నారాయణరెడ్డి, రామానుజన్, ముధం శ్రీనివాస్ యాదవ్, బాలు, శ్యాం తదితరులున్నారు.

అక్రమ అరెస్టు సిగ్గుచేటు : ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

- 'మంత్రి మల్లారెడ్డి మాటలు పట్టుకుని మాపై పోలీసుల దాడులు'



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం వెంకటాపురం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ బాధితులతో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి శాంతియుతంగా నిరసన చేస్తుంటే పోలీసు లు అక్రమంగా అరెస్టు చేశారు. అరెస్టు చేసే క్రమంలో జరిగిన తోపులాటలో ఎంపీపీకి అధిక రక్తపోటు రావడంతో వజ్ర హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల పక్షాన సమస్యలపై ప్రశ్నించే హక్కు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి విరుద్ధంగా బీఆర్‌ఎస్ ప్రవర్తిస్తుందన్నారు. పోలీసులు వీధి దీపాలు, లైట్లు ఆపేసి విచక్షరహితంగా ప్రవర్తించారని వాపోయారు. పోలీసులు ప్రభుత్వానికి తొత్తులుగా పనిచేస్తున్నారని విమర్శించారు.

పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లుల సాధనకు ఉద్యమించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం వినోద, సీఐటీయు జిల్లాకార్యవర్గ సభ్యురాలు ఎన్. సబిత
- సమస్యను పరిష్కరించాలని కార్మికులతో కలిసి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-ఘట్కేసర్

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం వినోద, సీఐటీయు జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎస్. సబిత కార్మికులతో కలిసి గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె న్యాయమైందన్నారు. జీవో 8 ప్రకారం వేతనాలు ఏరియర్స్‌తో చెల్లించాలన్నారు. అప్పు చేసి విద్యార్థులకు వండిపెట్టినప్పటికీ ప్రభుత్వం కొన్ని నెలలుగా వేతనాలు పెండింగ్ ఉంచడం శోచనీయమన్నారు. అక్షయపాత్ర వంటి స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజనాన్ని అప్పగించి కార్మికులకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం పూనుకుం టుందన్నారు. గుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, గుర్తింపు కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సీఐటీయూ ఘట్కేసర్ మండల కమిటీ అధ్యక్షురాలు పుష్ప, కార్యదర్శి శీను, ఉపాధ్యక్షురాలు ప్రేమలత, కల్యాణి, లావణ్య, పద్మ, సహాయ కార్యదర్శి పద్మ, శివరాణి, అనసూర్య జ్యోతి జాకీరా, నర్సమ్మ, యాదమ్మ, భాగ్య, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి కలను నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-కీసర

పేద ప్రజల ఇంటి కలను నెరవేర్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 258లో నిర్మించిన 3200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని అహ్మద్ గూడలో నిర్మించిన 2000 ఇండ్లను మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్‌తో కలిసి లబ్దిదారులకు అందజేశారు. నగరంలోని చార్మినార్ మలక్‌పేట్ ఎల్బీనగర్, అంబర్‌పేట్, మల్కాజిగిరి ప్రాంతాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ..దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనే అమలవుతున్నాయని తెలిపారు. కేసీఆర్ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాడని కొనియాడారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు గడుస్తున్నా గత ప్రభుత్వాలు పేదలను పట్టించుకోలేదన్నారు. రాంపల్లి గ్రామస్థులకు 10 శాతం ఇండ్లు కేటాయించేలా కలెక్టర్‌తో మాట్లాడానని చెప్పారు. కార్యక్రమంలో మేడ్చల్ కలెక్టర్ అమోయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జీహెచ్ ఎంసీ అధికారులు, నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ఇండ్లు ఇవ్వాలని మంత్రి మల్లారెడ్డిని ప్రశ్నించిన కౌన్సిలర్ సరిత

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకు కేటాయించాలని నాగారం మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ సరితా రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం రాంపల్లిలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి మంత్రి మల్లారెడ్డి హాజరయ్యారు. కాగా నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి ఇండ్లు కేటాయిస్తుండడంతో స్థానికులకు ఎందుకు కేటాయిస్తాలేరని ఆమె మంత్రిపై మండిపడ్డారు. ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పుడు స్థానికులకు 10 శాతం ఇస్తామని ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. దీంతో మహిళా పోలీసులు కౌన్సిలర్‌ను సభ నుంచి బయటకు పంపించారు.

'గాంధీ జీవితం ప్రపంచానికే స్ఫూర్తిదాయకం'



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహాత్మాగాంధీ జీవితం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమ అని టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డి అన్నారు. గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.రఘుమారెడ్డి హాజరై మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్ర పటాల కు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ జీవితం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమన్నారు. సత్యం, అహింస అనే పదునైన ఆయుధా లతో గెలుపును సొంతం చేసుకోవచ్చని నిరూపించారని తెలిపారు. దేశానికి స్వాతంత్రం అందించి న మహానాయకుల్లో లాల్ బహదూర్ శాస్త్రి ఒకరు అన్నారు. సంస్థ డైరెక్టర్‌లు టి.శ్రీని వాస్, మదన్‌మోహన్ రావు, ఎస్. స్వామి ెడ్డి, జి.గోపాల్, శ్యాంబా బు, సీజీఎం పి.ఆనంద్, జీఎం మజీదుల్లాహ్‌ఖాన్, ఎస్ఈ శ్రీనివాస్ నివాళ్లు అర్పించారు.

నిమ్స్ హాస్పిటల్‌లో

పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. హాస్పిటల్ డైరెక్టర్ నగరి భీరప్ప, సూపరింటెండెంట్ సత్యనారాయణతో కలిసి గాంధీకి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిమ్స్ వైద్యులు ఉన్నారు.



'అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లో చేరికలు'



నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని మంత్రి మల్లారెడ్డి అన్నారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూరు గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో జహంగీర్, రాజు, ప్రవీణ్, శివ, శ్రీధర్, చందు, అజయ్, ప్రసాద్, శ్రీను, ప్రవీణ్, హరికృష్ణ, పవన్, గణేష్, ఉదయ్ కిరణ్, సత్యనారాయణ, నవీన్, వినయ్, ఓంకార్, బాబు, ప్రసాద్, రవి, రాజు ఉన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ శ్రీకాంత్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, ఉపర్పంచ్ అంజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ భిక్షపతి, వార్డు సభ్యులు సత్యనారాయణ, గ్రామీణ యువజన కార్యదర్శి సంతోష్‌రెడ్డి, రమేష్, శేఖర్, రాజు ఆంజనేయులు , స్వామి, అబ్దుల్, రమేష్ , వెంకటేష్ గౌడ్, సాయి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయి గౌడ్ , మహేష్ గౌడ్ , ఆడెపు రాజుతదితరులు పాల్గొన్నారు.

మనువాద విధానాలను ప్రతిఘటించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం. వినోద, ● కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యురాలు ఎన్. సబిత



నవతెలంగాణ-ఘట్కేసర్

కేంద్రంలోని బీజేపీ సర్కార్ అనుసరిస్తున్న మనువాద విధానాలను ప్రతిఘటించి సామాజిక న్యాయం కోసం కేవీపీఎస్ చేస్తున్న కృషి అభినందనీయమని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం. వినోద, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యురాలు ఎన్. సబిత అన్నారు. సోమవారం ఘట్‌కేసర్‌లోని ప్రజాసంఘాల కార్యాలయాల్లో కేవీపీఎస్ 25 వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జెండాను జిల్లా కమిటీ సభ్యురాలు సిహెచ్.మహేశ్వరి ఎగురవేశారు. అనంతరం ఎం. వినోద, ఎన్.. సబితలు మాట్లాడుతూ..దళితుల హక్కుల కోసం కేవీపీఎస్ నిర్విరామ పోరాటాలు చేస్తుందన్నారు. ఆత్మ గౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యంగా కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం, శ్మశాన స్థలాల జీవో 1235, 101 యూనిట్ల ఉచిత కరెంటు జీవో 342, కులాంతర వివాహాల జంటలకు రూ.2.50లక్షల ప్రోత్సాహం వంటి విజయాలను కేవీపీఎస్ సాధించిందన్నారు. ఆర్టికల్ 14 నుంచి 19 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే అన్నారు. దళితులకు నేడికీ ఆలయాల్లోకి రానివ్వడం లేదన్నారు. దళితులపై దాడులు, కుల దురాహంకార హత్యలు, సాంఘిక బహిష్కరణలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పాలకుల అసమర్ధతకు నిదర్శనమన్నారు. దళితులకు కేటాయించిన నిధులను పక్కదారి మళ్లిస్తే అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. దళితులు నేటికీ అంధకారంలోనే ఉన్నారని పేర్కొన్నారు. దళితులను పట్టించుకోని ప్రభుత్వాలను బొంద పెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల ఉపాధ్యాక్షురాలు మహేశ్వరి, ప్రేమలత, హేమలత, సుజాత, నరసమ్మ, మౌనిక, చంద్రమోహన్, పద్మ, లావణ్య, యాదమ్మ, భవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తాం

- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-కీసర

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామనిటీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అమలు చేసే ఆరు గ్యారెంటీల పథకాలను నాగారం మున్సిపల్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓం ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గడపగడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1200 మంది అమరవీరుల త్యాగాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. నేడు టీఆర్ఎస్ పాలనలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆరు గ్యారెంటీల ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రజా సంక్షేమాన్ని పక్కకు పెట్టిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎక్కడ చూసినా భూకబ్జాలు, అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌ను రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుశాంత్ గౌడ్, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, కౌన్సిలర్ శ్రీలత, హరిబాబు, ఓబీసీ సెల్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ శ్రీశైలం, నాగారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ మైపాల్‌రెడ్డి, పొట్ట విగ్నేష్ కురుమ, మల్లేష్, భూమయ్య, ఎలాసాని బాలరాజ్ యాదవ్ తదితరులున్నారు.

ప్రజల ఆరోగ్యంపై కార్పొరేటర్ సమావేశం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్‌లోని ప్రజల ఆరోగ్యంపై కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ సోమవారం హెల్త్ వర్కర్స్, ఆశా వర్కర్స్‌తో వార్డు కార్యాలయంలో సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో వృద్దులు, మహిళలు, పిల్లలకు సంబంధించి బీపీ, షుగర్, మలేరియా, డెంగ్యూ లాంటి ఆరోగ్య సమస్యలు గుర్తించి బస్తీ దవాఖానకు సమన్వయం చేయాలని సూచించారు. గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్‌కిట్ అందజేసి సమయానికి మందులు వేసుకునేలా సూచనలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డివిజన్ హెల్త్ వర్కర్స్ నాగుబాయి, బాలగీత, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కాలికి బలపం కట్టుకుని తిరుగుదాం

- మల్లారెడ్డి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం మనందరి బాధ్యత ● బోడుప్పల్ అధ్యక్షుడు నరసింహా రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస విజయం కోసం కాలుకు బలపం కట్టుకుని ఇంటింటికీ తిరిగి పార్టీని గెలిపించాలని బోడుప్పల్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహరెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బోడుప్పల్‌లో కాంగ్రెస్ బలోపేతం కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని కోరారు. పార్టీ బలోపేతం కోసం మాజీ వార్డ్ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు అనేక మంది పార్టీలో చేరడం ఇంకా బలాన్ని ఇస్తుందన్నారు. మాజీ వార్డ్ సభ్యుడు బొమ్మకు రమేష్, మాజీ ఎంపీటీసీలు తోటకూర అశోక్ యాదవ్, వీరాచారి, నాయకులు బొమ్మకు శ్రీనివాస్, పులకండ్ల శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ గెలుపు కోసం తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

బోడుప్పల్‌కు రూపాయి ఇవ్వని మంత్రి మల్లారెడ్డి

బోడుప్పల్ ప్రజలు చెల్లించే పన్నుల రూపంలో వచ్చిన నిధులతో మంత్రి మల్లారెడ్డి సోకులు పడుతున్నారే కానీ తన ఎమ్మెల్యే నిధుల నుండి ఒక్క రూపాయి కూడా తేలేదని ఎలగొని బాల్‌రాజ్ గౌడ్ మండిపడ్డారు. మల్లారెడ్డి చేతగాని తనం వలనే బోడుప్పల్ వెనుకబడిందని వాపోయారు.

కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తరుణ్ గౌడ్, బోడుప్పల్ 6వ డివిజన్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, బీ బ్లాక్ కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ నగర ప్రదాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యుడు కర్రి శివశంకర్, సీనియర్ నాయకులు పొద్దుటూరి వెంకటేష్ గుప్త, ఫక్కీర్ హరినాధ్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ నాయకురాలు ఆకుతోట గీతా రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె.నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకు లు అసర్ల బీరప్ప, సింగిరెడ్డి రాజారెడ్డి, రాపోలు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి ఆశా వర్కర్ల వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆశావర్కర్లు గాంధీ జయంతి సందర్భంగా సోమవారం చీర్యాల్ చౌరస్తా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలియజేసినట్టు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎం.రేవతి కళ్యాణి తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వానికి తమ సమస్యలు పరిష్కరించే గుణాన్ని ప్రసాదించాలని చీర్యాల్ చౌరస్తాలో ఉన్న గాంధీ విగ్రహానికి తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ, జయప్రద, రాధ, సరిత,, ఆశావర్కర్స్, పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : కృష్ణారెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మండల రైతుబంధు కమిటీ అధ్యక్షుడు కంతం కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని అలియబద్ గ్రామానికి చెందిన ఎనబోయిన కిష్టమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.42,500చెక్కును సోమవారం బాధితురాలికి అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఇమ్రాన్, రాజు, వెంకటేష్, మల్లేష్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు సరికాదు : విక్రమ్‌రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగించే రీతిలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ప్రారంభానికి విచ్చేస్తున్న మంత్రి మల్లారెడ్డిని అడ్డుకోవడానికి ప్రయత్నం చేసిన బీజేపీ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి బషీరాబాద్ పోలీస్ స్టేషనుకి తరలించారు. ఈ సంద ర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాత్రికి రాత్రి విగ్రహాలను ఏర్పాటు చేయవల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహం కన్నా గాంధీ విగ్రహం ఎత్తులో ఉండాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం వలన సమాజానికి ఏమి సందేశము ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చౌరస్తా గుండా నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు, ప్రజలు తిరుగుతూ ఉంటారని ఇప్పుడు ఉన్న విగ్రహం వలన అనేక ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. దానికి తోడు మరో ఎత్తైన విగ్రహం ఏర్పాటు చేసి ప్రమాదాలకు కరణమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ బెరి ఈశ్వర్, అమరం మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్, మున్సిపల్ అధ్యక్షులు ఉషిగారి శ్రీనివాస్, కౌన్సిలర్లు అమరం సరస్వతి, సముద్రాల హంసరాణి, బీజేవైయం మేడ్చల్ రురల్ జిల్లా అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, యువ మోర్చ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మహేష్, విక్రమ్ సుంకు నవీన్, శ్రీకాంత్ ఉన్నారు.

హేమంత్ మృతిపై న్యాయ విచారణ జరిపించాలి

- కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి ● ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థి హేమంత్ మృతిపై న్యాయ విచారణ జరిపించి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రామంతపూర్ డివిజన్ వివేక్‌నగర్ స్ట్రీట్ నెంబర్ 10లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో హేమంత్ అనే విద్యార్థి యూకేజీ చదువుతున్నాడు అని తెలిపారు. స్కూల్‌లో హేమంత్ తలపై టీచర్ కొట్టడంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో చనిపోయినట్టు తెలిపారు. హోంవర్క్ చేయలేదని టీచర్ కొట్టడం వల్లనే హేమంత్ చనిపోయినట్టు హేమంత్ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హేమంత్ మతి పట్ల న్యాయ విచారణ జరిపించి, కష్ణవేణి టాలెంట్ స్కూల్‌పై కఠిన చర్య తీసుకోవాలని విద్యాధికారులను డిమాండ్ చేశారు. విద్యార్థులను భయబ్రాందులకు గురిచేసి, కొట్టి చదువు నేర్పించాలనే ఆలోచన కష్ణవేణి టాలెంట్ స్కూల్ టీచర్లకు రావడం దుర్మార్గం అన్నారు. ప్రేమతో విద్యార్థులు ఏ రకంగా అయితే చదవగలడో ఆ విధంగా చదువు అందించే ప్రయత్నం చేయాలన్నారు. హేమంత్ మృతి బాధాకరం అన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలపై విద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రయివేటు పాఠశాలల్లో ఏం జరుగుతుందో కూడా విద్యాధికారులకు తెలియడం లేదన్నారు. ఇదంతా విద్యాధికారుల నిర్లక్ష్యంతోనే జరుగుతుందన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గుర్తింపు, లేకుండా నడు పుతున్న ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. పాఠశాలల్లో చదువు చెప్పే టీచర్లు తమ కోపాలని విద్యార్థులపై చూపించడం సరికా దన్నారు. హేమంత్ మృతి పట్ల విద్యాధి,కారు వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో డీఈఓ కార్యాలయం, కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. హేమంత్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు.

జర్నలిస్టుల ఆందోళనకు రాగిడి సంఘీభావం



నవతెలంగాణ-కాప్రా

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో భాగంగా మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ జర్నలిస్టులు కాప్రా సర్కిల్ ఆఫీస్ ఆవరణలో ఆందోళన చేశారు. వారికి కాంగ్రెస్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి సోమవారం సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేసి అక్రెడిషన్, రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలన్నారు. ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-మేడ్చల్

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జెకె హరినాథ్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టు ఎండీ బారి,ఉపాధ్యక్షుడు జీ.శివ, నియోజకవర్గ సభ్యుడు జీ.పరమేష్, విశ్వ, కమలాకర్ రెడ్డి, తిరుపతి, వెంకట్ రెడ్డి,మహేష్ పాల్గొన్నారు.

లౌకిక వాదానికి కృషి చేయాలి : వీ.ఎస్.బోస్

నవతెలంగాణ-కాప్రా

లౌకికవాద పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్. బోస్ పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సీపీఐ ఉప్పల్ నియోజకవర్గం హెచ్‌బీ కాలనీలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయులలో గాంధీ ప్రముఖులని వారు అన్నారు. మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని కార్మికులకు ఏ రకంగా అయితే ఉపాధి కల్పిస్తున్నారో, అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో ఉంటున్న అసంఘటిత రంగ కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బండారి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి ఎస్డీఎల్ ఫర్గింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ చైర్మెన్ పేరిచెర్ల కృష్ణమరాజు 79వ పుట్టినరోజు సందర్భంగా క్రాంతి రాయల్ పార్క్ అపార్టెమెంట్స్‌లోని వారి నివాసానికి వెళ్లి బండారి లక్ష్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నీలం రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, ప్రెసిడెంట్ జగపతి రాజు, రాయలసీమ క్షత్రియ సేవాసమితి కాప్రా డివిజన్ అధ్యక్షుడు వెంకటరాజు, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

చాక్లెట్ ఆశ చూపి బాలికపై లైంగికదాడికి యత్నం

- మేడిపల్లి పీఎస్ పరిధిలో ఘటన

నవతెలంగాణ-బోడుప్పల్

చాక్లెట్ ఆశ చూపి బాలికపై లైంగిక దాడికి యత్నించిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. మేడిపల్లి సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్కారు బడిలో రెండో తరగతి చదువుతున్న బాలికకు అదే ప్రాంతంలో జిమ్‌లో పని చేసే యువకుడు బాలికకు చాక్లెట్ ఇస్తానని చెప్పి జిమ్‌లోకి తీసుకెళ్లాడు. జిమ్‌లో నుండి బాలిక అరుపులు రావడంతో అనుమానం వచ్చిన బాలిక తల్లి, స్థానికులు జిమ్ లోపలికి వెళ్లి బాలికను కాపాడి యువకుడికి దేహశుద్ధి చేసి మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై అత్యాచారం, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు మేడిపల్లి సీఐ సైదులు తెలిపారు.

9

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

మంగళవారం | అక్టోబర్ 03, 2023 | www.navatelangana.com

'డబుల్' ఇండ్ల లబ్దిదారులకు బస్సులు ఏర్పాటు

- కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని మెట్రో ప్రొవిజన్ వద్ద, సోమవారం డబుల్ బెడ్ రూమ్‌లు వచ్చిన వారి కోసం బస్సులు ఏర్పాటు చేశారు. వారందరికీ కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, సిట్.సుజాతా, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని గాంధీ జయంతి సందర్భంగా సోమవారం గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలియజేయడం జరిగిందని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హేమలత తెలియజేశారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యలు పరిష్కరించే గుణాన్ని ప్రసాదించాలని మల్కాజిగిరి చౌరస్తాలో ఉన్న గాంధీ విగ్రహానికి తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సుమలత, వసంత , హేమలత , రాణి, వసంత, సక్కుబాయి, శశికళ , రాధా తదితరులు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు. నవతెలంగాణ-మల్కాజిగిరి

హిందు-ముస్లింల ఐక్యతను దెబ్బతిస్తున్న బీజేపీ



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం సీపీఐ మండల పార్టీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ హమాలి అడ్డ, జగద్గిరిగుట్ట, గాంధీనగర్‌లలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. అందరికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేని కేసీఆర్ కండ్లు తెరిపించండి అంటూ వినతిపత్రం, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మహాత్మ గాంధీ నాడు హిందు ముస్లింల మధ్య ఘర్షణలు నివారించేందుకు ఆమరణ నిరాహారదీక్ష కూర్చొని హిందు ముస్లింలు ఘర్షణలు నివారించి శాంతి నెలకొల్పితేనే దీక్ష విరమిస్తానని చెప్పి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దీక్షను కొనసాగించారని దాన్ని తట్టుకోలేని హిందూమహాసభ నాయకులు గాడ్సేను ఉసిగొల్పి గాంధీని హత్య చేశారని అన్నారు. నాటి సంఘటనను దృష్టిలో పెట్టుకొని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆర్ఎస్ఎస్‌ను నిషేదించారని ఇప్పుడు అదే ఆర్ఎస్ఎస్ వారు పటేల్‌ను తమ నాయకుడిగా, హిందు అభిమానిగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారని కానీ అది అసంభవం అని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలందరికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని హామీలు ఇచ్చి లక్షల్లో దరఖాస్తులు స్వీకరించి వేలల్లో ఇండ్లు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ఒకవేళ ఇండ్లు ఇవ్వలేని స్థితిలో ఉంటే ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడి ఇండ్లు లేని వారికి కనీసం 80 గజాల స్థలమైనా పంచాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ప్రజలను చైతన్యవంతులను చేసి ఈ సర్కారును వచ్చే ఎన్నికల్లో ఓడగొట్టుతామని హెచ్చరించారు. సీపీఐ మండల కార్యదర్శి రాము, కోశాధికారి సదానంద్, ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్, కార్యవర్గ సభ్యులు ప్రజానాట్య మండలి నాయకులు రాములు, కృష్ణ, మాజీ కౌన్సిలర్ నర్సయ్య, శాఖ కార్యదర్శులుపాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి నందికంటి శ్రీధర్..!

- ఎమ్మెల్సీ లేదా నామినేటెడ్ పదవి ఆఫర్
- టికెట్ రాకపోవడంతో అలక.. ఫలించని బుజ్జగింపులు
- మైనంపల్లి రాకతో మారిన రాజకీయ సమీకరణాలు
- రాజీనామా చేస్తున్నట్టు నందికంటి ప్రకటన



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. మల్కాజిగిరి అసెంబ్లీ టికెట్ ఆశించిన ఆయన.. మైనంపల్లి రాకతో టకెట్ దక్కదనే అభిప్రాయానికి వచ్చారు. పార్టీని వీడటానికి సిద్ధమై, సోమవారం కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. కాగా, త్వరలోనే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ అధిష్టానం నుంచి నందికంటికి ఎమ్మెల్సీ లేదా నామినేటెడ్ పదవి ఆఫర్ రావడంతో ఆయన గులాబీ తీర్థం పుచ్చుకోనున్నట్టు తెలుస్తోంది. మల్కాజిగిరి నియోజకవర్గం అల్వాల్ ప్రాంతానికి చెందిన నందికంటి శ్రీధర్ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నారు. అల్వాల్ మున్సిపాల్టీ యూత్ ప్రెసిడెంట్‌గా తొలి పదవి చేపట్టిన శ్రీధర్ అంచలంచెలుగా ఎదిగారు. ఆ తర్వాత రంగారెడ్డి ఉమ్మడి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 2000లో అల్వాల్ మున్సిపాల్టీ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2009లో జీహెచ్ఎంసీ కార్పొరేటర్‌గా పని చేశారు. 2014లో మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేస్తుండగా.. జిల్లాల విభజనలో భాగంగా 2021లో కాంగ్రెస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఈ పదవిని నందికంటి రెండుసార్లు చేపట్టారు. ఇక మల్కాజిగిరి, మెదక్ టికెట్లు సీట్లు మైనంపల్లికే కేటాయించేందుకు కాంగ్రెస్ అధిష్టానం రెడీ అయ్యిందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో నందికంటి పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు.

ఫలించని బుజ్జగింపులు

మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్‌లో చేరుతున్నారనే వార్తలు వస్తున్నప్పటి నుంచి మల్కాజిగిరి టికెట్ దక్కుతుందో.. లేదో..? అని నందికంటి శ్రీధర్ ఆందోళన చెందుతూ ఉన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన నందికంటి శ్రీధర్ టికెట్ కోల్పోనుండటంతో కాంగ్రెస్ అధిష్టానం నష్టనివారణా చర్యలు చేపట్టింది. నచ్చజెప్పేందుకు పార్టీ ముఖ్య నాయకులను రంగంలోకి దింపింది. శ్రీధర్‌ను ఢిల్లీకి ఆహ్వానించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి శ్రీధర్‌ను ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ వద్దకు తీసుకెళ్లగా, రాహుల్ గాంధీ బుజ్జగించారు. పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, పార్టీ పదవుల్లో తప్పకుండా ప్రాధాన్యత ఇస్తామని హామీని చ్చారు. అందకుముందే సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీలు మధుయాష్కీ, మల్లురవి, హనుమంతరావు నందికంటి శ్రీధర్ ఇంటికి వెళ్లి బుజ్జగించారు. మైనంపల్లి చేరికపై శ్రీధర్‌తో చర్చించారు. ఈ బుజ్జగింపులేవీ నందికంటి శ్రీధర్‌ను సంతృప్తి పర్చలేకపోయాయి. దీంతో ఆయన పార్టీ మారడానికే సిద్ధమయ్యారు.

నందింకటికి బీఆర్ఎస్ గాలం

మల్కాజిగిరి టికెట్ ఆశించి భంగపడ్డ నందికంటి శ్రీధర్‌కు బీఆర్ఎస్ గాలం వేస్తోంది. పార్టీలోకి లాగేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే కొంతమంది బీఆర్ఎస్ నాయకులు నందికంటితో సంప్రదింపులు జరిపినట్టు ప్రచారం జరుగుతోంది. కంటోన్మెంట్‌కు చెందిన నందికంటి సమీప బంధువు, ఓ బీఆర్ఎస్ నేతతో బీఆర్ఎస్ నేతలు రాయభారం నడిపినట్టు సమాచారం. మంత్రి కేటీఆర్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని, భవిష్యత్‌లో ఎమ్మెల్సీ, లేదా నామినేటెడ్ పోస్టు ఇప్పిస్తామని భరోసా కూడా ఇచ్చినట్టు సమాచారం.

మారుతున్న రాజకీయ సమీకరణాలు

మల్కాజిగిరి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన నేతలు పార్టీలు మారుతూ రాజకీయాన్ని రసవత్తరం చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరగా.. కాంగ్రెస్‌కు మేడ్చల్-మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇక ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి మల్లారెడ్డి అల్లుడు, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రచారం మొదలు పెట్టారు. ఈ పరిణామాలన్నీ చకచకా జరిగిపోతుండంతో రాజకీయ సమీకరణాల్లోనూ చకచకా మార్పులు వస్తున్నాయి.

డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో సోమవారం ఘనంగా మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎంఅండ్‌హెచ్ ఓ డాక్టర్ జె.వెంకటి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్ముని పాత్ర చిరస్మణీయం అన్నారు. భారతదేశం ఉన్నంత కాలం మహాత్మాగాంధీ పేరు దేశ ప్రజల హదయాల్లో చిరస్థాయిగా ఉంటుందని తెలిపారు. ప్రపంచానికి అహింస సిద్ధాంతంను పరిచయం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అని పేర్కొన్నారు. ఒకరి రక్తదానం మరకరికి ప్రాణం దానం అని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. తాను ఇప్పటి వరకు 23 సార్లు రక్తదానం చేసినట్టు చెప్పారు. 100 రోజులకోసారి రక్త దానం చేయవచ్చు అని తెలిపారు. శ్రమదానం, రక్తదానంలను బాపూజీ జయంతి సంధ్భంగా ప్రతి వ్యక్తి తన జీవితంలో భాగంగా చేసుకోవాలని, అదే మనం బాజూజీకి అర్పించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో ఐపీఎం నుంచి వచ్చిన టీమ్ దాతల నుంచి రక్తం సేకరించింది. 34 యూనిట్‌ల రక్తంను వారు దాతల నుంచి సేకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్రితారెడ్డి, డాక్టర్ ఖలీల్, డ్టార్ గిరిజ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నిరంజన్, వై.గీతాలు, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన ఆయుష్మాన్ భారత్ సేవా పక్వాడ కార్యక్రమాలు



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గత నెల 17వ తేదీన మొదలైన ఆయుష్మాన్ భారత్ సేవా పక్వాడ కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. గాంధీ జయంతి సందర్భంగా ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభలో జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలపై హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో 15 రోజుల కార్యక్రమాలు నిర్వహించారు. ఆరోగ్యమేళా సమీక్ష నిర్వహణపై కమ్యూనిటీ నిశ్చితార్థాన్ని ప్రోత్సహించడం, జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఈ కార్యకలాపాలు చాలా అవసరమని తెలిపారు. ఈ చర్యలు జ్ఞానం,ం అభిప్రాయాన్ని పంచుకోవడానికి, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు, కమ్యూనిటీ ప్రతినిధుల మధ్య సహకారానికి వేదికగా పని చేశాయని తెలిపారు. ఈ సమీక్షల సందర్భంగా, వివిధ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల గురించి సంఘం సభ్యులకు అవగాహన కల్పించడానికి, తెలియజేయడానికి జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలపై ఆరోగ్య చర్చలు నిర్వహించబడతాయి అని, వ్యాధి నిరోధక టీకాలు, మాతా శిశు ఆరోగ్య సేవలు, వ్యాధి నివారణ చర్యలు వంటి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడంలో ఈ చర్చలు కీలక పాత్ర పోషించాయి అని చెప్పారు. అట్టడుగు స్థాయిలో కమ్యూనికేషన్, విద్యను పెంపొందించడం ద్వారా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆరోగ్య సంరక్షణ ప్రదాతల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందని, సమాజం, చివరికి మెరుగైన ఆరోగ్య సంరక్షణ ఫలితాలు, పౌరుల శ్రేయస్సుకు సహకరిస్తుందన్నారు.

ఆశా వర్కర్లకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో గత ఎనిమిది రోజులుగా ఆశా వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె సమ్మెకు మద్దతు తెలుపుతూ బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లిమట్టే.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం బాలానగర్ వార్డ్ ఆఫీసు దగ్గర ఉన్న మహాత్మా గాంధీ విగ్రహంకి వినతిపత్రం అందజేశారు. కరోనా సమయంలో వారు చేసిన సేవ మరువలేనిదని అన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ గర్భిణీ స్త్రీలకు అన్నివేళలా సౌకర్యాలు సమకూరుస్తూ ప్రజల కోసం పాటుపడే ఆశ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం కల్పించలేని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదు అని గుర్తు చేశారు. వారికి న్యాయం జరిగేంత ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సీఐటీయూసీ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్స్‌ల సహనంతో అడ్డుకుంటున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కానీ వారి జీతాలతో నడి రోడ్డు పై పడేసారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశలకు ఫిక్స్ వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, పిఎఫ్ ,హెల్త్ కార్డు ఆశలకు, ఏఎన్ఎం అవకాశాలు వారి సమస్యలన్నిటిని పరిష్కరించే విధంగా చర్చలు జరపాలని అన్నారు. ఈ ఎనిమిదవ రోజు నిరవధిక సమ్మెకు ఏఐటీసీ కూకట్‌పల్లి నాయకులు కృష్ణ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఆశలు సౌభాగ్యమ్మ, సబియా, జీనా మౌనిక, ఎన్.విజయలక్ష్మి, వినోద, మంజుల, మేకల మౌనిక, కనక దుర్గ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఐక్య చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నిడిగొండ లక్ష్మణ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీసీ ఐక్య చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్, మగ్దూం నగర్ ప్రాంతానికి చెందిన నిడిగొండ లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ ఐక్య చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్ నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలలో బీసీ కమిటీలు వేసి బీసీ కులాల ఐక్యత, రాజ్యాధికారం కోసం బీసీ కులాల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ, వారి హక్కుల కోసం నిరంతరం పనిచేయాలని సూచించారు. నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన నిడిగొండ లక్ష్మణ్ మాట్లాడుతూ బీసీల కోసం తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవి అందజేయడం మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

గణేష్ లడ్డు రూ. 1,25,000 దక్కించుకున్న కృష్ణ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ప్రకాష్ నగర్‌లో, శ్రీ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండలంలోని గణనాథుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ముందుగా వినాయకుడి లడ్డు ప్రసాదం వేలం పాటలో లక్ష ఇరవై వేల రూపాయలకు అరిపాక కృష్ణ దక్కించుకున్నారు. అనంతరం బ్యాండ్ మేళాలతో, ఒగ్గు కళా నృత్యాలతో వినాయక నిమజ్జనంను భక్తులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చేగూరి మహేందర్, రాఘువేందర్, సాయి ప్రకాష్ నారన్ రాజు, నరేందర్, శివ, శ్రీధర్ పత్ర దుర్గారాజ్, కృష్ణ, హర్షిత్ పాల్గొన్నారు.

మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బీసీలకే టికెట్ కేటాయించాలి



- మల్కాజిగిరి బీసీ ఐక్య వేదిక డిమాండ్

నవతెలంగాణ-మల్కాజిగిరి

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మల్కాజిగిరి నియోజకవర్గంలో బీసీలకే టికెట్ కేటాయించాలని మల్కాజిగిరి బీసీ ఐక్య వేదిక డిమాండ్ చేసారు. గాంధీ జయంతి సందర్భంగా మల్కాజిగిరి గాంధీ పార్క్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి బీసీ ఐక్య వేదిక సభ్యులు నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఐక్య వేదిక సభ్యులు మండలి రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ రానున్న ఏసంబ్లీ ఎన్నికలలో మల్కాజిగిరి నియోజకవర్గం టికెట్లను అన్ని పార్టీలు బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో సుమారు 40శాతం ఉన్న బీసీలకు టికెట్లు కేటాయించకుండా రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓట్లు కోసమే వాడుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బీసీలకు టికెట్ కేటాయించకపోతే బీసీలు అందరూ కలిసి స్వతంత్ర అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకుంటామని తెలిపారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీ డివిజన్‌కు చెందిన 20 మంది బీజేపీ, కాంగ్రెస్ మహిళా నేతలు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో ఆయన క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో కోట్లాది రూపాయాలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కండ్ల ముందు కనిపిస్తున్న ఈ అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు మహనీయుల అడుగుజాడల్లో నడవాలి



- బాపూజీ హై స్కూల్ చైర్మెన్ నవ్వా ప్రభాకర్ రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేటి విద్యార్థులు దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించిన మహనీయుల అడుగుజాడల్లో నడవాలని బాపూజీ హై స్కూల్ చైర్మెన్ నవ్వా ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం గాంధీజీ 154 జయంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్‌లోని బాపూజీ హై స్కూల్ ఆవరణలో గల గాంధీజీ విగ్రహనికి అధ్యాపక బృందం, విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుండి జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ వరకు విద్యార్థులతో కలిసి రోడ్ల కిరువైపులా ఉన్న చెత్తాచెదారాలను శుభ్రం చేయించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపూజీ పాఠశాల స్థాపన బాపూజీ ఆశయాలకు అనుగుణంగానే కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవ్ టీవీ ఛానల్ చీఫ్ ఎడిటర్ పర్స సాయిబాబా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

అర్హులకు 'డబుల్' ఇండ్లు అందేలా చర్యలు



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్‌లోని మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సీపీఐ నిజాంపేట్ శాఖ కార్యదర్శి అశి.యాదయ్య అధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి స్థానికులకు 70 శాతం డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలి అని అలాగే స్థానికులకు 70శాతం డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్‌లు అప్లయ్ చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి వెరిఫికేషన్ చేయాలని అందులో అర్హులైన వారిని పారదర్శకంగా ఎంపిక జరగాలని గుర్తు చేశారు. కానీ ఇక్కడ అలా జరగటం లేదు అని అన్నారు. కనుక వెంటనే పూర్తిగా పరిశీలించి పేదవారికి డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని అన్నారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికుల ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని పేర్కొన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దుర్గయ్య, రాజయ్య భాగ్యమ్మమ కౌసల్య, నాగయ్య, సత్యమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

మణప్పురం మిస్ సౌత్ ఇండియా 21వ ఎడిషన్..



నవతెలంగాణ-సిటీబ్యూరో

మణప్పురం మిస్ సౌత్ ఇండియా 21వ ఎడిషన్-2023 గ్రాండ్ ఫినాలేలో అమ్మాయిలు అందంతో కట్టిపడేశారు. తుది పోటీలో మణప్పురం మిస్ సౌత్ ఇండియా టైటిల్‌ను కేరళకు చెందిన హర్ష శ్రీకాంత్ గెలుచుకున్నారు. మణప్పురం, డీక్యూ పెగాసస్ గ్లోబల్ నిర్వహించిన 21వ ఎడిషన్ మిస్ సౌత్ ఇండియా 2023 టైటిల్ కేరళకు చెందిన హర్ష శ్రీకాంత్ కైవశం చేసుకోగా తమిళనాడుకు చెందిన అక్షతా దాస్ ఫస్ట్ రన్నరప్‌గా, కేరళకు చెందిన రోస్మిన్ సెకండ్ రన్నరప్‌గా నిలిచారు. కలూర్ గోకులం కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన పోటీల్లో సాజ్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్ సీఎండీ సాజన్ వర్గీస్ విజేతకు, మొదటి రన్నరప్‌కు టైటిల్ అందచేశారు. వీవర్స్ విలేజ్ యజమాని శోభా విశ్వనాథ్ రెండో రన్నరప్‌గా టైటిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పెగాసస్ చైర్మెన్ డాక్టర్ అజిత్ రవి పాల్గొన్నారు.

జాతీయ సభ్యులుగా గ్యార నరేష్ ఎన్నిక



నవతెలంగాణ-ఓయూ

ఎఐఎస్ఎఫ్ 30వ జాతీయ మహాసభలు బీహార్ రాష్ట్రం బెగుసరై నగరంలో నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభ ల్లో ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం పరిశోధన విద్యార్థి గ్యార నరేష్ జాతీయ సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ 2012 నుంచి 2016 వరకు కార్యదర్శి గా,2018 నుంచి హైద రాబాద్ కార్యదర్శిగా కొనసాగినట్లు, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

6 గ్యారెంటీ స్కీమ్స్‌కు ప్రజల్లో విశేష ఆదరణ

అదం.సంతోష్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ స్కీవమ్ హామీలు ప్రజల్లో విశేషంగా స్పందన లభిస్తో ందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదం సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం తన నివా సంలో 6 గ్యారెంటీ స్కీమ్స్ పోస్టర్స్‌ను వారు విడుదల చేశారు. అన్ని వర్గాలకు చెందిన పేదలకు తెలంగాణ ఉద్యమ కారులకు ఇది గొప్ప పథకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉమాదేవి కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

మెదడుకు పదును పెట్టేది చెస్ క్రీడా



నవతెలంగాణ-బంజారాహిల్స్

మెదడుకు పదును పెట్టేది చెస్ క్రీడా ఎంతో ఉపయోగపడుతుందని, చెస్ క్రీడతో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మేధస్సు పెరుగుతుందని అర్జున అవార్డు గ్రహీత, కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణ విజేత గ్రాండ్ మాస్టర్ అభిజిత్ గుప్త అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో రెండు రోజులపాటు నిర్వహించనున్న కోచింగ్ క్యాంపు ఆయన యంగ్ చెస్ ఛాంపియన్స్ శ్లోక, వెన్నికతో కలిసి ఆయన ప్రారంభించారు. అకాడమీ చెస్ క్రీడాకారులతో కలిసి చెస్‌లో ఆటోలో పాల్గొని ఆడారు. మరో ఇద్దరు క్రీడాకారులు తనీస్, సిబి ఐన్‌స్టన్ డ్రా చేసుకున్నారు. అకాడమీ విద్యా ర్థుల్లో అసాధారణ ప్రతిభ ఉందని, రానున్న రోజుల్లో దేశానికి ఖ్యాతి తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చెస్ క్రీడాకారులకు పలు సలహాలు, సూచనలు, మెళకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సీఈఓ సందీపానాయుడు, శీతల్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెపై అసత్య ప్రచారం మానాలి

- **సీఐటీయూ నగర సహాయ కార్యదర్శి టీ.మహేందర్**



నవతెలంగాణ-బేగంపేట్

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం హైదరాబాద్ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి మెమొరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వ హించిన ఈ ర్యాలీ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నగర నాయ కులు, సీఐటీయూ నగర సహాయ కార్యదర్శి టి.మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మా ట్లాడు తూ అంగన్వాడీ ఉద్యోగులు దాదాపుగా 22 రోజుల నుండి సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, సోమవారం గాంధీ జయంతి సంద ర్భంగా గాంధీ విగ్రహానికి మెమొరాండం ఇచ్చి నిరసన తెలిజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్స్ పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 70,000 మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు అని అన్నారు. వీరికి కనీస వేతనం ఈఎస్ఐ, పిఫ్, పెన్షన్స్ సౌకర్యం ఉద్యోగ భద్రత చట్టబద్ధ సౌకర్యాలు ఏవి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు వెంటనే అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు,కొన్ని ప్రాంతాలలో అంగన్వాడీ తాలలను పగలగొట్టి దౌర్జన్యం చేసున్నారని, టీచర్లు,అయాలు లేనప్పుడు అధికారులు,ప్రభుత్వం దొంగ లాగా ప్రవర్తిస్తుంది అని అన్నారు,అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చెయ్యని పక్షంలో అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ యూనియన్ నాయ కులు నర్సమ్మ, వనిత, స్వప్న, కుల్సుం, లక్ష్మి, జానకి, లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

వెంగళరావునగర్‌లో మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వెంగళరావు నగర్ డివిజన్‌లోని వీడియో వీధిలో సుమారు రూ.15 లక్షలతో నీటి పైపులైన్ పనులను జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ దేదీప్యా రావు, అంబటి రామకృష్ణ, చిన్న రమేష్, డాక్టర్ అఫ్తాబ్, శ్యామ్ రావు, సురేష్, సత్యనారాయణ, జహంగీర్, శ్రీనివాస్ గౌడ్, సమద్, కిట్టు, పూజారి బాలరాజ్, శ్రీకాంత్, శ్రీరాములు గౌడ్, గోపాల్, యాదగిరి, రషీద్, శంకర్,రాములు ,శేఖర్, బాలకృష్ణ,వెంకటమ్మ విజయ్ గౌడ్,శారద, నూర్ జహాన్ తధితరులు పాల్గొన్నారు.

వాటర్ సివరేజ్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

యూసుఫ్గూసఫ్గూడా డివిజన్‌లోని శ్రీకృష్ణనగర్‌లో రూ.18 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యు అధికారులు మేనేజర్ శ్యామ్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్ దాస్, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బసవరాజు, వేణు గోపాల్, సత్యనారాయణ, చిన్న యాదవ్, ఆదిల్, సంతోష్, శరత్, వెంకటేష్, ధర్మారావు, నాగ, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దంపతుల బదిలీ కోసం మౌన దీక్ష





నవతెలంగాణ-బంజారాహిల్స్

జీవితభాగస్వామి బదిలీలు జరపాలని దంపతుల ఉపాధ్యాయుల బృందం 13 జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి సోమ వారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంతో స్పౌస్ ఫోరం ఆధ్వర్యంలో మౌన పోరాటం నిర్వహించారు. ఈ సందర్భంగా మౌన దీక్ష చేస్తున్న తమపై పోలీసులు కర్కశంగా ప్రవర్తించడం బాధాకరమని, చిన్నపిల్లలు ఉన్నా రని మహిళలు ఉన్నారని కూడా చూడకుండా బలవంతంగా డీసీఎంలలో తరలించారన్నారు. విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుల పట్ల ఇంత ఘోరంగా ప్రవర్తించడం సరికాదని ఈ సంఘటన చాలా బాధకరమని వారు ఆవేదనను వెలిబుచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్‌లోపే తమ సమస్యను తీర్చాలని, ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావన్ని వ్యక్తం చేశారు.ఎన్నో శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడుతున్న తమపై జాలి చూపని ప్రభుత్వం తమను మానసికంగా హింసకూ గురి చేయడం సరైనది కాదని, ప్రభుత్వం స్పందించకుంటే మరిన్ని నిరసన కార్యక్రమాలకు సిద్ధమవ్వడం తప్పదని తమ పోరాటం మరింత ఉధృతం చేస్తానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భర్త ఒక జిల్లాలో భార్య మరొక జిల్లాలో విధులు నిర్వహిస్తున్న తమను ఇప్పటికైనా ఒకే జిల్లాకు బదిలీ చేయాలని గాంధీ జయంతి సాక్షిగా ఉపాధ్యాయ దంపతులు మౌన దీక్ష చేపట్టారు. ఉపాధ్యాయ దంపతుల బదిలీలు జరపాలని డిమాండ్లతో కూడిన ప్రత్యేకంగా రూపొందించిన ప్లకార్డులు, మహాత్మా గాంధీ చిత్రపటంతో పాటు కెసిఆర్‌ని కలిపి రూపొందించిన ప్లకార్డులు ప్రదర్శించారు. తక్షణమే స్పౌజ్ బదిలీలు చేపట్టాలని కోరారు. ఇప్పటికిప్పుడు బదిలీలు చేపట్టిన 80 శాతం వరకు చేపట్టే అవకాశం ఉందనీ ఖాళీలు లేనివారికి ప్రస్తుతానికి డిప్యుటేషన్ ఇచ్చి భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలలో అడ్జస్ట్ చేసే అవకాశం ఉన్నా కూడా అధికారులు స్పందించకపోవడం ఆవేదనకు గురి చేస్తుందని వారు వాపో యారు. వీలయినంత త్వరగా ఉపాధ్యాయ దంపతుల బదిలీలను చేపట్టి, ఒక్క జిల్లాకు చేర్చాలని జీవితభాగస్వామి ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు వివేక్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు త్రివేణి, అర్చన, అజార్ సుల్తానా, సౌజన్య, రాజేశ్వరి, శ్రీవిద్య పాల్గొన్నారు.

రెండో విడత దళితబంధు వాహనాల పంపిణీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళితబంధు కార్యక్రమంలో భాగంగా రెండోవిడత దళిత బంధు వాహనాల పంపిణీ చేపట్టారు. సోమవారం మంత్రి కేటీ రామారావు నెక్లెస్‌రోడ్‌లో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించిన హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బీ సిల్ట్ కార్టింగ్ వాహనలను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ పాల్గొని లబ్ధిదారులకు వాహన తాళాలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు ప్రదీప్, శ్రీకాంత్, లబ్ధిదారులు అరుణ్, నాగరాజు, బోయ మహేష్, జె.వినోద్, పన్వమతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-బేగంపేట

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని సనత్ నగర్ కార్పొరేటర్ అన్నారు. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కొలను లక్ష్మీ బాల్‌రెడ్డి చేపట్టారు. పట్టణ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు తెలంగాణ సర్కార్ శుభ్రత విషయంలో ముఖ్య భూమిక పోషిస్తుందని తెలంగాణ రాష్ట్రం పరిశుభ్రత విషయంలో ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలనుబాల్‌రెడ్డి సూపర్‌వైజర్ అరవింద్, ప్రభాకర్, కైలాష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖలీల్‌బేగ్,పుష్పలత, పద్మ ఇబ్రహీం, జమీర్ బెగ్, అబ్రార్ , తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ



నవతెలంగాణ-బంజారా హిల్స్

వివిధ ప్రభుత్వ శాఖలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్న తమను క్రమబద్ధీకరించాలని తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేసింది. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు రాజిరెడ్డి, సంతోష్,సంధ్యలు మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన పోరాట సమయంలో ఔట్ సోర్సింగ్ విధానమే ఉండదని హామీ ఇచ్చి మరిచారని, రాష్ట్ర ఏర్పాటు అనంతరం విద్యుత్ శాఖలో పనిచేసిన ఉద్యోగులను క్రమబద్ధీకరించారని అన్నారు. వీఆర్ఏ, వీఆర్వోలను ఇతర శాఖల్లోకి సూపర్ న్యూమ రీ పోస్టులను కల్పించారని, సుమారు లక్షల 50 వేల మంది అవుట్ సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఏజెన్సీల ద్వారా వేతనాలు చెల్లించడంతో ప్రభుత్వ పథకాల కోసం పనిచేసే తమకు చాలీచాలని వేతనాలు అందుతున్నాయని దీనిద్వారా ఏజెన్సీలు బాగుపడుతున్నాయన్నారు. ఈ మధ్యవర్తిత్వాన్ని తొలగించి తమను క్రమబద్ధీకరించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రాజ హమ్మద్, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



- **మాజీ లాఫ్స్ (ఐఓఎఫ్ఎస్) అడిషనల్ కమిషనర్ సత్యనారాయణ**

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థులు మహనీయుల జీవితాలలోంచి ఎన్నో గొప్ప విద్యాలను నేర్చుకోవాలి అని మాజీ లాఫ్స్ (ఐఓఎఫ్ఎస్) అడిషనల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. సోమవారం మహాత్మా గాంధీ 154వ భారత దేశపు రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ 119 వ జయంతి సందర్భంగా చిక్కడపల్లిలోని ఎస్ ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో అకాడమీ ప్రిన్సిపల్. కే. సురేందర్ రెడ్డి అధ్యక్షతన మహనీయులకు నివాళులర్పించి విద్యార్థులతో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వై సత్యనారాయణ హాజరైన మాట్లాడుతూ మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జీవితాలను అధ్యయనం చేయడం ద్వారా అనేక కొత్త అంశాలను విద్యార్థులు నేర్చుకోవాలని, వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్రమశిక్షణ ,విలువలు, నిబద్ధత వంటి అంశాలను చాలా నిక్కచ్చిగా పాటించినటువంటి గొప్ప వ్యక్తులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.శంకరన్ ఐఏఎస్ అకాడమీ పరిపాలనాధికారి సతీష్ కుమార్, కోర్సు -కోఆర్డినేటర్ జనార్ధన్ దండు, సోషల్ మీడియా బాధ్యులు కోట మురళీకృష్ణ, కార్యాలయ సిబ్బంది అల్లు వెంకటేష్, బి. సంధ్యారాణి, బి. రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబంధు పార్టీ ఆవిర్భావం



నవతెలంగాణ-బంజారాహిల్స్

సంక్షేమ పథకాలను అందరికీ అందించేడమే లక్ష్యంగా ప్రజాబంధు పార్టీని స్థాపించినట్లు ఆ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ అన్నా రు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని పార్టీలో చేరి వివిధ బాధ్యతలు తీసుకున్న నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను మేల్కొల్పి డప్పులపై ప్రజాబంధు పార్టీ అంటూ ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు గడిచినా అత్యధిక ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో సగభాగమైన మహిళలకు సైతం తీరని అన్యాయం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు సమన్యాయము అనే ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన తమ పార్టీని జిల్లా మండల గ్రామీణ స్థాయి వరకు తీసుకువెళ్తామని అన్నారు. రాబోవు సాధారణ ఎన్నికలలో 119 స్థానాల నుంచి పోటీ చేస్తామని తెలిపారు.

సనత్ నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం





మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్/జూబ్లీహిల్స్

అభివృద్ధిలో సనత్ నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. సోమవారం సాయంత్రం అమీర్‌పేట లోనిపలు ప్రాంతాలలో పర్యటించి రూ.3.70 కోట్ల రూపాయల విలువైన 10 అభివృద్ధి పనులను ప్రారంభిం చారు. ముందుగా గురుద్వార్ సమీపంలోని సిక్కువాడలో రూ.15 లక్షలవ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను, హరిజన బస్తీలోని వివేకానంద కమ్యునిటీ హాల్ సమీపంలో రూ.16.80 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, బీజేఆర్‌నగర్ 2లో రూ.64 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, నేచర్ క్యూర్ హాస్పిటల్ వద్ద రూ.15 లక్షల తో చేపట్టనున్న సీవరేజ్ లైన్ ఏర్పాటు పనులు, రేణుక నగర్ లోని గ్యాస్ గోదాం వద్ద రూ.20 లక్షలతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులు, బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని శ్రీరాం నగర్‌లో రూ.45 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న స్ట్రాం వాటర్ లైన్ పనులు, బల్కంపేట లోని శేకరప్ప రేషన్ షాప్ వద్ద 75 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులు, ఎస్ఆర్ నగర్ లోని టీ ట్రైప్ క్వార్టర్స్‌లో పోలిమేరాస్ వద్ద రూ.10 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వాటర్ లైన్ పనులు, ఈస్ట్ శ్రీనివాస్ కాలనీలో రూ.61.70 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులు, బుద్ధ నగర్ లో 48 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న స్ట్రాం వాటర్ పైప్ లైన్ పునరుద్ధరణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. సిక్క్ వాడలో క్రిందకు వేలాడుతూ ఉన్న విద్యుత్, కేబుల్ వైర్లను తొలగించాలని కోరగా, 48 గంటలలో తొలగించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. నేచర్ క్యూర్ హాస్పిటల్ సమీపంలో స్ట్రీట్ లైట్ లు లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని మంత్రికి స్థానిక మహిళలు విన్నవించారు. స్పందించిన మంత్రి వెంటనే వాహ నాలను తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి అభివృద్ధిలో ముందుంచాలనేది తన ఏకైక లక్ష్యం అని పేర్కొన్నారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, జగన్, ఇందిర, వాటర్ వర్క్స్ హరి శంకర్, భార్గవ్, టౌన్ ప్లానింగ్ ఫహీం, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు హన్మంత రావు, నాయకులు అశోక్ యాదవ్, సంతోష్, కర్ణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సురేందర్ సింగ్, కూతురు నర్సింహ, శివ, లలితా చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మంత్రి పరామర్శ

ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న సీనియర్ సిటిజన్ కుమార్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం పరామర్శించారు. శ్రీరాంనగర్‌లోని వారి ఇంటికి వెళ్ళి కుమార్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. మంత్రి వెంట సీనియర్ సిటిజన్ మాజీ అధ్యక్షులు పార్థసారధి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారిలు ఉన్నారు.

కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలి

- **బీఆర్ఎస్ నాయకులు ముఠా జై సింహ**



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలని యువ నాయకులు ముఠా జై సింహ తెలిపారు. రాంనగర్ డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు ఆర్ మోజేస్ ఆధ్వర్యంలో ఎన్నికల బూత్ కమిటీ ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యువ నాయకులు జయసింహ హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఎన్నికలకు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని కోరారు. ముషీరాబాద్‌లో పార్టీ పటిష్టంగా ఉందని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి గడపగడపకు తెలియజేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు నాయ కునికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, నాయకులు గోక నవీన్, ఎర్రం శేఖర్, గజల సూర్యనారాయణ,దీన్ దయాల్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం



- **సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు గొంటి కుమార్ చౌదరి యాదవ్**
- **అరెస్టును నిరసిస్తూ నిరసన దీక్ష**

నవతెలంగాణ-హిమాయత్ నగర్

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం, అప్రజాస్వామికమని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు గొంటి కుమార్ చౌదరి యాదవ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం హిమాయత్ నగర్, శ్రీటవర్స్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నోటికి నల్ల రిబ్బన్ ధరించి ఒక రోజు నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా కుమార్ చౌదరి యాదవ్ మాట్లాడుతూ రాజమండ్రి సెంట్రల్ జైలులో నారా చంద్ర బాబు నాయుడు చేపట్టిన దీక్షకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమం జరిగిందని, తల, తోక లేని కేసులు పెట్టి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందు తున్నారని, ఈ అక్రమ అరెస్టుపై ప్రజా ఆగ్రహాన్ని, నిరసనను ఎదుర్కోవడానికి సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారమోని శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు, నరేందర్ నాయుడు, విక్రమ్ కుమార్ యాదవ్, కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, రాజు, నాయకులు విష్ణు, నాంచారమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ శ్రీనగర్ కాలనీలో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కార్యకర్తలు భారీగా పాల్గొని రక్తదానం చేశారు. మొదటగా జూబ్లీహిల్స్‌లోని బీజేపీ కార్యా లయంలో జూబ్లీహిల్స్ నాయకురాలు జుటూరు కీర్తిరెడ్డి పాల్గొని మహాత్మాగాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు అవినాష్, మన్మథ, గణేష్, బోస్ గౌడ్, శ్రీనివాస్, పవన్, విగ్నేష్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఓయూ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడుగా మెడ శ్రీను



నవతెలంగాణ-ఓయూ

నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఉస్మానియా యూనివర్సి టీకి అధ్యక్షులుగా మెడ శ్రీనును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నియమించిన జాతీయ అధ్యక్షుడు నీరజ్ కుందన్‌కి, ఎన్ఎస్‌యుఐ ఇన్‌ఛార్జి కన్నయ్య కుమార్ , నేను చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించి నా మీద విశ్వాసంతో నాకు మద్దతుగా నిలి చిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బ ల్మూర్ వెంకట్, హైదరాబాద్ ప్రెసిడెంట్ అభిజిత్ యాదవ్‌కి హృదయ పూర్వక కృతజ్ఞతలు చెప్పారు. రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమం చేస్తానని చెప్పారు. పలువురు శ్రీను కు శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
మంగళవారం | అక్టోబర్ 03, 2023 | www.navatelangana.com

డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రీలకు నివాళి

నవతెలంగాణ-సిటీబ్యూరో



జాతిపిత గాంధీ, పండిత్ లాల్ బహదూర్ శాస్త్రీ జన్మదిన సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం గృహకల్ప కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు గాంధీ, శాస్త్రీల జన్మదినం చేసుకోవడం మన అదృష్టమని, వారి కృషి ఫలమే నేడు భారతదేశం ప్రపంచంలో అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని గుర్తుచేశారు. జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, సహ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, పీఆర్వో సయ్యద్ జహంగీర్, ఏపీఆర్వో మొహమ్మద్ వహీద్, ఇతరులు పాల్గొన్నారు.



జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గం బాపూజీనగర్‌లోని గాంధీ విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ ముదిరాజ్, వై శ్రీనివాస్, రాజు, వినయ్ ముదిరాజ్, వర్మ, శ్రీకాంత్, సూరి, విజయ్‌లతో కలిసి పూలమాల వేసి నివాళర్పించారు. అనంతరం మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ లాల్, బోల్లు కిషన్‌తో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో, ముషీరాబాద్

కార్పొరేటర్ భర్తపై అవినీతి ఆరోపణలు..!

- బీఆర్ఎస్ నేత నుంచి రూ.50లక్షలు..
- నిర్మాణాల వద్ద రూ.లక్షలు వసూలు చేసినట్టు ఆరోపణలు
- సోషల్ మీడియాలో ఆడియో హల్‌చల్
- ఇదంతా మైనంపల్లి కుట్ర : కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేరెడ్‌మెట్ 136 డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందరెడ్డి భర్తపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఓ బీఆర్ఎస్ నేత నుంచి రూ.50లక్షలు తీసుకున్నట్టు నేరెడ్‌మెట్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఒకరు ఆడియాను విడుదల చేశారు. ఆ వీడియో సోషల్ మీడియా, వాట్సప్ గ్రూప్‌లో హల్‌చల్ చేస్తూ చక్కర్లు కొడుతుంది. కార్పొరేటర్ భర్త మూడు ఇండ్లను కొనుగోలు చేసినట్టు ఆడియోలో ఉంది. యాప్రాల్‌లో ఒక ఇల్లు, రాఘవ కల్యాణి ఎస్టేట్స్ (యాప్రాల్)లో కొడుకు పేరు మీద మరో ఇల్లు కొనుగోలు చేశారనీ, ఈ ఇంటికి గాను ఎల్ఐసీ నుంచి రూ.కోటి లోన్ కుమారుడిపై పేరు మీద తీసుకుని రూ.70 లక్షలు చెల్లించినట్టుగా ఆ ఆడియాలో రికార్డింగ్‌లో ఉంది. ఇక టెలికాం కాలనీలో మరో ఇల్లు కొనుగోలు చేశారనీ, ఇందుకుగాను కార్పొరేటర్ భర్త రూ.45 లక్షలు నగదు చెల్లించినట్టు స్పష్టంగా వివరించారు. నాగిరెడ్డి చెరువు నుంచి కాప్రా చెరువు వరకు బాక్స్‌లైన్ మంజూరైతే, కాంట్రాక్టర్‌ను భయభ్రాంతులకు గురి చేసి, డబ్బులు ఇవ్వకుంటే పనులు ఆపేసి ఇబ్బందులకు గురి చేస్తానని భయపెట్టి వారి వద్ద నుంచి రూ.20లక్షలు వసూలు చేసినట్టు ఆ బీఆర్ఎస్ నేత స్పష్టంగా వివరించారు. ప్రకాశ్ అనే హర్డ్ వేర్ వారి సెల్లార్ నిర్మాణం చేపడుతుంటే తాను చూసుకుంటానని మాయ మాటలు చెప్పి వారి వద్ద నుంచి రూ.6లక్షలు వసూలు చేసినట్టు ఆడియోలో ఆరోపణలు ఉన్నాయి. ఇక సైనిక్‌పురిలోని ఓ స్కూల్ రెగ్యులరేషన్ కోసం రూ.స్కూల్ ప్రొప్రైటర్ నుంచి రూ.10లక్షలు తీసుకున్నట్టు ఆ బీఆర్ఎస్ నేత ఆరోపించారు. హైటెన్షన్ లైన్‌లో సెల్లార్ వద్ద రూ.5లక్షలు, బ్యాంక్ కాలనీలో రూ.5లక్షలు వసూలు వసూలు చేసినట్టు ఆడియో హల్‌చల్ చేస్తుంది. ఇక డిఫెన్స్ కాలనీలో పార్టీ ఆఫీసు కోసం బిల్డర్‌ను బెదిరించి రూ.25లక్షలు, సీసీ కెమెరాల ఏర్పాటులో రూ.5లక్షలు వసూలు చేసినట్టు ఆడియోలో ఉంది. బొమ్మల రామారంలో ఎకరం ల్యాండ్ కొనుగోలు చేసి వేరే వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినట్టు ఆ బీఆర్ఎస్ నేత ఆరోపించారు. తన వెంట వచ్చే క్యాడర్‌కు దళితబంధు, మనిషికి రూ.10 లక్షలు ఇప్పిస్తా అని మోసం చేస్తున్నట్టు ఆడియోలో వివరించారు. ఇక కొత్తగా ఎవరైనా నిర్మాణాలు చేపడితే నాకేం ఇస్తావు అని వారిని భయపెట్టి వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వచ్చాయి. కార్పొరేటర్ భర్త యాప్రాల్‌లోని 100 గజాల్లో నిర్మించిన బిల్డింగ్‌లో కింద మూడు సెటర్లు, పైన ఒక ఫ్లోర్ అనుమతి లేకుండా వేసినట్టు వివరించారు. ఎక్కడో రోడ్డు మంజూరైతే కార్పొరేటర్ కుమారుడు ఇల్లు కొన్న రాఘవ కల్యాణి ఎస్టేట్స్ వద్ద రోడ్డు వేయించినట్టు స్పష్టంగా చెప్పారు. గెలిచిన సమయంలో ఒక రియల్ ఎస్టేట్ బిల్డర్ వద్ద రూ.15 లక్షలు తీసుకున్నట్టు ఆరోపించారు. ఓ శ్మశానం వద్ద రెండు రూంలు నిర్మాణం చేపడు తుంటే వారిని బెదిరించి రూ.లక్ష వసూలు చేసినట్టు ఆ ఆడియోలో స్పష్టంగా ఉంది. ఈ విషయాలపై ఎవరైనా కార్పొరేటర్ భర్తను ప్రశ్నిస్తే కార్పొరేటర్‌గా గెలవడానికి ఖర్చు పెట్టాను.. నేను డబ్బులు సంపాదించుకోవద్దా..? అని సమాధానం ఇస్తున్నట్టు ఆ బీఆర్ఎస్ నేత ఆడియోలో వివరించారు.

ఇదంతా మైనంపల్లి కుట్ర : కార్పొరేటర్ భర్త

తనపై వచ్చిన అవినీతి ఆరోపణల గురించి కార్పొరేటర్ భర్త ఉపేందర్‌రెడ్డిని 'నవతెలంగాణ' వివరణ కోరగా, ఇదంతా మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆడుతున్న నాటకం అన్నారు. కాంగ్రెస్‌లో చేరకపోవవడంతో తనపై మైనంపల్లి, అతని అనుచరులు కుట్ర పన్నుతున్నారని తెలిపారు. ఓ బీఆర్ఎస్ నేత నుంచి తాను రూ.50లక్షలు తీసుకున్నట్టు ఆడియో హల్‌చల్ చేసిన నాయకుడు చెబుతుంటే.. మైనంపల్లి మాత్రం రూ.5 కోట్లు తీసుకున్నట్టు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఇది కరెక్ట్ కాదని, ఆరోపణలు చేసిన వారికి దమ్ముంటే నిరూపించాలన్నారు. మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపును ఆపడానికే ఎమ్మెల్యే మైనంపల్లి అనుచరవర్గం ఇదంతా చేస్తున్నట్టు వివరణ ఇచ్చారు.

అభివృద్ధిలో దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానం

- కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి సంక్షేమ పథకాలు
- రాష్ట్ర ఆర్థిక,వైద్య శాఖ మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర ఆర్థిక,వైద్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు.ఆదివారం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో 12 కుల సంఘాల భవనాలకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు తెలిపారు.కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో మహేశ్వరం నియోజకవర్గంలో అనేక అభివద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. మినీ ఇండియా ఉన్న శ్రీరాం కాలనీలో ప్రజలందరికీ కుల సంఘాల వారికి కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కోట్లాది రూపాయలకు సీట్లు అమ్ముకునే పార్టీలు ఉన్నాయని తెలిపారు. 24 గంటలు ప్రజలకు సేవ చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డిని రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. 9సంవత్సరాల కాలంగా కేంద్ర ప్రభుత్వం రాష్టానికి చేసిందేమీ లేదన్నారు .ప్రధాని నరేంద్ర మోడీ రాష్టానికి ఎందుకు వస్తున్నారో చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీజేపీకి ఓటు వేస్తే మోరిలో వేసినట్టేనన్నారు.శ్రీరాం కాలనీలో పేద ప్రజల సౌకర్యం కోసం 30 పడకల ఆస్పత్రిని మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వేర్ బెవరేజస్ చైర్మెన్ రజినీ సాయి చంద్, కమిషనర్ వసంత, డిఈఈ వెంకన్న, ఏఈ ఆయేషా, కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్,కౌన్సలర్లు పి.శంకర్, లక్ష్మీనారాయణ, పమిద అష్షల్ నాయకులు ఖైసర్ బాం,అర్జున్, తదితరులు పాల్గొన్నారు.



పీఆర్సీ కమిటీ నియామకం పై హర్షం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉద్యోగులకు కొత్త పే స్కేల్ చెల్లింపునకు పే రివిజన్ కమిటీని (పీఆర్సీ) ఏర్పాటు చేయటం పై టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్, జనరల్ సెక్రెటరీ, జలమండలి శాఖ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారు సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు సవరించేందుకు ప్రభుత్వం నూతన పీఆర్సీ కమిటీని నియమించింది. ఈ కమిటీ చైర్మెన్ గా ఎన్. శివశంకర్ (రిటైర్డ్ ఐఎఎస్), సభ్యునిగా బి. రామయ్య (రిటైర్డ్ ఐఎఎస్) ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు సోమవారం జారీ చేశారు.

టెట్‌తో సంబంధం లేకుండానే ప్రమోషన్లు ఇవ్వాలి

- కేతావత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)తో సంబంధం లేకుండా ప్రమోషన్లు కల్పించాలని ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్(టీటీఏ) రాష్ట్ర శాఖ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సోమవారం టీటీఏ రాష్ట్ర శాఖ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, అధ్యక్షురాలు పావని, ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దేవదాస్, రాష్ట్ర కోశాధికారి రాధాబాయి ఒక ప్రకటన విడుదల చేశారు. విద్య హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే టెట్ పరీక్షలో ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ.. ఎన్‌సీటీఈ-2010లో ఉత్తర్వులు ఇచ్చిందని, దీనిని అనుసరించి ఆగస్టు 2010 నుంచి తప్పనిసరిగా ఉపాధ్యాయులు టెట్ పాస్ కావాలని, అంతకుముందు నియామకమైన వారికి టెట్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని వారు గుర్తుచేశారు. అందుకు అనుగుణంగానే 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు నివ్వాలని, ప్రస్తుత షెడ్యూల్లో ఇవ్వనున్న ప్రమోషన్లకు టెట్‌తో సంబంధం లేకుండా ఇవ్వాలని వారు కోరారు. హైకోర్టు తీర్పు మేరకు ఉపాధ్యాయులకు టెట్‌ను వర్తింప చేయాలంటే 2010 తర్వాత నియామకమైన వారికి వారి సీనియారిటీ, అర్హతల ఆధారంగా ప్రమోషన్ ఇస్తూనే టెట్ ఉత్తీర్ణతకు ఐదేండ్లు గడువు ఇవ్వాల్సిందిగా వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఆర్బిట్రేషన్ రంగంలో అపార అవకాశాలు

- ఈఎస్ఐసీ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్‌రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఆర్బిట్రేషన్ రంగంలో అపార అవకాశాలున్నాయని ఈఎస్ఐసీ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్‌రావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆర్బిట్రేషన్ రంగంలో నిపుణులను తయారు చేసేందుకు ఈ కోర్సును అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఆర్బిట్రేషన్ కోర్సు చాలా మంది నుంచి డిమాండ్ ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో కంపెనీలు లీగల్ కన్సల్‌టెంట్ల తరహాలో ఆర్బిట్రేటర్లను నియమించుకునే అవకాశాలు అధికమవుతాయన్నారు. జేఎన్టీయూతో ఎంఓయూ కుదుర్చుకున్నామని, ప్రస్తుతానికి 60 సీట్లతో కోర్సును నిర్వహిస్తున్నామన్నారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సీట్లను కేటాయిస్తామని తెలిపారు. విద్యార్థులే కాకుండా వర్కింగ్ ప్రొఫెషనల్స్ సైతం ఈ కోర్సులో చేరవచ్చని తెలిపారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి



- డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేస్తూ వారి బాటలో నడవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి పిలుపు నిచ్చారు. జిల్లెల్లగూడా చందన చెరువు కట్ట మీద గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస సిద్ధాంతాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. దేశంలో రాష్ట్రంలో నియంతో నిరంకుశ పాలనను ఎండగట్టేందుకు నడుం బిగించి కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు చల్లా బాల్ రెడ్డి, సిద్ధాల శ్రీశైలం, మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరుకల వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నిమ్మల వెంకటేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవల యాదయ్య, కంటెస్టెంట్ కార్పొరేటర్లు సోమ భూపాల్ రెడ్డి, కాళ్ళ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు అందరూ తప్పక తీసుకోవాలని రంగారెడ్డి మెదక్ సంగారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి హైదరాబాద్ వికారాబాద్ సిద్దిపేట్ ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డు వల్ల సామాన్యులకు చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. దీని ద్వారా ప్రభుత్వ ప్రయివేటు హాస్పటళ్లలో సుమారు ఐదు లక్షల రూపాయల వరకు వైద్య సహాయం ఫ్రీగా పొందవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ హెల్త్ కార్డును తీసుకోవాలని దీనికోసం సమీపంలోని మీ సేవ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య మిత్ర నర్సింలు, ఆరోగ్యశ్రీ సిబ్బంది రమేష్, వీరేశం తదితరులు పాల్గొన్నారు

లాల్ బహదూర్ శాస్త్రికి ఘననివాళి



నవతెలంగాణ-అంబర్‌పేట

భజరంగ్ సేన ఆధ్వర్యంలో సోమవారం భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాచిగూడ చౌరస్తాలోని వీరసావర్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఆర్.లక్ష్మణ్‌రావు ముఖ్యఅతిధిగా పాల్గొని ఎల్.బి.శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్.బి.శాస్త్రి దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రజని, శ్రీరామోజు, సూర్య శుక్లా, అభినయ్ తివారి, నరేష్, సునిల్ అగర్వాల్, ప్రాచీజైన్, సాయిక్రిష్ణ, రామక్రిష్ణ.. తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని అంబర్‌పేట గాంధీ బొమ్మ దగ్గర మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వతంత్రమని వారు చూపిన అహింస స్వచ్ఛమైన మార్గాల్లో నేటి యువత పయనించాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్ర మంలో భారతీయ జనతా పార్టీ అంబర్ పేట డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, తిరుపతి గుప్తా, బిక్షపతి , కృష్ణ రాజేందర్ యాదవ్, సునీల్ యాదవ్, గణేష్ ముదిరాజ్, రాము యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు. -నవతెలంగాణ-అంబర్‌పేట

రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి

- రక్తదానం, ఆయుష్మాన్ భవ కార్డుపై అవగాహన సదస్సు
- మంగళహాట్ కార్పొరేటర్ శశికళ కృష్ణ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడవచ్చునని మంగళహాట్ డివిజన్ కార్పొరేటర్ శశికళ కృష్ణ అన్నారు. సోమవారం రహీంపుర బలరాంగల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాన్‌టులో ప్రజలకు రక్తదానం, ఆయుష్మాన్ భవ ఇన్సూరెన్స్ ఆభయ కార్డు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలు ఆయుష్మాన్ భవ ఇన్సూరెన్స్ ఆభ కార్డు ప్రతి ఒక్కరు తీసుకోవాలని, ప్రజలు, యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానం వల్ల ఆపదలో ఉన్న వేరొక ప్రాణాలను కాపాడవచ్చు అని చెప్పారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ ఆభ కార్డు అందిస్తున్నారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రోగులకు అవసరమయ్యే రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫత్ తన్వీర్. స్టాఫ్ నర్స్ శోభ, ఏఎన్ఎం రూప, ఫార్మసిస్ట్ మాధవి, ఏఎన్ఎంలు రేఖ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ నూనెలతో అద్భుతాలు సృష్టిస్తున్న నిఖిత కిసాన్ సేవా కేంద్రం

- మిర్చి రైతుల మన్ననలు పొందుతున్న వైనం
- మిర్చి పంటకు వచ్చే తెగుళ్లైన వైరస్, బొబ్బర, నల్లతామర వ్యాధులను నివారణకు అద్భుతంగా పనిచేస్తాయని వెల్లడి
- పంటలు అధిక దిగుబడే లక్ష్యంగా పరిశోధనలు
- ఉభయ తెలుగు రాష్ట్రాల మిర్చి రైతుల్లో నూతనోత్తేజం









నవతెలంగాణ-మేడ్చల్

ఉభయ తెలుగు రాష్ట్రాల మిర్చి పంటల రైతులతో పాటు కర్ణాటక రైతులు సైతం హైదరాబాద్ నగరంలోని మేడ్చల్ కేంద్రంగా కొనసాగుతున్న నిఖిత కిసాన్ సేవా కేంద్ర ఆర్గానిక్ నూనెలు వాడి రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారని సంస్థ యాజాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్చి పంటలు అధికంగా పండే నల్గొండ,వరంగల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు, అనంతపురం, కర్ణాటక లోని బళ్లారి తదితర ప్రాంతాలలోని మిర్చి పంటలను రైతులతో కలిసి నిఖిత కిసాన్ సేవ కేంద్ర సంస్థ ప్రతినిధులు పరిశీలించి తెగుళ్ల విషయంలో తీసుకోవాల్సిన మెలకువలు తెలియజేస్తున్నారు. మిర్చి పంటలకు వచ్చే చీడ పీడ తెగుళ్లను సమూలంగా నిర్మూలించలనే సంకల్పంతో 2014లో నిఖిత కిసాన్ సేవ కేంద్ర అనే సంస్థను ఏర్పాటు చేసి ఆర్గానిక్ నూనెలను రైతులకు మార్కెట్‌లోని విడుదల చేసింది. ఇతర కంపెనీల కన్నా తక్కువ ధరకు అందిస్తున్నామని వెల్లడించారు. మిర్చి పంటకు వచ్చే ముఖ్యమైన తెగుళ్లలైన వైరస్, బొబ్బర, నల్ల తామర వ్యాధులకు నిఖిత నూనెలు అద్భుతంగా పనిచేస్తాయని సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. నిఖిత కిసాన్ సేవా కేంద్ర హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలోని మేడ్చల్ మండల పరిధిలోని బండమాదారం గ్రామంలో రైతులకు అందుబాటులో ఉంటుందని నేరుగా విచ్చేసి సంప్రదించవచ్చని తెలిపారు.ఇక్కడికి విచ్చేసే రైతులకు ఉదయము అల్పాహారం, మధ్యాహ్నం భోజన సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది.నిఖిత కిసాన్ సేవ కేంద్రం ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకొని నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. ప్రభుత్వానికి జీఎస్టీ సక్రమమైన పద్ధతిలో చెల్లిస్తూ రైతులకు బిల్లు అందజేస్తున్నామని అన్నారు. ఆరుగాలం కష్టపడి శ్రమించే రైతులకు అధిక పంట దిగుబడులు సాధించాలని లక్ష్యంతోని నిఖిత కిసాన్ సేవ కేంద్ర ఏర్పాటు చేసి తక్కువ ధరకు ఆర్గానిక్ నూనెలను అందజేస్తూ రైతుల కండ్లలో సంతోషాన్ని చూస్తున్నామని యాజమాన్యం పేర్కొంది.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పునకు ముఖ్యమంత్రి కృషి



- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- దోమలగూడలో రూ. 20 కోట్లతో ఫిజికల్ ఎడ్యుకేషన్ బాలికల వసతి గృహం ప్రారంభం

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలంగాణ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గం లోని దోమల గూడలో రూ.20కోట్లతో నిర్మించ తలపెట్టిన ఫిజికల్ ఎడ్యుకేషన్ బాలికల వసతి గృహ సముదాయ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో రాష్ట్ర ఎడ్యుకేషన్, వెల్ఫేర్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ రావుల శ్రీధర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన కళాశాల ప్రిన్సిపాల్ కె.రాంరెడ్డిలతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ దాదాపు 1930లో ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలను స్థాపించారని , అతి పురాతనమైన ఈ కళాశాలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పక్కాగా ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ 20 కోట్లు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల పాలనలో విద్యాశాఖలో వినూత్నమైన విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని దేశం యావత్ తెలంగాణ వైపు చూసే విధంగా విద్య శాఖను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. దేశంలోని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దే స్థాయికి వ్యాయామ విద్య కోచింగ్ కళాశాల ఎదగాలన్నారు. భవన నిర్మాణానికి అదనపు నిధులు అవసరమైన ప్రభుత్వం తరపు నుండి అందించడానికి తనవంతు కృషి చేస్తాన న్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి అంతర్జాతీయ స్థాయిలో న్యాయవిద్య అందించే విధంగా గురుకుల లా కళాశాల తీసుకొచ్చినట్లు తెలిపారు. యువ నాయకులు ముఠా జైసింహ, లక్ష్మీ గణపతి దేవాలయ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, కవాడిగూడ డివిజన్ ప్రెసిడెంట్ శ్యామ్ యాదవ్, జనరల్ సెక్రెటరీ సాయి, వల్లాల శ్రీనివాస్ యాదవ్, రాజశేఖర్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



ఏపీ మాజీ సీఎం టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమ అరెస్టు వ్యతిరేకంగా గాంధీ జయంతి రోజు నా ఎన్టీఆర్ ఘాట్ దగ్గర ఒక రోజు నిరాహార దీక్ష చేస్తున్న నందమూరి సుహాసిని కి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీజీ జనార్ధన్ పొలిటి బ్యూరో మెంబర్ అరవింద్ కుమార్ గౌడ్ గోషామహల్ నియోజకవర్గం నాయకులు కేడి దినేష్, టి.అనిల్. డి గోపాల్ రావు. సోమశేఖర్ కుర్మా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ -సుల్తాన్ బజార్

దేశ రాజకీయాల్లో ప్రధానిగా లాల్ బహుదూర్ శాస్త్రికి ప్రత్యేక స్థానం

- భారత లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశ రాజకీయాల్లో ప్రధానిగా లాల్ బహుదూర్ శాస్త్రికి ప్రత్యేక స్థానం ఉందని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు అన్నారు.పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హిమాయత్ నగర్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 119వ జయంతిని పురస్కరించుకుని శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్త్రి ముఖ్యంగా నీతి, నిజాయితీ, నిరాడంబరత, వ్యక్తిత్వం, త్యాగశీలతే శాస్త్రికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని కొని యాడారు. శాస్త్రి మూడు దశాబ్దాలకు పైగా దేశానికి సేవల ందించారని గుర్తు చేశారు. ఈ వ్యవధిలో నీతికి, నిజాయితీకి, సామర్థ్యానికి ఆయన పర్యాయ పదమయ్యారు.వినయం, సహనం, దృఢచిత్తం, అద్భుతమైన అంతర్ శక్తితో కూడిన లాల్ బహుదూర్ శాస్త్రి ప్రజల మనస్సును అర్థం చేసుకున్న నాయకుడిగా ఎదిగారన్నారు.

అంతేకాకుండా ఆయన గొప్ప దూరదృష్టితో దేశాన్ని ప్రగతి బాట పట్టించారని, మహాత్మాగాంధీ బోధనలతో లాల్ బహదూర్ శాస్త్రి ఎంతగానో ప్రభావితమయ్యారని అన్నారు. గాంధీజీ విలువల వారసత్వంలో ముందుకొచ్చిన శాస్త్రి భారతీయ సంస్కృతికి సమున్నత సంకేతంగా నిలిచిపోయారని కొనియాడారు. ముఖ్యంగా 'జై జవాన్ జై కిసాన్' అనే నినాదంతో దేశ ప్రజలను ఓ పక్క భారతదేశ సైనికులను మరో పక్క దేశ రైతులకు ఎప్పుడు అండగా నిలిచారని శాస్త్రిని ఆయన కొనియా డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

'మాజీ ప్రజాప్రతినిధుల సమస్యలను పరిష్కరించాలి'

- ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో దీక్ష



నవతెలంగాణ-ముషీరాబాద్

మాజీ ప్రజా ప్రతినిధుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్స్ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు మేడి శంకర్ డిమాండ్ చేశారు. మాజీ ప్రజా ప్రతినిధుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో దీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మేడి శంకర్ మాట్లాడుతూ.. మాజీ ప్రజా ప్రతినిధులకు పింఛన్లు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ సలహాదారులు దుబ్బిక నరసింహారెడ్డి, ఐక్యవేదిక నాయకులు మహమ్మద్ అబ్దుల్ రహీం, మల్లికార్జున్ గౌడ్, వెంకట్ రెడ్డి, గడల రాజు, కిరణ్ కుమార్, చింతపల్లి పద్మ,పాండు , ఉప్పలయ్య గౌడ్ పాల్గొన్నారు.

కార్మికులకు టిఫిన్ బాక్సుల పంపిణీ



నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్అంబర్ పేట డివిజన్ పరిధిలోని డీడీ కాలనీలో గల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల నరేందర్ రెడ్డి తల్లి ఎడ్ల లలిత జ్ఞాపకార్థం పారిశుధ్య కార్మికులకు సోమవారం టిఫిక్ బాక్సులు, వాటర్ బాటిళ్లను పంపిణి చేశారు. దీనికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులందరికి టిఫిన్ బాక్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎడ్ల నరేందర్‌రెడ్డి కార్పొరేటర్లు, బి.పద్మ వెంకట్ రెడ్డి, ఇ.విజయ్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు వి.రవీందర్ రావు, కాలేరు శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, రమేష్, దిలీప్, కవితారావు, పల్లె భారతిరెడ్డి, పద్మజ,తదితరులు పాల్గొన్నారు.

దళిత కుటుంబానికి దళిత బంధు పథకం వర్తింపజేస్తాం



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకం వర్తింపచేస్తామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. దళిత బంధు పథకం లో భాగంగా నియోజకవర్గంలోని ఆరు డివిజన్‌లకు ఒక్కొక్కటి చొప్పున ఆరు మురుగు వ్యర్థాల రవాణా (సిల్ట్ కార్టింగ్) వాహనాలను బోలక్ పూర్ ఘంటసాల గ్రౌండ్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ లబ్దిదా రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ పథకం ప్రవేశపెట్టిన పేదవారి అభ్యున్నతికి వారు ఏ విధంగా పైకి రావాలని ఆలోచనతోనే ప్రవేశపెడతారన్నారు. మురుగు వ్యర్థాల రవాణా (సిల్ట్ కార్టింగ్) వాహనాలను ఈ పథకం కింద అందజేయాలని ప్రభుత్వం భావించింది. వాహనాల పంపిణీ ద్వారా దళిత కుటుంబాలకు జీవనోపాధి లభించడంతోపాటు, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచినట్టవుతుందన్నారు.గాంధీజీ ఆలోచనల మేరకు స్వచ్ఛ హైదరాబాద్, పట్టణ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతు న్నామన్నారు.

ఐదవ తేదీన మూడవ విడత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేపడుతున్నామని 15 93 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అం దజేస్తామన్నారు. ఇంద్ర పార్క్ ఎన్టీఆర్ స్టేడియం కు ఐదవ తేదీన ఉదయం చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో యువ నాయకులు ముఠా జై సింహ ,డివిజన్ ల అధ్య క్షులు వల్లాల శ్యామ్ యాదవ్, రాకేష్ కుమార్, నర్సింగ్ ప్రసాద్, వై శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు ఆకుల అరుణ్, సాయి, సీనియర్ నాయకులు ముచ్చ కుర్తి ప్రభాకర్, సోమ సుందరం, అజయ్ ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు

స్వచ్ఛ తెలంగాణ లక్ష్యం-దళితుల అభివృద్ధికి కృషి



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

స్వచ్ఛ తెలంగాణ లక్ష్యమని, దళితుల అభివృద్ధికి ప్రత్యేకంగా వారి సంక్షేమం కోసం ప్రభు త్వం కృషి చేస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమ వారం గాంధీ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో అంబర్‌పేట దళితబంధు పథకంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని 5 మంది లబ్ధిదారులకు వాహనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల దశ దిశా మార్చి, వారి జీవితా ల్లో వెలు గులు నింపేందుకు సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చారన్నారు. పరి శుభ్రతకు పెద్దపీట వేసి, ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ప్రభుత్వం అందరికంటే ముందు ఉందని స్వచ్ఛ తెలంగాణ సాధించడంలో భాగంగా ప్రజలకు మరింత పరిశుభ్రమైన వాతావరణం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషిని కొనియాడారు. దళిత బంధు కింద ఈ వాహ నాలు అందించడం వలన పలువురు దళిత కుటుంబాలకు జీవ నోపాధి ఉంటుందని, వారు ఆర్థికంగానూ స్థిరపడనున్నారన్నారు.

చిన్నారులకు నోటు పుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు టెంట్ హౌస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాపూజీ నగర్ వద్ద జరిగిన గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మ్మెల్యే ముఠా గోపాల్, సీఐ జహంగీర్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నోటు పుస్తకా లను, చాక్లెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జై సింహ, డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్, ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్, నాయకులు ఎయిర్టెల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

'మహిళా రిజర్వేషన్ అమల్లో జాప్యం చేస్తే ప్రతిఘటన తప్పదు

- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి హెచ్చరిక



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మహిళా రిజర్వేషన్ అమలులో జాప్యం చేస్తే ప్రభావవంతమైన మహిళా ఐక్య ప్రతిఘటన తప్పదని భారత జాతీయ మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.పార్లమెంట్ ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని డీలిమిటేషన్, జనాభా గణన పేరుతో మోడీ ప్రభుత్వం జాప్యం చేయడం పలు అనుమానాలకు దారితీస్తుందని, మహిళలకు ద్రోహం చేస్తే తట తీస్తామని ఆమె హెచ్చరించారు. వెంటనే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతిపిత మహాత్మ గాంధీ జయంతి పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించాలని మహిళా సమాఖ్య జాతీయ సమితి పిలుపు మేరకు సోమవారం నారాయణగూడ, గాంధీ కుటీర్ లోని గాంధీ విగ్రహం వద్ద ఎన్ఎఫ్ఐడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రదర్శన నిర్వహించి, మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడానికి ప్రధాని మోడీకి జ్ఞానం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. అనంతరం నేదు నూరి జ్యోతి మాట్లాడుతూ మహిళలకు చట్ట సభల తలుపులు తెరుస్తున్నాం కానీ ఏడేళ్ల తరువాత ప్రవేశం కలి పిస్తాం అన్నట్లు బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిబద్ధత లేకుండా వ్యవహరించడం దుర్మార్గ మన్నారు.పార్లమెంట్ లో చట్టం ఆమోదింపబడితే వెంటనే అమలు చేస్తారని, ఏడేళ్ల తర్వాత అమల్లోకి వచ్చే చట్టం ప్రపంచంలోనే ఎక్కడ లేదని ఆమె విమర్శించారు.మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో జాప్యం వల్ల భారతీయ మహిళలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహిళా రిజర్వేషన్ల నిబంధనను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.మహిళా రిజర్వేషన్ చట్టంలో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్లను వర్తింపజేసి, రాజ్యసభ, విధాన పరిషత్ లలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహి ళా శ్రామిక ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేమ్ పావని, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శి ప్రమీద, హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు పడాల నళిని, కార్యదర్శి షహనా అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవ ఇన్సూరెన్స్ కార్డులపై అవగాహన



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మహారాజ్ గంజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు ఆయుష్మాన్ భవ ఇన్సూరెన్స్ కార్డు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ డివిజన్ కార్పొరేటర్ లాల్‌సింగ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ చందర్, ఏఎన్ఎంలు అనిత, శ్రీదిక, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అరసం తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రెండు రోజుల పాటు జరిగిన తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర మూడవ మహాసభ చివరి రోజున నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. తెలంగాణ అరసం గౌరవ అధ్యక్షులుగా ఆర్.వి. రామారావు, అధ్యక్షులుగా పల్లేరు వీరస్వామి, అధ్యక్షవర్గంగా ఏటుకూరి ప్రసాద్, ఎస్వీ సత్యనారాయణ, కందిమళ్ల ప్రతాప్ వేల్పుల నారాయణ, వి.వీరాచారి, కాలువ మల్లయ్య ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రాపోలు సుదర్శన్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగానిధి, బొమ్మగానినాగభూ ష ణం, బండారు సుజాత శేఖర్, చందనాల సుమిత్ర, గులా బీల మల్లారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా కెవిఎల్, కార్య దర్శులుగాకమలారెడ్డి, పలేశ్వరం వెంకటేశ్, మద్దిలేటి, కోశాధికారిగా తిరుపాల్ ప్రతినిధులు ఎన్నుకున్నారు. అర సంలో చేరినప్రముఖ కవి,నవలా రచయిత కాలువ మల్ల య్య అభ్యుదయ రచయితల సంఘం(అరసం)లో చేరుతు న్నట్లు మహాసభ వేదికగా ప్రకటించారు. ఆయన అరసంలో చేరుతానని ప్రకటించడాన్ని అఖిల భారత అరసం అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ, అరసం రాష్ట్ర కార్యదర్శి కెవిఎల్‌స్వాగతించారు. పెనుగొండ లక్ష్మీనారా యణ మాట్లాడుతూ దేశం లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో సాహిత్య ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కవులు, రచయితలు అరసంలో చేరాలని ఆహ్వానించారు. భాషాసంస్కృతిక వ్యవహారాలను, అకాడమిలను అన్నింటినీ, తెలుగు అది, కార భాషా సంఘం వాటిని పటిష్టపరిచి,వాటికి సరిపడ నిధులను ప్రభుత్వా లు మంజూరు చేయాలని తెలంగాణ అభ్యుదయ రచయి తల సంఘం (అరసం) రాష్ట్ర మహాసభ తీర్మానించింది. మాతృ భాషా గౌరవాన్ని కాపాడుతూ తగిన చర్యలు తీసుకోవాలని తీర్మానించింది.మీడియా, సామాజిక మాధ్య మాలలో విచ్చలవిడిగా ప్రచా రమవుతున్న మూర్ఖత్వ, మూ ఢత్వ భావాలు, మహిళలను అట్టడుగు వర్గాలను తక్కువ చేయడాన్ని ఖండించింది. వెంటనే నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును ఖండి స్తూ, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేసింది.

ఘనంగా మాదేశి కళావతి జన్మదిన వేడుక



నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాదేశి కళావతి జన్మదిన వేడుకల ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, సరోజ దంపతులతో పాటు మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదేశి రాజేందర్, ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మానవి 13
హైదరాబాద్
మంగళవారం 3 అక్టోబర్ 2023 www.navatelangana.com

మొదటి మహిళా ఐపీఎస్ అధికారి

అపరాజిత రాయ్... ఎనిమిదేండ్లకే తండ్రిని కోల్పోయింది. చిన్న వయసు నుంచే దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరు కావాలని నిర్ణయించుకుంది. పట్టుదలతో చదివింది. తన రెండు ప్రయత్నాలలోనూ ఉత్తీర్ణత సాధించింది. ఇప్పుడు సిక్కిం రాష్ట్రం నుండి మొదటి మహిళా ఐపీఎస్‌గా చరిత్ర సృష్టించింది. శిక్షణ సమయంలోనే అకాడమీలో బెస్ట్ లేడీ అవుట్‌డోర్ ప్రొబేషనర్‌గా ట్రోఫీతో సహా అనేక అవార్డులు గెలుచుకున్న ఆమె విజయగాథ నేటి మానవిలో...



యుపీఎస్‌సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2022 కోసం 11 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఖాళీలు 1105 మాత్రమే ఉన్నాయి. దరఖాస్తులు, ఖాళీల సంఖ్య ప్రతి ఏడాది దాదావు ఒకే విధంగా ఉంటుంది. సాధారణంగా సివిల్స్ విజయాల వెనక ఎన్నో పోరాట కథలు దాగి ఉంటాయి. వాటిని చదివినపుడు ఎవరికైనా కంటతడి తప్పదు. అపరాజితది కూడా అలాంటి బాధాకరమైన జీవితమే. దృఢ సంకల్పం, పట్టుదలతో ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) అధికారిగా మంచి ర్యాంక్‌ను పొంది రాష్ట్రం నుండి మొదటి మహిళగా అవతరించింది. సివిల్ సర్వీసెస్ ద్వారా దేశానికి సేవ చేయాలనే దృఢమైన ఆశయంతో ఆమె ప్రయాణం ప్రారంభమైంది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యూపీఎస్-సీ) పరీక్షల్లో ఒక్కసారి కాదు రెండుసార్లు విజయం సాధించింది. ఆమె అచంచలమైన నిబద్ధత, అంకితభావానికి ఇది గొప్ప నిదర్శనం.

చిన్న వయసు నుండే

అపరాజిత తండ్రి జ్ఞానేంద్ర రాయ్. ఈయన సిక్కింలో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్. అయితే అపరాజితకు ఎనిమిదేండ్లు ఉన్నప్పుడు ఆయన మరణించారు. తల్లి రోమా రాయ్. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగుల్ని చూస్తూ పెరిగిన ఆమె.. ఆ వ్యవస్థలో భాగం కావాలని నిర్ణయించుకుంది. ఆ నిర్ణయం తీసుకున్న రెండు దశాబ్దాల తర్వాత తొలి మహిళా ఐపీఎస్‌గా అవతరించింది. అపరాజిత చిన్నప్పటి నుంచి చదువులో చాలా చురుకైనది. 2004లో జరిగిన ఐసీఎస్ బోర్డు పరీక్షలో 95 శాతం మార్కులతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. పాఠశాల దశలోనే తాషి నామ్‌గ్యాల్ అకాడమీలో ఉత్తమ ఆల్ రౌండర్ విద్యార్థిగా ఫౌండర్స్ మెడల్ అందుకుంది. మాధ్యమిక తర్వాత, ఆమె నేషనల్ అడ్మిషన్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించింది. 2009లో నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ జ్యుడిషియల్ సైన్సెస్ నుంచి బి.ఎ, ఎల్.ఎల్.బి (ఆనర్స్) డిగ్రీని పొందింది. ఇక్కడ ఆమె న్యాయశాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రెండింటిలోనూ బంగారు పతకాన్ని పొందింది. చిన్నతనం నుండి సివిల్ సర్వీస్‌లో ఉద్యోగం సంపాదించాలని కలలు కనేది.

అపరాజితకు ఎనిమిదేండ్లు ఉన్నప్పుడు ఆయన మరణించారు. తల్లి రోమా రాయ్. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగుల్ని చూస్తూ పెరిగిన ఆమె.. ఆ వ్యవస్థలో భాగం కావాలని నిర్ణయించుకుంది. ఆ నిర్ణయం తీసుకున్న రెండు దశాబ్దాల తర్వాత తొలి మహిళా ఐపీఎస్‌గా అవతరించింది.

మూడో ప్రయత్నంలో

యూపీఎస్‌సీ సివిల్ సర్వీసెస్ పరీక్షను తొలిసారిగా 2009లోనే ప్రయత్నించినా దానిని క్లియర్ చేయలేకపోయింది. అపరాజిత మరోసారి 2010లో యూపీఎస్‌సీ సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరైంది. ఈసారి 768వ ర్యాంక్ సాధించింది. అయితే దీంతో ఆమె సంతృప్తి చెందలేదు. 2011లో వరుసగా మూడోసారి యూపీఎస్‌సీ పరీక్షను రాసింది. ఈసారి ఆమె ఆల్ ఇండియా ర్యాంక్ 358వ స్థానంలో నిలిచింది. ఇలా మూడో ప్రయత్నంలో ఐపీఎస్‌గా అవతరించింది.



అనేక అవార్డులు

ప్రస్తుతం అపరాజిత సిక్కిం తొలి మహిళా ఐపీఎస్ అధికారిగా రికార్డు కొట్టింది. ఆమె తన ఐపీఎస్ శిక్షణ సమయంలో పోలీసు అకాడమీలో అనేక అవార్డులను గెలుచుకుంది. వాటిలో బెస్ట్ లేడీ అవుట్‌డోర్ ప్రొబేషనర్‌గా 1958 బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్స్ ట్రోఫీ, ఫీల్డ్ కంబాట్ కోసం శ్రీ ఉమేష్ చంద్ర ట్రోఫీ, బెస్ట్ టర్న్ అవుట్ కోసం 55వ బ్యాచ్ సీనియర్ ఆఫీసర్స్ ట్రోఫీ, బెంగాలీకి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ట్రోఫీ సాధించింది. ప్రస్తుతం అపరాజిత పశ్చిమ బెంగాల్ కేడర్‌కు నాయకత్వం వహిస్తుంది.

అనేక కేసులను ఛేదించి

ఐపీఎస్ అపరాజిత డాషింగ్ పోలీస్ ఆఫీసరే కాదు మంచి క్రీడాకారిణి కూడా. అంటే కాకుండా డ్రగ్స్, బంగారం వంటి వస్తువులను స్మగ్లింగ్ చేసిన అనేక కేసులను ఛేదించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఒకసారి ఆమె కార్పొరేట్ తరహా స్మగ్లింగ్ సిండికేట్‌ను ఛేదించింది. కోల్‌కతా నుంచి సిలిగురికి వెళ్తున్న బస్సులో 8 కిలోల బంగారం, 74 కిలోల వెండి, సుమారు మూడు కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ తనకు ఎంతో ఇష్టమైన క్రీడల కోసం అపరాజిత కొంత సమయం కేటాయిస్తుంది. ఆమె ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా కూడా నిలిచింది.

– మానవి డెస్క్

బోలెడు పోషకాలు



భూమి లోపల కాసే వేర్ల దుంపలు, కూరగాయలు మనకు ఎన్నో పోషకాలను అందిస్తాయి. అందుకే వాటిని మనం నిత్యం ఆహారంలో భాగం చేసుకోవాలి. మరి అలాంటి కూరగాయలేవో, వాటి వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.

- ఉల్లిగడ్డలో ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.
- మోరం గడ్డలో ఫైబర్, విటమిన్ సి, మాంగనీస్, విటమిన్ ఏ పుష్కలంగా ఉంటాయి. ఈ దుంపలు యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. బీటా కెరోటిన్, క్లోరోజెనిక్ యాసిడ్, ఆంథోసైనిన్ కలిగి ఉంటాయి. ఇవన్నీ శరీరానికి చాలా ఉపయోగకరమైనవి.
- అల్లంలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇందులో ఒక నిర్దిష్ట పోషకాల సమ్మేళనం ఉంటుంది. ఇది మంచి ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడుతుంది. గొంతు సమస్యలు, జ్వరం ఉన్నవారికి అల్లం మేలు చేస్తుంది.
- బీట్‌రూట్‌లో ఫైబర్, ఫోలేట్, మాంగనీస్ ఉంటాయి. ఇది శరీరానికి చాలా మేలు చేసే పోషకాలతో కూడిన కూరగాయ. బాడీలో రక్తం తక్కువగా ఉన్న వారు బీట్‌రూట్ వాడాలని డాక్టర్లు చెబుతుంటారు.
- వెల్లుల్లిలో మాంగనీస్, విటమిన్ బి6, విటమిన్ సి వంటి అనేక ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వెల్లుల్లి రోజూ వాడటం ఆరోగ్యకరం. ఇది గుండెకు మేలు చేస్తుంది.
- ముల్లంగిలో కార్బోహైడ్రేట్లు, క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గడానికి చాలా మేలు చేస్తుంది. ఇందులో ఫైబర్, విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటాయి.
- క్యారెట్‌లో విటమిన్ ఏ ఉంటుంది. ఇది కంటికి చాలా మంచిది. ఇందులో విటమిన్ కె అనే యాంటీ ఆక్సిడెంట్ కూడా ఉంటుంది. ఇది జుట్టుకు చాలా మంచిది. క్యారెట్ బీటా కెరోటిన్ కూడా కలిగి ఉంటుంది.

చుండ్రు పోవాలంటే..?



చాలా మందికి జుట్టు ఎక్కువగా రాలిపోతుంది. జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నాయి. చుండ్రు అనేక విధాలుగా జుట్టును దెబ్బతీస్తుంది. చుండ్రు వల్ల జుట్టు రాలే సమస్య కూడా పెరుగుతుంది. అలాంటప్పుడు ఎలాంటి చిట్కాలు పాటించాలో చూద్దాం...

- రెండు చెంచాల నిమ్మరసం తీసుకుని, దానికి ఒక చెంచా తేనె వేసి బాగా కలపాలి. తర్వాత ఈ పేస్ట్‌ను జుట్టుకు పట్టించాలి. ఈ పేస్ట్‌ను జుట్టుకు అప్లై చేసే ముందు మీ జుట్టును సరిగ్గా కడగాలి. తర్వాత ఈ పేస్ట్‌ని జుట్టుకు పట్టించి గంటపాటు అలాగే ఉంచాలి. గంట తర్వాత మీ జుట్టును కడగాలి. ఈ పేస్ట్‌ను ఏడు రోజుల పాటు రోజూ అప్లై చేస్తే చుండ్రు సమస్య తగ్గిపోయి జుట్టు నాణ్యత మెరుగుపడుతుంది.
- చుండ్రును తొలగించడానికి మీరు నిమ్మరసంలో పెరుగును కూడా జోడించవచ్చు. దీని కోసం నిమ్మరసం తీసుకుని అందులో పెరుగు వేసి బాగా కలపాలి. శుభ్రం చేసిన జుట్టుకు దీన్ని అప్లై చేయండి. పెరుగులోని పుల్లని తనం జుట్టుకు తగినంత పోషణను అందిస్తుంది. ఇది చుండ్రును తగ్గించడంతో పాటు, జుట్టును సిల్కీగా మార్చుతుంది.

నా పక్కన నిలబడు... అందరూ చూస్తారు

(మొదటిపేజీ తరువాయి)

ఆగ్రహంతో ఊగిపోయిన అన్నామలై ఆ పాత్రికేయురాలి వంక చూసి తన పక్కకు వచ్చి నిలబడాలని, అప్పుడు ఆ ప్రశ్న అడిగినది ఎవరో అందరూ చూస్తారని చెప్పారు. 'వచ్చి నా పక్కన నిలబడండి. ఇలాంటి ప్రశ్న అడిగింది ఎవరో టీవీలలో అందరినీ చూడనివ్వండి. ప్రశ్నలు అడగడానికి ఓ పద్ధతి ఉంటుంది. ఇలాంటి అద్భుతమైన ప్రశ్న అడిగిన వ్యక్తి ఎవరో ఎనిమిది కోట్ల మంది ప్రజలకు తెలియాలి' అని వ్యంగ్యంగా అన్నారు. కెమేరాల ముందుకు వచ్చి తనపక్కన నిలబడాలంటూ ఆయన పదేపదే మహిళా పాత్రికేయురాలికి సూచించారు. దీనిపై పాత్రికేయులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను పూర్తి కాలపు రాజకీయవేత్తను కాదని, స్వతహాగా రైతునని, ఆ తర్వాతే రాజకీయవేత్తను అయ్యానని, అనంతరం బీజేపీలో చేరానని అన్నామలై చెప్పుకొచ్చారు. చివరికి పాత్రికేయుల నిరసనతో ఆయన వెనక్కి తగ్గారు. సరైన పద్ధతిలో ప్రశ్నలు అడగాల్సిందిగా మహిళా పాత్రికేయురాలికి సలహా మాత్రమే ఇచ్చానని అన్నారు. 'సోదరీ...నేను ఓ మంచి ఉద్దేశంతో మీకు సలహా ఇచ్చాను' అని సముదాయించే ప్రయత్నం చేశారు.

అన్నామలై ప్రవర్తనను కోయంబత్తూరు ప్రెస్‌క్లబ్ తీవ్రంగా ఖండించింది. పాత్రికేయులకు విలువల గురించి బోధించే ముందు నాయకుడు ఎలా విలువలు పాటించాలో, గౌరవప్రదంగా వ్యవహరించాలో అన్నామలై తెలుసుకోవాలని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఏఆర్ బాలు హితవు పలికారు. 'నేను ఎవరిలోనూ ఇంత అహంకారం చూడలేదు. చివరికి జయలలిత, మోడీ, అమిత్ షాలో కూడా. ఈ మానవజాతిని ఉద్ధరించడానికి దేవుడు పంపిన బహుమతినని అన్నామలై అనుకుంటున్నారు' అని కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మీ రామచంద్రన్ వ్యాఖ్యానించారు.

అన్నామలై వ్యవహార శైలి కారణంగానే తమిళనాడులో బీజేపీతో అన్నా డీఎంకే తెగతెంపులు చేసుకున్న విషయం తెలిసిందే. జయలలిత పైన, పార్టీ నేతల పైన అన్నామలై తరచూ అనుచిత వ్యాఖ్యలు చేస్తుండడంతో బీజేపీ కూటమి నుండి అన్నా డీఎంకే వైదొలిగింది. పొత్తు విచ్ఛిన్నానికి కారకుడైన అన్నామలైపై చర్యలు తీసుకోవాల్సింది పోయి బీజేపీ పెద్దలు ఆయనను వెనకేసుకురావడం గమనార్హం.

బీహార్‌లో ఓబీసీలు 63శాతం

(మొదటిపేజీ తరువాయి)

నుంచి వ్యతిరేకతను ఎదుర్కొన్న సీఎం నితీశ్ కుమార్, అన్ని వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఈ నివేదిక దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. కులగణన నివేదిక నేపథ్యంలో.. అధికార కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నింటితో సమావేశం ఏర్పాటుచేసే యోచనలో ఉన్నట్టు సీఎం నితీశ్ కుమార్ సోమవారం ఉదయం మీడియాతో అన్నారు. ఈ భేటీలో కులగణన నివేదికపై చర్చిస్తామన్నారు. ఓబీసీ కోటా పెంపు సహా ఇతరత్రా అంశాలపై సమాలోచనలు జరుపుతామన్నారు. తాజా కుల గణన నివేదికపై ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కూడా స్పందించారు. ఇది చరిత్రాత్మక ఘట్టమని ఆయన పేర్కొన్నారు. బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా ప్రభుత్వం కుల సర్వేలు విడుదల చేసిందని చెప్పారు. సామాజిక న్యాయం కోసం ఈ సర్వే కీలకమని బీహార్ ప్రభుత్వం పేర్కొంది.

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడం వీలుకాదని కేంద్రం ప్రభుత్వం తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. దీంతో తమ రాష్ట్రంలో ఈ ప్రక్రియ చేపడతామని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గత ఏడాది జూన్‌లో ప్రకటించారు. ఈ ఏడాది జనవరిలో కులాలవారీగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది. రాష్ట్రంలోని 38 జిల్లాల్లో, రెండు దశల్లో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. అయితే, కులగణను వ్యతిరేకిస్తూ పాట్నా హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. న్యాయస్థానం వాటిని కొట్టివేస్తూ సర్వేకు అనుమతించింది. దీంతో ఈ విషయం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ప్రస్తుతం ఈ అంశం సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది.

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చేందుకే

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు ప్రక్రియనే మోడీ తప్పుపట్టారనీ, అలాంటి వ్యక్తి సభను పాలమూరు జిల్లాలో నిర్వహించినందుకు డీకే అరుణ, జితేందర్‌రెడ్డి జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భజన చేసుకునేందుకే బహిరంగ సభ పెట్టుకున్నారని విమర్శించారు. గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డు కొత్త అంశాలు కాదని తెలిపారు.

తెలంగాణ పట్ల బీజేపీ సర్కారు వివక్ష

తెలంగాణ పట్ల ప్రధాని మోడీ వివక్ష చూపుతున్నారని రేవంత్ విమర్శించారు. రాష్ట్రానికి రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన మోడీ పర్యటనను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. తెలంగాణకు ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలు తీసుకుంటారని ఆశించాం. ఐటీఐఆర్ కారిడార్‌ను పునరుద్ధరిస్తారని ఆశించాం. బయ్యారం ఉక్కు కర్మాగారంతోపాటు విభజన హామీలను అమలు చేస్తారని ఆశించాం.

వీటిలో ఏ అంశాలనూ ప్రధాని ప్రస్తావించలేదు' అని అన్నారు. మాజీ ఎంపీలు జి. వివేక్, కొండా విశ్వేశ్వరరెడ్డి, విజయశాంతి, రాజ్‌గోపాల్ రెడ్డి అందుకే రాలేదనే చర్చ జరుగుతున్నదని తెలిపారు. మోడీ పర్యటన ఖర్చు కూడా పాలమూరుకు ఇవ్వలేదన్నారు. కల్వకుంట్ల కుటుంబ దోపిడీ గురించి మోడీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఇద్దరు ఏకమై చేస్తున్న పర్యటనలు చేస్తున్నారనీ, కేటీఆర్, హరీశ్‌రావు బిల్లా రంగాల్లా తిరుగుతున్నారని విమర్శించారు.

2004, 2009 కాంగ్రెస్ మ్యానిఫెస్టోతో తాను వస్తానన్నారు. 2014,18 బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలతో చర్చలకు వస్తారా? రెండు ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని బీఆర్‌ఎస్‌కు సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీలో బహునాయకత్వం ఉంటే తప్పేంటి? అని రాష్ట్ర మంత్రులను ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు ఇస్తే తప్పేముందన్నారు. ఓట్ల కోసమే కేటీఆర్ ఎన్టీఆర్ పేరును వాడుకుంటున్నారని విమర్శించారు.

మోడీజీ మీది ఏ వారసత్వం..?

(మొదటిపేజీ తరువాయి)

సంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉన్నాయా అని ప్రశ్నించారు. తెలంగాణలో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని మోడీ వచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. 'మాట్లాడితే కేసీఆర్‌ది కుటుంబ పాలన అని అంటున్నారు.. బరాబర్ కుటుంబ పాలనే అందులో అనుమానమే లేదు. ఎందుకంటే.. కేసీఆర్ 4 కోట్ల మందికి కుటుంబ పెద్ద.. తెలంగాణ ప్రజలది వసుదైక కుటుంబం. ఈ కుటుంబానికి కేసీఆర్‌నే పెద్ద. ఇందులో నాకెలాంటి అనుమానం లేదు అని చెప్పారు. ఊసులేనోడు వచ్చి వారసత్వ రాజకీయం అని అంటున్నాడని విమర్శించారు. "బీఆర్‌ఎస్ పార్టీది బరాబర్ రాజకీయ వారసత్వమే. రాణి రుద్రమ్మ రాజసంతో వెలిగిన కాకతీయుల వారసత్వం మాది. మాకున్నది తెలంగాణ తెగువ.. తెలంగాణ పౌరుషం రాణి రుద్రమ్మ వారసత్వం కాబట్టే.. గొలుసుకట్టు చెరువులు అభివృద్ధి చేసుకున్నాం. ఆదివాసీ యోధుడు కుమ్రం భీం వారసత్వం మాది. బహుజన వీరుడు సర్వాయి పాపన్న వారసత్వం మాది. దళిత జాతి వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ వారసత్వం మాది. తెలంగాణ ఉద్యమాల్లో అసువులుబాసిన అమరుల ఆశయాల వారసత్వం మాది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాన్ని ఇవాళ విధానంగా మార్చుకొని, సమర్థవంతంగా అమలు చేస్తున్న రాజకీయ వారసత్వం మాది. దాశరథి, కాళోజీల సాంస్కృతిక వారసత్వం మాది" అని చెప్పారు.

మరోవైపు ఎలాగైనా అధికారంలోకి రావాలనే తపనతోనే కాంగ్రెసోళ్లు ట్రిక్కులు ప్లే చేస్తున్నారన్నారు. ఆరు గ్యారెంటీ కార్డులిచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వారెంటీ అయిపోయి 100 ఏండ్లు అయిందన్నారు. ఆ పార్టీకి ప్రజలు 11 సార్లు అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ముసలి నక్క అని, నమ్మితే గొర్రెల మందకు తోడేలును కాపలా పెట్టినట్లేనని అన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికి.. ఎమ్మెల్యే సీట్లు అమ్ముకునే వారి మాటలు నమ్మొద్దని కాంగ్రెస్‌లో సీట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెసోళ్లకు ఓటేస్తే భవిష్యత్ ఆగమవుతుందని, ఐదేండ్లలో ఐదుగురు ముఖ్యమంత్రులు మారుతారని ఎద్దేవా చేశారు. ఉచిత కరెంట్ 24గంటలు రావడం లేదని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అవాస్తవాలు చెబుతున్నారన్నారు. ఎవరికి డిపాజిట్ రాదో తేల్చుకుందాం రా అంటూ కోమటిరెడి వెంకట్‌రెడ్డికి సవాల్ విసిరారు. ప్రతిపక్షాలు ఎన్ని ఎత్తులు వేసినా సూర్యాపేటలో జగదీశ్వర్రెడ్డి విజయం ఆపలేరని, 50 వేల మెజార్టీతో జగదీశ్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా వేధిస్తున్న సాగు తాగునీటి సమస్యల నుంచి పేట ప్రజలకు విముక్తి కల్పించామన్నారు. సూర్యాపేటలో 200 మందితో ప్రారంభించుకున్న ఐటీ పరిశ్రమను రాబోయే మూడేండ్లలో 5000 మందికి విస్తరిస్తామని చెప్పారు.

నేడు రాష్ట్రానికి సీఈసీ..

(మొదటిపేజీ తరువాయి)

కానున్నారు. ఈ సమావేశం మధ్యాహ్నం 2:30 నుంచి 4.:30 గంటల వరకు జరగనుంది. ఆ తర్వాత ఐదు గంటల నుంచి 6:30 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంటు ఏజెన్సీలతో మాట్లాడనున్నారు. అలాగే నాలుగో తేదీన ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, కేంద్ర ఎన్నికల సంఘానికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఎన్నికల కోసం ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లు, ఇతర అంశాలకు సంబంధించి పూర్తిస్థాయిలో చర్చ జరగనుంది. ఇకపోతే చివరిరోజైన ఐదో తేదీన ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటలకు టెక్‌మహీంద్రాలో స్వీప్ యాక్టివిటీకి సంబంధించి కార్యక్రమాన్ని పరిశీలిస్తారు. అలాగే ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్‌తో భేటీకానున్నారు. రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధతపై వీరితో జరిగే సమీక్షలో కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ సంజీవ్‌కుమార్‌తోపాటు మరో ఇద్దరు కమిషనర్లు, డిప్యూటీ కమిషన్లు పాల్గొంటారు. చివరగా మధ్యాహ్నం 1:20 గంటల నుంచి రెండు గంటల వరకు మీడియా కాన్ఫరెన్స్‌లో మాట్లాడతారు. ఈ మూడు రోజులు మొత్తం అన్ని కార్యక్రమాలు హోటల్ తాజ్‌కృష్ణలోనే నిర్వహిస్తారు. కేంద్ర ఎన్నిల సంఘం రాక నేపథ్యంలో రెండు రోజుల క్రితమే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ బృందంతో సమీక్ష చేశారు. అన్ని వివరాలు నివేదికల రూపంలో పొందుపరుచుకోవాలనీ, కేంద్ర ఎన్నికల సంఘం అడిగే సందేహాలకు సమాధానం చెప్పడానికి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

ఐదు శాతం ఐఆర్ అంగీకరించేది లేదు

- టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఐదు శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ను ఎట్టి పరిస్థితిలో అంగీకరించేది లేదని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ - సీఐటీయూ అనుబంధం) స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి పసియుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద మూడు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయనీ, ఈ మూడు డీఏలు కలిపి 11 శాతం రావాల్సి ఉందని గుర్తుచేశారు.

స్వర్ణదేవాలయంలో రాహుల్

(మొదటిపేజీ తరువాయి)

గోప్యతను గౌరవించాల్సిన అవసరం ఉంది. మీరు మరోసారి ఆయన్ని కలిసి మద్దతు తెలియజేయవచ్చు' అని పార్టీ కార్యకర్తలను కోరుతూ పంజాబ్ పీసీసీ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరా అరెస్ట్ నేపథ్యంలో కాంగ్రెస్, అధికార ఆప్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన సమయంలో రాహుల్ అమృత్‌సర్ వచ్చారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మనీ లాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్‌ను పంజాబ్ పోలీసులు గత వారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఆప్, రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ రక్తదాహంతో ఉన్నారని ఆరోపించింది. సుఖ్‌బీర్‌ను భౌతికంగా అంతమొందించినా తాను ఆశ్చర్యపడబోనని అమరీందర్ సింగ్ వ్యాఖ్యానించారు. అయితే 2015 నాటి కేసులో తాజాగా ఆధారాలు లభించినందునే సుఖ్‌పాల్‌ను అరెస్ట్ చేయడం జరిగిందని ఆప్ ప్రభుత్వం చెబుతోంది.

నేడు అన్నదాతల బ్లాక్ డే

(మొదటిపేజీ తరువాయి)

రాజధాని ఢిల్లీలో ఆగస్ట్ 24న అఖిలభారత సదస్సు జరిగింది. దీనికి అన్నదాతలు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సదస్సులోనే బ్లాక్ డే పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ లఖీంపూర్ ఖేరీలో రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఆ సమయంలో క్రీడాకారులు వినియోగించే మూడు వాహనాలతో (ఎస్‌యూవీలు) వచ్చిన వ్యక్తులు వాటిని రైతుల పైకి నడిపించారు. ఈ ఘటనలో నక్షత్ర సింగ్, గుర్వీందర్ సింగ్, లవ్‌ప్రీత్ సింగ్, దల్జీత్ సింగ్ అనే రైతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ వాహనాలలో ఒకటి కేంద్ర మంత్రి మిశ్రాకు చెందినది. వీటిలో ఒక దానిని మిశ్రా కుమారుడు ఆశిష్ నడిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యవసాయాన్ని కార్పొరేటీకరించాలన్న దురుద్దేశంతో కేంద్రం తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా అన్నదాతలు చేస్తున్న ఆందోళనను అణచివేసేందుకు బీజేపీ పన్నిన ఎత్తుగడల్లో ఈ సంఘటన కూడా ఒక భాగమని క్రాంతికారి కిసాన్ యూనియన్ అధ్యక్షుడు, ఎస్‌కేఎం సమన్వయ కమిటీ సభ్యుడు దర్శన్ పాల్ విమర్శించారు.

వైద్య రంగంలో ఇద్దరికి నోబెల్

(మొదటిపేజీ తరువాయి)

10న నోబెల్ పురస్కారాలు అందజేస్తారు. స్వీడన్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరిట ప్రపంచంలో వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డులు ప్రదానం చేస్తున్న విషయం తెలిసిందే.

ప్రభుత్వ బ్యాంకుల్లో పనిభారం

(మొదటిపేజీ తరువాయి)

నానాటికీ తగ్గిపోతోంది. 2017-22 మధ్యకాలంలో దేశంలోని ప్రభుత్వ బ్యాంక్ శాఖల సంఖ్య 7,189 తగ్గింది. అదే సమయంలో ప్రయివేటు బ్యాంకులు కొత్తగా 13,211 శాఖలు ప్రారంభించాయి. బ్యాంకుల్లో సిబ్బందికి పనిభారం బాగా పెరుగుతోందని, నియామకాలు సరిగా జరగడం లేదని అఖిలభారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం తెలిపారు. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకుల వినియోగదారుల సంఖ్య మాత్రం అనేక రెట్లు పెరిగిందని ఆయన చెప్పారు. ఉద్యోగుల సంఖ్య తగ్గడం, ఉన్న వారిపై పనిభారం పెరగడం, శాఖల విస్తరణను తగ్గించడం వంటి పరిణామాలు బ్యాంకుల ప్రయివేటీకరణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు సూచికలని అఖిలభారత బ్యాంక్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. నాగరాజన్ తెలిపారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వ బ్యాంకులతో పోలిస్తే ప్రయివేటు బ్యాంకులే ఎక్కువ ఉద్యోగాలు కల్పించాయి. 2022-23లో ప్రయివేటు బ్యాంకులు 98,518 మందికి ఉద్యోగాలు ఇస్తే ప్రభుత్వ బ్యాంకులలో మాత్రం ఉద్యోగుల సంఖ్య 3,385 తగ్గిందని రిజర్వ్ బ్యాంక్ సమాచారాన్ని ఉటంకిస్తూ హిందూ బిజినెస్ లైన్ పత్రిక తెలియజేసింది. ప్రభుత్వ బ్యాంకులలో ఒక్కో ఉద్యోగి నిర్వహిస్తున్న సగటు వ్యాపార కార్యకలాపాల విలువ రూ.23.80 కోట్లు ఉంటే ప్రైవేటు బ్యాంకులలో అది రూ.15.02 కోట్లుగా ఉన్నదని భారతీయ బ్యాంకుల సంఘం చెబుతోంది.

Government of India | G20 | PM GatiShakti | Azadi Ka Amrit Mahotsav

తెలంగాణ సమగ్రాభివృద్ధికి కట్టుబడిన మోదీ ప్రభుత్వం



తెలంగాణాలో ₹8000 కోట్ల విలువ గల విద్యుత్తు, రైల్వేస్ మరియు ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టులు జాతికి అంకితం, ప్రారంభోత్సవం మరియు శంకు స్థాపన

జాతికి అంకితం

ఎన్‌టీపీసీ తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్
యూనిట్-I (800 MW), సుమారు ఖర్చు : ₹6000 కోట్లు

- అత్యధిక సామర్థ్యం ~ 42 శాతంతో, అల్ట్రా-సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఆధారంగా పిట్‌హెడ్ ప్లాంట్. నిర్దిష్టమైన బొగ్గు వినియోగం మరియు CO_2 ఉద్గారాలు తగ్గింపు.
- 85% కేటాయింపుతో తెలంగాణా కోసం మొత్తం తక్కువ విద్యుత్తు వ్యయం.

మనోహరాబాద్ - సిద్దిపేట కొత్త రైల్వే లైన్
పొడవు : 76 కిమీ, సుమారు ఖర్చు : ₹1200 కోట్లు

- ప్రయాణికులు మరియు సరుకులు రెండిటి కోసం సురక్షితమైన, వేగవంతమైన మరియు చవకైన రవాణా విధానం ఏర్పాటు
- ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థికాభివృద్ధి, పర్యాటకం మరియు వ్యవసాయ-ఆర్థిక వ్యవస్థ పెంపుదల

ధర్మాబాద్-మనోహరబాద్ మరియు మహబూబ్‌నగర్ - కర్నూలు మధ్య విద్యుదీకరణ
పొడవు : 348 కిమీ, సుమారు ఖర్చు : ₹305 కోట్లు

- హైదరాబాద్ నుండి తిరుపతి, చెన్నై మరియు బెంగళూరు వంటి ముఖ్యమైన పట్టణాలకు ట్రాక్షన్ పవర్‌తో నిరంతరంగా రైల్ కనక్టివిటీ
- మెరుగుపరచబడిన సగటు వేగంతో పర్యావరణహితమైన రవాణా మార్గం.

ప్రారంభోత్సవం

సిద్దిపేట - సికింద్రాబాద్ - సిద్దిపేట రైలు సేవలు

- రైలు కనక్టివిటీని శక్తివంతం చేయడం, ప్రజల అభిలాషలు నెరవేర్చడం
- రైలుతో మొదటిసారి మెదక్ మరియు సిద్ధిపేట జిల్లాలో కొత్త ప్రాంతాలను కలపడం

శంకు స్థాపన

తెలంగాణాలో 20 క్రిటికల్ కేర్ బ్లాక్స్
50/100 పడకలు, సుమారు ఖర్చు : ₹516 కోట్లు

- పీఎం-ఏబీహెచ్ఐఎం ద్వారా ప్రజా ఆరోగ్య సదుపాయాలకు సంబంధించిన మౌళిక సదుపాయాల అభివృద్ధి
- జిల్లా స్థాయిలో రోగులకు క్రిటికల్ కేర్ సేవల లభ్యత

శ్రీ నరేంద్ర మోదీ

ప్రధాన మంత్రి
గారి ద్వారా

వీరి గౌరవ సమక్షంలో

డా. తమిళి సై సౌందరరాజన్
గవర్నర్, తెలంగాణ

శ్రీ కె. చంద్రశేఖర్ రావు
ముఖ్యమంత్రి, తెలంగాణ



శ్రీ అశ్విని వైష్ణవ్
కేంద్ర రైల్వేస్, కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి

శ్రీ ఆర్.కె. సింగ్
కేంద్ర విద్యుత్తు, కొత్త మరియు పునరుత్పాదక శక్తి శాఖ మంత్రి

డా. మన్‌సుఖ్ మాండవియా
కేంద్ర ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం, రసాయనాలు మరియు ఎరువుల శాఖ మంత్రి

శ్రీ జి. కిషన్ రెడ్డి
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి

మంగళవారం, 3 అక్టోబర్ 2023 మధ్యాహ్నం 1:00 గంటలకు గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నిజామాబాద్, తెలంగాణ


Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.